307467

CONTACT FOR BETTER CHOICE
ARE YOU LOOKING FOR KAMMA DOCTORS/ENGINEERS, BANK OFFICERS PILOTS/M.B.A.S CAS/Phds IN INDIA/ABROAD
JUST RING UP TO 52499
WE SERVE AT YOUR DOOR STEPS IN VIJAYAWADA ONLY!
SAKOTIVA INFORMATION SERVICE

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

బావుల నుండి పూడిక రాళ్లు పైకి తీయు ట్రేలు
* 60 మంది తోలీలు చేయు పని 6 గురితో చేయవచ్చు.
* 5 HP మోటారుచే గాని 5 HP ఆయిల్ యింజన్‌తో గాని నడుపవచ్చును.
తయారు చేయువారు:
కర్షక్ ఇండస్ట్రీస్,
దత్తినాథ్, లాల్‌దర్వాజ, హైదరాబాద్.
ఫోన్స్: 521680 & 524038

ANDHRA PATRIKA - Regd. No. H/HD 231 - Licenced to post Without prepayment — హైదరాబాదు — సోమవారం — 15-4-1985 — సంపుటం 72 — సంచిక 15 — పుటలు 8 — వెల 70 పైసలు ★ HYDERABAD EDITION



మండుతున్న ఎండలకు మోడువారిన మహావృక్షం

స్వలాభంకైదీవాలతీ సేవారిశ్రామికుల ఆరుకట్టు : కేంద్రంచే కొత్తచట్టం

న్యూఢిల్లి, ఏప్రిల్ 14:

పారిశ్రామికులు స్వలాభంకోసం కొన్ని సంస్థలను దివాలాతీసే స్థితికి తీసుకు రాకుండా చట్టం చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆర్థికమంత్రి వి. పి. సింగ్ బొంబాయినుంచి వెలువడే "బెస్ట్ టైమ్ ఇండియా" దాని పత్రికకు ఇచ్చిన ఇంటర్‌వ్యూలో చెప్పాడు.

ఇలాంటి యాజమాన్యాలను బ్లాక్‌లిస్టులో వుంచుతామని, వారికి వేరే సంస్థలు స్థాపించడానికని, ఇతర సంస్థలు నెడతానికిగాని ప్రభుత్వ సహాయం గాని, బాంకుల సహాయంగాని లభించదని ఆర్థిక మంత్రి వివరించాడు.

ప్రభుత్వం తెచ్చే చట్టం ప్రకారం ఏ పారిశ్రామిక యాజమాన్యమైన తమ క్రింద పనిచేసే సంస్థ ఎదైన నష్టానికి గురి వరకు అర్థికస్థోమత కోల్పోతే ప్రభుత్వం నెలకొల్పే ఒక సంస్థను తెలియజేయవలసివుంటుంది. ఏ సంస్థయినా తన స్థోమతు పూర్తిగా కోల్పోతే అందుకు యాజమాన్యానిదే బాధ్యతఅని నిర్ణయించి ఆ యాజమాన్యం నడిపే ఇతర సంస్థలకు, కొత్తసంస్థలకు అప్పు పుట్టనివ్వడు.

ఈ కొత్తచట్టం పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశపెట్టవచ్చునని ఆర్థిక మంత్రి ఈ ఇంటర్‌వ్యూలో చెప్పాడు.

ఇంధనం పొదుపు చర్యలు

ఇదిఇలా వుండగా పెట్రోలియం ఉప్పన్నలను సాధ్యమైనంత పొదుపుచేయడానికి అనువైన ప్యూహాన్ని నూనించేందుకు ప్రభుత్వం ఒక నిపుణుల బృందాన్ని నెలకొల్పింది. దేశంలో డిజిల్‌కు కొరత వుండగా, పెట్రోలు మాత్రం పుష్కలంగా లభించడం ప్రభుత్వ వర్యకు ఒక కారణం.

అటోలు, చిన్నకార్లు కిడిగా పెట్రోలుతో నడిచే ఇంజన్లే కలిగి వుండాలని ప్రభుత్వం ఆంక్ష విధించవచ్చు. వ్యవసాయానికి, పరిశ్రమలకు వాడి పంపుసెట్లు, వాణిజ్య వాహనాలకు, ట్రాక్టర్లకు, రైలు ఇంజన్లకు మాత్రం డిజెల్ దాడటానికి అనుతించవచ్చు.

భారీ పరిశ్రమల శాఖ వార్షిక నివేదికలో ప్రభుత్వం ఈ విషయంలో చేస్తున్న ఆలోచన వెల్లడించాడు.

మోటార్ వాహనాల బరువు తగ్గిస్తే ఇంధనం పొదుపు అవుతుంది. కాబట్టి ప్లాస్టిక్‌లో, స్టీల్, అల్యూమినియమ్ మిశ్రమ లోహాలతో వాహనాలను నిర్మించవచ్చు. ఈ నివేదికలో సూచించబడింది.

మోటార్ వాహనాల్లో ప్లాస్టిక్ వాడకం గురించి ఒక కార్యదర్శన బృందం ఇప్పటికే అధ్యయనం చేస్తున్నది.

వెంకన్న భక్తులకు తప్పిన ప్రమాదం

తిరుపతి, ఏప్రిల్ 14 :

వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెడుతున్న యాత్రికుల బస్సు ఒకటి అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న గోపెకు గుద్దుకొని ఆగిపోయింది. దానిలో ప్రయాణిస్తున్న 40 మంది యాత్రికులు ప్రాణాపాయం తప్పింది.

కొంత ఎక్కువ సమయంలో ఘాట్ రోడ్ లోని అతిక్లిష్టమైన ఒక మలుపు దగ్గర బస్సు అదుపు తప్పింది. ప్రాణాలు చేత బట్టుకున్న యాత్రికులు "గోవిందా గోవిందా" అనే నామ స్మరణ చేస్తూ దేవుడి మీద భారం వేసి కూర్చున్నారు. అదుపు తప్పిన బస్సు గోడకు గుద్దుకొని ఆగిపోవడంతో అందరూ హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.

మరో ప్రమాదంలో ఒక మోటారు వ్యాన్ బాగా ధ్వంసమయి రోడ్డుమీదపడి వున్న దృశ్యం కనిపించింది.

వెంకన్న హుండీలో రు. 11.2 లక్షలు

తిరుమల దేవస్థానంలో ఉన్న హుండీ వసూళ్ళు యిటీవల ఎన్నడూ లేనంత ఎక్కువగావచ్చాయి. నిన్నటి రు. 8.5 లక్షల వసూలుకాగా ఈరోజు రు. 11.2 లక్షలు వసూలయ్యాయి.

కమిషన్ సంవత్సరాది కూడా కావడంతో నిన్న, ఇవ్వాళ దాదాపు 75 వేల మంది భక్తులు దైవదర్శనం చేసుకున్నట్లు దేవాలయ అధికారులు పి.టి.ఐ.కి తెలియచేశారు.

నగరంలో అంబేద్కర్ భవన నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 14,

భారత రాజ్యాంగ నిర్మాత, దళిత జాతుల ఆరాధ్యోతి బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్‌కు హైదరాబాదులో చిరస్మరణీయంగా ఒక భవన నిర్మాణాన్ని ప్రభుత్వం త్వరలో నిర్మించగలదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నేటి సాయంత్రం ఇక్కడ ప్రకటించాడు

రవీంద్ర భారతిలో శ్రీ అంబేద్కర్ 94వ జయంతి సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆదర్శప్రాయునని, దాన ప్రజల హృదయాల్లో అయన చెరగని ముద్రవేశారని నివాళులు అర్పించాడు.

సభకు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ వి. మహేంద్రనాథ్ అధ్యక్షత వహించాడు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. తొలుత ముఖ్యమంత్రి ఇతర మంత్రులు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్. శంకరన్ స్వాగతం చెప్పాడు శ్రీ వి. బండారు ప్రార్థనతో సభ ప్రారంభమయింది.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు తమ ప్రసంగం కొనసాగిస్తూ హైదరాబాదులో అంబేద్కర్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం ఇదివరకే అయిదు లక్షల రూపాయలు మంజూరు చేసిందని, ఇప్పుడు స్థలం ఎంపికచేసి శీఘ్రంగా భవన నిర్మాణం చేస్తుందని అన్నాడు. అంబేద్కర్ భవన నిర్మాణం వెంటనే చేపట్టాలని, ఈ విషయం ముఖ్యమంత్రి ప్రకటించాలని, శ్రీ రామారావు ప్రసంగించడానికి లేచినప్పుడు కొందరు యువకులు వినాదాలు చేశారు. శ్రీ రామారావు ప్రకటన చేసిన వెంటనే ఆ యువకులు ఎన్.టి.ఆర్. జిందాబాద్ అని నినాదాలు చేశారు.

"కులం, కులం అంటూ అడుస్తూ తప్పుతున్న ఈ సమాజంలో, కులం ఎప్పుడు పుట్టిందా, అని చూస్తున్నాను. ఏ మనిషికి ఏ పదవి యిచ్చినా అదే కులం అని తరచి తరచి చూస్తున్నాడు" అంటూ ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తపరిచాడు

ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు పెట్టేవాడు కులం గురించి తెలుపనవసరంలేదని తెలిపే ప్రభుత్వం ఎప్పటికో నిర్ణయం తైకొన్నదని ముఖ్యమంత్రి తెల్పాడు ప్రభుత్వం నిర్మించే గృహ సముదాయాల్లో అన్ని కులాలవారికి అవకాశం కల్పిస్తామని అందరూ కలిసి జీవించేటట్లు చేయడమే తమ ప్రభుత్వ అభిమతమని ముఖ్యమంత్రి అన్నాడు.

పేదప్రజల సముద్ధరణకు తమ ప్రభుత్వం సమకాలం. న్యాయబద్ధితో వ్యవహరిస్తుందని అయన అన్నాడు.

అంబేద్కర్ అతి చిన్న దళితవర్గాల సర్వతోముఖవికాసానికి ఆయన కన్న కలలను వాస్తవ రూపంలో చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో, అంకితభావంతో కృషిచేస్తూనే వుంటుందని శ్రీ రామారావు వివరించాడు, అస్పృశ్యత నివారణ గురించి తయారుచేసిన ఎల్.పి. రికార్డులు, కాసెట్‌లను ముఖ్యమంత్రి ఆవిష్కరించాడు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి కె. ప్రతిభా భారతి అంతకుముందు సభను ప్రారంభిస్తూ డాక్టర్ అంబేద్కర్ గొప్పతనాలను వివరించాడు. దళిత వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు చేస్తున్న కృషిని ఆమె తెలియజేశాడు.

ఆర్థిక మంత్రి శ్రీ మహేంద్రనాథ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, కుల నిర్మూలనకుగాను, వర్ణాంతరవివాహాలను ప్రోత్సాహించాలని, అలాంటి వివాహాలు చేసుకున్న వారికి ఉద్యోగాలు యివ్వడానికి వీలుగా నిబంధనలు సడలించాలనిఅన్నాడు,

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. రామస్వామి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు శ్రీ టి.వి. నారాయణ, బి.హెచ్.ఇ.ఎల్. మాజీ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ కె. అప్పారావు, ఆర్.టి.సి. అధ్యక్షుడు శ్రీ ఆర్.వి. కోటయ్య ప్రసంగిస్తూ దళిత జాతుల సంక్షేమానికి డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలను ప్రస్తుతించారు. సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ టి. గోపాలరావు వందన సమర్పణ చేశారు.

★ కూర్చుని నిద్రపోయే ఖైదీలు

నేరం చేయటం, పట్టుబడడం, నేరం లేక పోయినా పట్టుబడటం నిమిషాల మీద జరిగినా నేరస్థుల విచారణ మాత్రం ఏండ్లూ పూండ్లూ పడుతుంది. ఇంతలో రోజురోజూ పట్టుబడే వాళ్ళసంఖ్య పెరుగుతూ వస్తుంది. జంఖానాలు సందులేకుండా కిక్కిరిసి పోయి ఉంటాయి.

టాండేసియాలో ఒక రిమాండ్ ఖైదులో చోటులేక బందీలు రాత్రిపూట కూర్చునే నిద్రపోతున్నారని వేరోకైలు మూవరిచెప్పిన ఒక ప్రభుత్వ పత్రికకు చెప్పాడు ఖైదుని సందర్శించిన న్యాయమూర్తులతో అయన మాట్లాడితూ కొందరు 10 సంవత్సరాలని విచారణ లేక నిరీక్షిస్తున్నారని వారి విచారణ జరిపి ఖైదులో రద్దీ తగ్గించవలసిందిగా అయన కోరాడు.

పెరోల్ మంజూరులో నిబంధనలకు స్వస్తి

హైదరాబాద్, ఏప్రిల్ 14 :

హత్యానేరానికి శిక్ష విధించబడిన ఖైదీలను నిబంధనలను ఉల్లంఘించి పెరోల్‌పై విడుదల చేస్తున్నందుకు శాసనసభలో కాంగ్రెస్(ఐ) ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. భాగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించాడు.

నెహ్రూ స్టడీగ్రూప్ అధ్యర్యంలో ఏర్పాటైన కార్యక్రమంలో అయన పలేపడులు మేడాపుల నుదేశించి ప్రసంగించాడు.

ఒక రెజిస్టేషన్ లేక జిల్లా రిజిస్ట్రార్ అధ్యక్షులు విన్నపం చేసుకోవడంతో సదరు ఖైదీ మంత్రి హత్యా కేసుల్లో దోషులుగా కేసు విధించబడిన ముగ్గురు వ్యక్తులకు పెరోల్ మంజూరు చేసిన ఒక సందర్భాన్ని గురించి అయన ప్రస్తావించాడు

ఇటువంటి ఖైదీలను మొదటి మూడేళ్ళలో పెరోల్‌పై విడుదల చేయరాదని నిబంధనలు చెప్పుతున్నాయని, కాని ఈ ముగ్గురు ఖైదీలు ఆరు నెలలు, జైల్లో పుట్టాక లేదో వారిని పెరోల్‌పై విడుదల చేయడం జరిగిందని శ్రీ భాగారెడ్డి తెల్పాడు. తర్వాత మళ్ళీ నిబంధనలను ఉల్లంఘించి మొదట ఒక నెల రోజులు పాటు తర్వాత రెండు నెలలపాటు వారికి పెరోల్ పొడిగించబడిందనిఅయనచెప్పాడు.

తాను ఈ విషయమై ముఖ్యమంత్రికి లేఖ వ్రాశానని కాని అయన వద్ద నుండి జవాబు రాలేదని తెలియజేశాడు

నెల్లూరు పురపాలక సంఘాన్ని రద్దు చేసినందుకు కూడా శ్రీ భాగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించాడు తెలుగుదేశం పార్టీకి చెందిన చెన్నారెడ్డి అధ్యక్షతన నిర్మాణం ద్వారా తొలగించబడిన కర్నూలు పురపాలక సంఘానికి కూడా ఇదే గతి పట్టవచ్చునని భయపడుతున్నట్టు అయన చెప్పాడు.

అహ్మదాబాద్‌లో హైస్కూలు దహనం

అహ్మదాబాద్, ఏప్రిల్ 14

రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన కారులు కర్ఫ్యూ వున్న సరస్‌పూర్ ప్రాంతంలోని ఒక హైస్కూలును తగులబెట్టారు, నారాయణ్ పూర్ అనే శివాడలో ఒక బస్సును కూడా తగులబెట్టారు.

నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా రిజర్వేషన్ అనుకూలురు రిజర్వేషన్ వ్యతిరేకులతో పోరాటం సాగిస్తామని ప్రకటించారు.

నిన్నటిలాగానే సరస్‌పూర్‌లో ఇవాళ ఉదయము అల్లరి మూకలు చెలరేగి రోజంతా కొనసాగాయి. వ్యతిరేకాందోళన కారులు పోలీసులపై రాళ్ళు, కాలుతున్న గుడ్డపీలికలు విసిరారు. పోలీసులపైకి దాన్ని వాయుగోళాలను ప్రయోగించారు.

కార్మికులు ఎక్కువగా ఉన్న సరస్‌పూర్‌లో నిన్న నిరవధిక కర్ఫ్యూ విధించారు.

పరిస్థితి అదుపులో వుందని పట్టణంలోని ఇతర ప్రాంతాలు ప్రశాంతంగా వున్నాయని పోలీసులు చెప్పారు.

నిన్న అల్లర్లు జరిగిన పెరా పట్టణంలో పరిస్థితి నేడు ప్రశాంతంగా వుంది. నిన్న అక్కడ రాళ్ళు దుర్వినియోగ్ 13మంది పోలీసులతోసహా 18మంది గాయపడ్డారు.

వారసీపురాలో బస్సు తగులబెట్టబడిన సంఘటన సందర్భంలో బందగుడు యువకులను అరెస్టు చేసినట్టు వారి దగ్గర నుండి కిరోసిన్ డబ్బాలను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెల్పారు.

ఇదిలా ఉండగా రిజర్వేషన్ సమస్య లోని వివిధ అంశాలను ప్రజలకు తెలియజెప్పడానికి కాంగ్రెసు(ఐ) విస్తృతమైన ఉద్యమాన్ని ప్రారంభించినట్టు జి.సి.సి.(ఐ) ఒక ప్రకటనలో తెల్పింది. ప్రజాభిప్రాయాన్ని కూడగట్టుకు రావడానికి ఎదుట ఆందోళనను ప్రారంభించడంలో పార్టీ భూమికను గురించి వివరించడానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో కనీసం 16 సమావేశాలు జరుపబడ్డాయి.

ఇదేవిధంగా సోమవారం ఇక్కడ కాంగ్రెసు(ఐ) కార్యకర్తల సమ్మేళనం జరుగుతుంది. అందులో ముఖ్యమంత్రి శ్రీ సోలంకి కదిలడులు ప్రసంగిస్తారు.

అందోళన విరమణకు డి.ఎం.కె.పి. విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 14

గుజరాత్, మధ్యప్రదేశ్‌లలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగే ఆందోళనలను వాడు విరమించాలని. రిజర్వేషన్లను సరిసంచడానికి బదులు దళిత ప్రజల అభ్యున్నతికి వాడు ఆందోళన జరపాలని డి.ఎం.కె.పి. జాతీయ కార్యవర్గ సమావేశం విజ్ఞప్తి చేసింది.

రిజర్వేషన్ విధాన సమస్యను జాతీయతా దృక్పథంతో చూడాలని. గమనక ఆందోళనను పెంచటానే విరమించాలని సమావేశం కోరింది. కుల వ్యవస్థ పోయినప్పుడు రిజర్వేషన్ సమస్య కూడా పోతుందని సమావేశం అభిప్రాయపడింది,

రిజర్వేషన్ రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొంటూ రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళనలు జరిపేవాడు దేశ ఐక్యతను దెబ్బతీస్తాయని కార్యవర్గం పేర్కొంది. రిజర్వేషన్ విధానంపై రాజీ అంటూ వుండదని పెద్దూల్ కులాలు, తరగతులకు తేటాయించిన కోటాను యింకేమాత్రం ఆలస్యం చేయకుండా అమలులోకి తేవాలని పార్టీ అభిప్రాయపడింది.

శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఒక్కరే పార్టీ ఉపాధ్యక్షులుగా వుండాలని పార్టీ నిర్ణయించిందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మూలచంద్ విలేకరులకు చెప్పారు. శ్రీ బహుగుణ నియామకానికి వీలుగా శ్రీ దేవీలాల్, శ్రీ మీర్ కాశిం పదవుల నుండి తప్పుకునేందుకు నిర్ణయించారు.

మే 1న బడ్జెట్ వ్యతిరేకదినాన్ని పాటించేందుకు పార్టీనిర్ణయించింది. అరోజు దేశమంతటా పార్టీ వేరాగాలు ప్రదర్శనలు జరిగాయి. జరుపబడతాయి.

కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థికవ్యవస్థను విన్నాపిస్తుంది, ప్రజల జీవితాన్ని దుర్భరం చేసింది, దారిద్ర్యం, నిరుద్యోగం, నిత్యావసర సరుకుల, వ్యవసాయ పనిముట్ల ధరల పెరుగుదలకు బడ్జెట్ దారి తీసిందని డి.ఎం.కె.పి. కార్యవర్గం అభిప్రాయపడింది.

పార్టీపేద మాద్యు సమస్య విషయం పరిశీలించేందుకు దదుగురు పార్టీయుగిల ఉపసంఘాన్ని నియమించే అధికారాన్ని శ్రీ చరణ్‌సింగ్‌కు కార్యవర్గం ఇచ్చింది.

డి.ఎం.కె.పికి సత్యమ్మాయి పేర్లుగా భారతీయ క్రాంతిదళ్, లోక్‌దళ్ భారతీయ లోక్‌దళ్ అని సూచించడం జరిగింది.

శ్రీమతి గాంధి హత్యానంతరం జరిగిన అల్లర్లకు గురైనవారికి కొందరికి ఇప్పటికీ పునరావాసం కల్పించబడక పోవడంవల్ల కార్యవర్గం విచారాన్ని వెల్లడించింది.

రైలు ప్రమాదం ఇద్దరు కూలీల మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 14

కాచిగూడా – ఫలక్‌నుమా స్టేషన్ మధ్య మూసీనదిపైనున్న వంతెనమీద నేడు వెంకటాద్రిఎక్స్ పిస్ కిందపడి ఇద్దరు రైల్వేకూలీలు (గాంగ్‌మన్) మరణించారు

తిరుపతి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఈ ఎక్స్‌ప్రెస్ కిందపడి మరణించినవారి దగ్గర బంధువులకు రు500లు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు దక్షిణమధ్య రైల్వేవర్గాలు వెల్లడించాయి

సభకు కావాలని పిలవలేదు: తల్వాండి

భటిండా, ఏప్రిల్ 14 :

అకాలీదళ్ భవిష్యత్తుకు సంబంధించిన కార్యాచరణపథకాన్ని రూపొందించడానికి ఈనెల12న శ్రీహర్‌చంద్ సింగ్‌లోంగోవాల్ జరిగిన సమావేశానికి తనను పిలవలేదని అకాలీదళ్(టి) అధ్యక్షుడు శ్రీజగదేవ్‌సింగ్ తల్వాండి చెప్పాడు

ఇక్కడికి సమీపంలోని తల్వాండి పాలెం వద్ద గుమికూడిన ప్రజానీకాన్ని ఉద్దేశించి అయన మాట్లాడాడు. "నన్ను నా వాళ్ళను ఉద్దేశపూర్వకంగా మరచిపోయినప్పుడు ఇక బకమత్యానికి అర్థమేమిటి?" అని అయన అడిగాడు.

ముఖ్యంగా మాజీ కేంద్రమంత్రి శ్రీ ఎస్.ఎస్. బర్నాలా, శ్రీజస్టిస్ సింగ్ రామూవాలియా వంటి అకాలీ నాయకులు ఈ వేదిక మీదికి వచ్చి మాట్లాడబోయారు, కానీ అక్కడ చేరిన యువకులు అందరు సమ్మతించకపోవడంతో వాళ్ళు మళ్ళా వేదిక మీదికి ఎక్కి మాట్లాడాడు.

ఈ యువకులు అఖిల భారత విద్యార్థి సమాఖ్యకు చెందిన వారయినట్లు తెలిసింది. తల్వాండిసాబ్ వద్ద "అకాలీ ఫెడరేషన్" పేర కొన్ని పోస్టర్లు వెలిశాయి. కొందరు రాజకీయ నాయకులను హేతమార్చినట్లున్నట్లు ఈ పోస్టర్లు హెచ్చరించాయి.

సైన్యం కోసం శ్రీలంక అభ్యర్థన: బ్రిటన్ తిరస్కరించే సూచన

లండన్, ఏప్రిల్ 14 :

శ్రీలంకలో జరుగుతున్న గొడవలుతాత్కాలిక పరిష్కారం సంబంధించినప్పుడు వల్ల సైనికదళాలను పంపవలసిందిగా శ్రీలంక ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తిని బ్రిటన్ అంగీకరించకపోవచ్చునని వేడిక్కడ అభిజ్ఞవర్గాలు వెల్లడించాయి.

ప్రజాస్వామ్య పరిరక్షణకు మధ్య అమెరికాలోని కొన్ని ప్రాంతాలకు పంపినట్లుగానే తమ దేశానికి సైనిక దళాలను తరలించాలని లేదా కిరాయి పద్ధతిలోనైనా పంపాలని శ్రీలంక ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు వార్తలు వచ్చాయి. బ్రిటన్ నాయకుల గౌరవార్థం కిందటి శుక్రవారం ఇచ్చిన విందులో శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జయవర్ధనే ఈ విజ్ఞాపన చేసినట్లు తెలిసింది అయితే ఈ విజ్ఞాపన గురించితమకేమీ తెలియదని అందుప్పటి దాకామీద తాము ఎటువంటి వ్యాఖ్య చేయజాలమని బ్రిటన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి చెప్పాడు.

రాజీ మార్గాల ద్వారా, శాంతియుతపద్ధతుల ద్వారా మాత్రమే అక్కడి జాతి సమస్య పరిష్కారమవుతుందని బ్రిటిష్ ప్రభుత్వం పదేపదే చెప్పిందని అ ప్రతినిధి తెలిపాడు.

దక్షిణ అమెరికాలో ఒకప్పుడు తమ ఆధీనంలో వున్న బెలిజ్ అనే ప్రాంతం సెప్టెంబరు1981న పూర్తిస్వాతంత్ర్యాన్ని సంపాదించుకుంది. ఆ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు అక్కడికిమాత్రమే తమ దళాలు పంపామని అ ప్రతినిధి వివరించాడు.

బాగా పరిస్థితి శ్రీలంక పరిస్థితికి చాలా తేడా వుంది. అదేగాక 1947 నవంబరులో శ్రీలంక బ్రిటనీల మధ్య ఒప్పందంకుదిరింది. విదేశీ దురాక్రమణల నుంచి సరిహద్దుల భద్రతకు అత్యవసరమైన ప్రసార సాధనాలరక్షణకు పరస్పర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సైనిక సహాయం చేసుకోవడానికి ఆ ఒప్పందం కుదిరింది.

అయితే ముందుగా పరస్పర ప్రయోజనాలు తెలియకోవాల్సిన అవసరం ముందనే, అదీగాక జాతి వివక్ష సమస్య ఒప్పందం పరిధిలోకి రాదని అయన తెలిపాడు,

తమిళ రిప్రవాదులను ఎదుర్కొనడానికి శ్రీలంకకు ఎక్కువ ఆయుధాలు విక్రయిస్తున్న పాశ్చాత్య దేశం బ్రిటన్. తిరుగుబాటుదారులను అణచివేయడానికి గెరిల్లా యుద్ధంలో శ్రీలంక సైనికులకు బ్రిటన్ శిక్షణ కూడా ఇచ్చింది, అయితే వ్యాపార దృక్పథంతో మాత్రమే ఈ విక్రయాలు, శిక్షణ అందించినట్లు అయన చెప్పాడు.

అందువల్ల బ్రిటన్ ఆ దీవిఅంతరంగిక సమస్యల్లో తాడు ప్రత్యేకంగా తలదూర్చడం అంటూవు దదని అయన తెలియచేశాడు.

ఉద్యోగిత

హైదరాబాదు

గరిష్ట ఉద్యోగిత – 102.2పా.
కనిష్ట ఉద్యోగిత – 82.4 „
గాలిలో తేను – 20శాతం
విజయవాడ – 107.6 పా.

కార్టూన్

ఎండకి అలసిపోయి పడక కుండా పడుకున్నాడు. అందుకే ఈ విద్యా విధానం మారాలి – పరీక్షలు చలికాలంలో పెట్టాలి!

డీలర్లు కావలెను

పరిశ్రమలకు, హోటళ్ళకు, లాండ్రీ, హాస్పిటల్ మరియు గృహాలలో శుభ్రపర్చటానికి అనువైన లిక్విడ్ డిటర్జెంట్(సోప్ ఆయిల్) మల్టీపర్పస్ క్లీనర్ – లీటర్ రు. 2/–లకు లభించును. జిల్లాలలోనూ, పట్టణాలలోనూ డీలర్లు కావలెను. దయచేసి వ్రాయండి. దాక్షు నెం. 1090. C/o. ఆంధ్ర పత్రిక, బషీర్‌బాగ్, హైదరాబాద్ – 500029.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వేలము ప్రకటన

రాష్ట్ర విత్తన క్షేత్రము, మాల్తుమ్మెద జా. ఎల్లారెడ్డి, జి. నిజామాబాదు యందు కుమాడు (3652) పరిగడ్డి మోపులు అమ్మకమునకు కలవు. కావల్సినవారు ఈ కార్యాలయమునకు లేదా 22-4-85 నాడు 11 గంటలకు వచ్చి వేలములో పాల్గొనగలరు.

సహాయ వ్యవసాయ సంచాలకుడు (క్షేత్రము) మాల్ తుమ్మెద

DIPR No. 994/Ad.I/C2/85

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

బహిరంగ ప్రకటన

నాకయింట్స్ నల్లగొండ, రామగిరి లోకాలిటీ నివాసులు అయిన (1) శ్రీ కొరిపి రామయ్య తండ్రి పెద్దయ్య (2) పబ్బతి వీరయ్య తండ్రి లక్ష్మయ్యగార్లు, నల్లగొండ రామగిరి లోకాలిటీలో వి ఇం. నెం. 6–2–98 రామగిరిలోకాలిటి (2 అరల స్థలము) మరియు కప్పు గలదానికి, స్వాధీనము మరియు హక్కు బుక్కుముతో రామగిరి, నల్లగొండ నివాసులు శ్రీ తోకల శ్రీరాములు తండ్రి అంతయ్య (2) తోకల లక్ష్మీనారాయణ తండ్రి అంతయ్య (3) తోకల సత్యనారాయణ తండ్రి అంతయ్య రామగిరి, నల్లగొండగార్ల స్వాధీనములో వు నడిచిన దానిని కొనేందుకు ఒక ఒప్పందము కూడా చేసుకొని బయానాగాకొంత డబ్బుకూడా చెల్లించినారు. ఈ వ్యవహారము మీద ఎవరికైనా, ఎదయినా అభ్యంతరము ఉన్నచో వారు వారం రోజులలోగా క్రింది అడ్రసు గలవారిని సంప్రదించగలరు. కాని పక్షములో ఎవరికిని ఎట్టి అభ్యంతరములు లేనట్లుగా భావించి రిజిస్ట్రేషన్ వ్యవహారము పూర్తి చేసుకొనబడును.

(సం) పాంపాటి చంద్రయ్య,
అడ్వకేటు
ఇం. నెం. 6–4–99/హెచ్–1
హైదరాబాదు రోడ్డు, నల్గొండ

వ్యవసాయాభివృద్ధి బాంక్ సిబ్బంది సమ్మె విరమణకు విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 14: వ్యవసాయాభివృద్ధి బ్యాంకుల సూపర్ వైజర్లు, ప్రాథమిక సహకార సంఘాల వేతన కార్యదర్శులు దీర్ఘకాలంగా చేస్తున్న సమ్మెను తక్షణం విరమించుకోవాలని రాష్ట్ర వ్యవసాయాభివృద్ధిబ్యాంకు మాజీ అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు శ్రీ వి. రత్నసభాపతినేడు విజ్ఞప్తి చేశాడు.

సమ్మె విరమించి వారు యాజమాన్యంతో చర్చలకు స్థిరపడితే వారి కోర్కెలు నెరవేరే అవకాశం ఉందని ఆయన విలేకరులతో చెప్పాడు.

సూపర్ వైజర్లు అడుగుతున్న బోనస్ కోర్కెను గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రంలో 218 వ్యవసాయాభివృద్ధి బ్యాంకులు ఉండగా 200 బ్యాంకులు నష్టంలో నడుస్తున్నాయని ఆయన తెలిపాడు. సూపర్ వైజర్లు వేతన కార్యదర్శులు సమ్మెను విరమించి ఐకాయితనం బాగా పనులుచేసి బ్యాంకులకు లాభాలను గడించిపెట్టి తమ కోర్కెలను నెరవేర్చుకోవచ్చునని ఆయన అన్నాడు. సూపర్ వైజర్ల వేతన కార్యదర్శుల సమ్మె వల్ల గ్రామీణ ప్రాంతాలలో రుణాల పంపిణీ కార్యక్రమం పూర్తిగా స్తంభించిపోయిందని ఆయన వివరించాడు. వ్యవసాయాభివృద్ధి బ్యాంకులలో ఆయా కేడర్ల సర్వీసులను కేంద్రీకృతంచేస్తూ లోగడ తీసుకున్న తీర్మానం ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని శ్రీ రత్నసభాపతి డిమాండ్ చేశాడు.

డిఫెన్స్ రిసర్చ్ అండ్ డెవలెప్మెంట్ లేబోరేటరీ, హైదరాబాద్ – 500 258

1. DRDL/1712/III/0160/21/1: ఈ క్రింది స్టోర్స్‌ను సరఫరా చేయుటకై డిజిఎస్ & డి జారి జాలోగల మరియు ఆర్డినెన్స్‌తో సహా ఇతర ప్రభుత్వ డిపార్టుమెంటుల వద్ద రిజిష్టరయిన అనుమతిందబడిన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు డైరెక్టర్, డిఫెన్స్ రీసర్చ్ & డెవలెప్మెంట్ లేబోరేటరీ, కంచన్‌బాగ్ పి.ఓ., హైదరాబాద్–500258(ఏపి) వారిచే కోరబడుచున్నవి. డైరెక్టర్, డిఆర్‌డిఎల్, పిఓ, కంచన్‌బాగ్, హైదరాబాద్–500258 వారినుండి కియమనిబంధనలతోపాటు పొందిన స్పెసిఫికేషన్లు ప్రకారం యీ సరఫరాలు పుండవలెను. టెండర్లు 23–5–85 నాడు మ. 1 గం. వరకు అంగీకరించబడి, ఆదే రోజు మ. 2 గం.లకు హాజరయిన సంస్థల ప్రతినిధుల సమక్షంలో తెరవబడును.

1) 1/2" Sch 80 Elbows SS AISI 304 Forged Pr. 600Lbs (ASTM A 403 TP 304/ANSI B 16.9) Qty. 50 Nos, (2)3/4" Sch 80 Elbows SS AISI 304 Forged Pr 600 Lbs CASTM A 403/TP 304/ANSI B 16.9) Qty. 50 Nos.

డిజిఎస్&డి ఆర్డినెన్స్‌లతో రిజిష్టర్ కాబడిన సంస్థలు కాకుండా యితర సంస్థలు టెండరుతోపాటు దరావతు సొమ్ము క్రింద టెండరుపెట్టిన బిడ్డీనకు 2% రేటున సొమ్మును డైరెక్టర్, డిఫెన్స్ రిసర్చ్ & డెవలెప్మెంట్ లేబోరేటరీ, హైదరాబాద్‌వారి పేర్న డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. లేని పక్షంలో టెండర్లు వెంటనే తిరస్కరింపబడును. ప్రతి అయిటంనకు రు 50లను (తిరిగి ఇవ్వబడదు) ఈ లేబోరేటరీనకు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించి డైరెక్టర్, డిఆర్‌డిఎల్, హైదరాబాద్ వారి నుండి నిబంధనలు మరియు టెండరుఫారములను 6–5–85 వరకు అన్ని పనిదినాలు యందునా పొందవచ్చును.

davp 686 [428]84

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం కొత్తగూడెం, ఖమ్మం జిల్లా.

నెం. D4/712/84-85 తేదీ 3-4-1985

టెండరు నోటీసు

పై టెండరులో పేర్కొనబడిన(24) ఇరువది నాలుగు పనులకు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పంచాయతీరాజ్ కొత్తగూడెంగారిచే సీలువేసిన టెండర్లు రిజిష్టరు కాంటాక్టర్ల వద్దనుంచి కోరబడుచున్నవి. టెండర్లు తేదీ 22-4-85 సాయంత్రం 3-30 గంటవరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండర్లు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే తెరువబడును.

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు కంట్రాక్టర్లమీద తేదీ18-4-85 సాయంత్రం 5 గంటల వరకు తీసుకొనబడును. పడద పనికాలూకు టెండరు డాక్యుమెంట్లు మా కార్యాలయము నుండి 20-4-85 తేదీన ఆఫీసు పని వేళలందు పొందగలరు. టెండరులోని ఇతర వరతులకు పనుల వివరములకొరకు ఈ కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవలయును.

(ని. వీరభద్రశర్మ)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పం.రాజ్,
కొత్తగూడెం, ఖమ్మం జిల్లా.

అణ్వాయుధాల తయారీ: పాక్ ఖండన

లండన్, ఏప్రిల్ 14: అణ్వాయుధాలను తమదేశం తయారు చేస్తున్నట్లు వచ్చిన వార్తలను పాకిస్తాన్ విన్న ఖండించింది. పాకిస్తాన్ అణు కార్యక్రమం శాంతియుత ప్రయోజనాల పరిరక్షణకేనని పాక్ రాయబార కార్యాలయం విన్నిక్కడ విడుదలచేసిన ఒక ప్రకటన పేర్కొన్నది.

పాకిస్థాన్ అణ్వాయుధాలను తయారు చేయదని అధ్యక్షుడు జియా ఉల్‌హక్ స్పష్టంగా ప్రకటిస్తూనే ఉన్నారని ఆ ప్రకటన వివరించింది. భారత్‌తో స్నేహ సంబంధాలే పాకిస్తాన్ కోరుకుంటున్నదని కూడ ఆ ప్రకటన తెలిపింది.

తెలుగుదేశం పక్షాన మురళీమోహన్ ప్రచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 14: శాసనసభ ఉపఎన్నికల సందర్భంగా నిలిచిన మురళీమోహన్ తెలుగుదేశం పార్టి తరపున ప్రచారం చేస్తాడు. ఆయన 17వ తేదీ కావలి, 18న గుడివాడ 19న నల్గొండ, 20న పుత్తూరు నియోజకవర్గాలలో ప్రచారసభల్లో పాల్గొంటాడు. తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ టి. వి. ఆర్. శాస్త్రి కూడా కూడా ఈ సభల్లో పాల్గొంటాడు.

నమీబియా ప్రజల విజయం తథ్యం

న్యూఢిల్లీ ఏప్రిల్ 14: స్వాతంత్ర్య పథంలో నమీబియా ప్రజలకు తప్పక విజయం లభించగలదన్న విశ్వాసాన్ని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ వ్యక్తం చేశారు.

నమీబియా నుంచి వెలువడే "మొజాంబిక్ న్యూస్" పత్రిక ప్రత్యేక సంచికకు ప్రధాని సందేశం పంపారు.

దక్షిణాఫ్రికాలో నల్లవారి పోరాటం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గౌరవించే ప్రతి ఒక్కరి పోరాటంగా అభివర్ణిస్తూ భారతప్రజలు ప్రభుత్వం నమీబియా పోరాటానికి ఎప్పుడూ పూర్తి మద్దతు ఇస్తున్నదని శ్రీ రాజీవ్ ప్రకటించారు. ఆ దిశ ఉద్యమంకూడా వారికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు.

రాడికల్ పార్టీకి గుడ్‌బై

వరంగల్, ఏప్రిల్ 14

రాడికల్ యూత్‌లీగ్‌కు చెందిన ఇరువురు తీవ్రవాదులు తమ సభ్యత్వానికి వాదానికి వీడ్కోలు ఇస్తున్నట్టు ప్రకటించారు.

కృష్ణమాదారి, ప్రసాద్ అనే ఇరువురు సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూతాము చాలాకాలం నుంచి సీపుల్స్ వార్ గ్రూప్‌లోనూ, రాడికల్ యూత్‌లీగ్‌లోనూ పని చేసి గత సంవత్సరం నుంచి రహస్య జీవితం గడుపుతున్నామని. వరంగల్ పట్టణంలోని రంగసాయి పేటలో రాడికల్ పార్టీకి నాయకత్వం వహించినట్టు వారు తెలిపారు.

ఈ హత్యా రాజకీయాలపై తమకు విరక్తి కలిగిందని రాడికల్ పార్టీలో ఉన్నందున తమకు ఒరిగిందేమి లేదనిపైగా తమ భవిష్యత్తు నాశనమయిందని, ఇకపై తమపై ఆధారపడియున్న తల్లి తండ్రులకు సేవ చేస్తూ వారిని పోషిస్తామని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

గత ఫిబ్రవరిలో జరిగిన బంద్ సందర్భంగా రంగశాయిపేటలో జరిగిన దాడులు దాడితో వీరికి సంబంధమున్నదని పోలీసులు తెలిపారు. ఈనెల రోజులలో రాడికల్ పార్టీకి గుడ్‌బై చెప్పిన వారిసంఖ్య మూడుకు పెరిగింది.

బాంకు రుణాలు

గతమార్చి నెలాఖరు వరకు 8841 మందికి రూ. 132.45 లక్షలు. గ్యారంటీ బ్యాంకు రుణాలు రూ. 221.55 లక్షలు జిల్లా గ్రామీణ అభివృద్ధి ఎజన్సీ సంచాలకుడి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపాడు. వీరిలో 2693 మంది షెడ్యూల్డ్ కులాల వారు 1600 మంది షెడ్యూల్డ్ తెగల వారు ఉన్నారు.

మరో 110 బోరింగులు

రూ. 16.48 లక్షల ఖర్చుతో వరంగల్ జిల్లాలో మార్చి 31 వరకు 196 బోరు బావులను త్రవ్వించినట్టు పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ వి.ఎస్. సురేష్ తెలిపాడు. ఈ ఎప్రిల్ నెలాఖరుకు మరో 110 బావులను త్రవ్వుతాడు. రక్షిత మంచినీటి పథకాల మరమ్మత్తులకు రూ. 46.74 లక్షలు మంజూరు అయినట్టు కరువు నివారణ పథకం కింద 382 మైనర్ ఇరిగేషన్ టాంకుల అభివృద్ధికి రూ. 36 లక్షలు మంజూరు అయినట్టు ఆయన తెలిపాడు. (వి)

జాగా ఇస్తే 3 బ్రాంచి లైబ్రరీల స్థాపన

హైదరాబాద్, ఏప్రిల్ 14

హైదరాబాదు నగర గ్రంథాలయ సంస్థ 3 బ్రాంచి లైబ్రరీలు ఏర్పాటు చేస్తోంది. అయితే అందుకు అగిన వసతి అసౌకర్యమేవస్తు సంస్థలు కల్పించాలి 200, కాని 300 చదరపు గజాల జాగాగాను ఉచితంగా కాని, సరుసమైన ధరకు గాని ఇస్తే రూ. 2.8 లక్షల ఖర్చుతో గ్రంథాలయ సంస్థ భవనాలను కట్టిస్తుంది. ఉత్సాహంతో ముందుకు వచ్చేవారు ఆలోక్‌నగర్‌లోని హైదరాబాదు సిటీ గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి వ్రాయవచ్చు.

టీవీలో ఈరోజు

6.45 వార్తలు, రైతులకు కార్యక్రమం, జి. ఎడ్మ జా రెడ్డి కూచిపూడి నాట్యం, పౌష్టికాహారం శ్రీ సత్యజిత్ ముకాప్సీర్‌షాతో ఇంటర్వ్యూ గోల్కొండ ఉత్సవం, అటలు భారతంలో భక్తి రసభావన శ్రీమతి అలివేలుమంగ అవధానికాన్, జాతీయ కార్యక్రమం.

భీమవరంలో వ్యక్తి హత్య

భీమవరం, ఏప్రిల్ 14: ఇక్కడి రైల్వే ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సమీపంలో ఈ 10న పేక్ రకం (42) అనే వ్యక్తి ఆసిడ్‌గాయాలతో చచ్చిపడివుండగా కనుగొనటం జరిగింది. ఆ మృతదేహాన్ని విన్న పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ చనిపోయిన వ్యక్తి మరికొంత మంది బాలా కొంతలుగా రైల్వే ప్లాట్ ఫారం మీద వుంటున్నారని. వారు అలవాటుగా రోజూ నల్లమందు తీసుకుంటూ వుంటారని. అది పూర్తి కాగానే వీధుల వెంట తిరుగాడుతూ వుంటారని తెలుస్తున్నది. కాని వారిలో కొంత మంది పేగ్ రకంపై కోపంతో జరిగిన సీసాతో పొడిచిన పరిణామంగా అనేక గాయాలతో అతను మరణించినట్లు. అతని మృతదేహాన్ని ఇన్‌స్టిట్యూట్ సమీపంలో పడివేయబడినట్లు చెప్పబడుతున్నది. ఈ హత్యతో సంబంధం వున్న వారు పరారీలో వున్నారు. పోలీసులు గుప్త దర్యాప్తు జరిపి నిందితులను వెల్లడి కాగలవని ప్రజలు అనుకుంటున్నారు. ఇదే సమయంలో, రైల్వేప్లాట్ ఫారాలపై జనాన్ని ఎందుకు అనవసరంగా అనుమతిస్తున్నారోనని రైల్వే అధికారులను ప్రజలు కోరుతున్నారు.

బాలల "బాలరంజని" తప్పక మాసపత్రిక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు (ఆర్ & బి) విభాగం,
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్&బి),
హెడ్‌క్వార్టర్స్ సర్కిల్ హైదరాబాద్, ఆంధ్ర

సవరణ నెం. 1

విషయం : రాజేంద్రనగర్ తాలూకా, బండ్లగూడవద్ద ఎత్తైన ట్రైయినింగు స్కూల్ వసతికై భవనముల నిర్మాణం గురించి.

రెఫరెన్సు : ఈ కార్యాలయపు నోటీ. నెం. TC/TI/139/HQRS/R & B/CTN-84-85 తేది: 20-2-85

పని విలువను మార్పు చేసిన దరిమిలా, ఈ క్రింది సవరణ జారీ చేయబడినది.

ఈ క్రింది విధంగా వున్నదానికి	ఈక్రింది విధంగా చదువవలెను
1) 1వ తరగతి/పేద పొందిన సంస్థలు	II తరగతి & ఆపైన
2) పని విలువ రూ. 15-60 లక్షలు	రూ 8-78 లక్షలు
3) దరావతు సొమ్ము	
1½% రూ 23,400	రూ 13,170
1% వంతున 15,600	రూ. 8,780
4) పనిపూర్తికి గడువు 12 నెలలు	9 నెలలు
5) టెండరు షెడ్యూళ్ళ దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది.	17-4-85
6) టెండరు షెడ్యూళ్ళ జారీ తేది	24-4-85 నుండి 26-4-85
7) టెండర్లు అందుకొనబడు మరియు తెరువబడు తేది.	1-5-1985

పై విధి టెండరు నోటీసులో నిర్దేశించిన ఇతర వరతులలో ఎలాంటి మార్పులు లేక యదాతథంగా వుండును.

నూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ & బి)
హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్ ఆం.ప్ర.

DIPR. No. 1004/Ad1/C2/85

నవ వనితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

ANDHRA LAXMI
NO. 1 WEEKLY
NO DEDUCTION FROM ANY OF THE PRIZES
FIRST PRIZE
Rs. 5 LAKHS
5 PRIZES
Rs. 1 LAKH EACH
and lakhs of other prizes
MOST PROMPT PAYMENT OF PRIZES
WIN OVER Rs. 62 LAKHS
SHARAD 976

14-4-1985 నాడు జడ్జీల సమక్షంలో జరిగిన 36 వ డ్రా ఫలితాలు

మొదటి బహుమతి (5) రూ 1,00,000/– ఒక్కొక్కటి.
CA 2135724 CB 2601272 CC 1596116 CD 2214024 CE 2222198

కన్సోలేషన్ బహుమతులు (20) రూ. 1000 ఒక్కొక్కటి. ఇతర సీరీసులలో మొదటి బహుమతిపొందిన అదే నంబర్లకు

రెండవ బహుమతులు (10) రు. 20 000 ఒక్కొక్కటి (ప్రతి సీరీసులో 2)
CA 1995025 CB 2998079 CC 2570122 CD 1217791 CE 2128470 CA 1195077 CB 2033575 CC 2048455 CD 1647729 CE 2054110

కన్సోలేషన్ బహుమతులు (40) రు. 1000 ఒక్కొక్కటి(ఇతర సీరీసులో 2 వ బహుమతి పొందిన అదే నంబర్లకు

3 వ బహుమతులు (1000) రూ 500 ఒక్కొక్కటి (ప్రతి సీరీసులో ఈ క్రింది 5 అంకెలతో అంతమగు అన్నిటికి) 02687 05983 21764 22101 27734 57200 57204 63378 87419 90717

4 వ బహుమతి (10000) రూ 50 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది 4 అంకెలతో అంతమగు అన్నిటికి) 0691 1089 2326 4748 6004 6281 7195 7387 7522 8978

5 వ బహుమతి (100000) రూ. 10 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది 3 అంకెలతో అంతమగు అన్నిటికి) 007 130 250 385 456 517 670 766 846 985

6 వ బహుమతి (100000) రూ. 5 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది 3 అంకెలతో అంతమగు అన్నిటికి) 041 162 290 358 445 527 600 721 822 981

తదుపరి డ్రా 21-4-85 నాడు ఉ. 11 గంటలకు, ఒక్కొక్కటి రూ 1,00,000 గల 5 మొదటి బహుమతులతో ఆంధ్ర మహిళాసభ, విద్యానగర్, హైదరాబాదు వద్ద జరుగును

Check the result with the official register
Organising Agent
CHANDRA AGENCIES
C 89 South Extension Part II New Delhi
Sales office Hotel Continental Annexe Regal Building New Delhi
Issued by Convenor Durgabai Deshmukh Hospital Raffle Committee Vidyanagar Hyderabad
SUNDAY IS ANDHRA LAXMI DAY

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.

రాయలసీమ వార్తా తరంగం

* * *

అళ్ళగడ్డ డిప్యూటీ పోలీసు సూపర్నెంటు శ్రీ కె. సుబ్బన్నను హైదరాబాదు అవినీతి నిరోధకశాఖ డి. ఎస్. పి. గా బదిలీ చేశారు. కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి శ్రీ సుబ్బన్న సేవలను ప్రస్తుతించారు. శ్రీ సుబ్బన్న స్థానంలో శ్రీ మహ్మద్ ఖాసిం నియమించారు.

* * *

ఆహోబిలం సమీపంలోని నరసింహక్షేత్రాలలో ఒకటయిన శ్రీ యోగానంద నృసింహస్వామి అలయ పునర్ నిర్మాణం పనులు చేపట్టారు. ఎం. బి. నగర్ సమితి ద్వారా ఈ ఆలయం వద్ద బోరింగు బావి తవ్వించే ఏర్పాటు చేయాలని అళ్ళగడ్డ సర్పంచు శ్రీ ఎస్. వి. నాగిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

* * *

అళ్ళగడ్డ పట్టణంలోని విశ్వరూప పారిశ్రామిక నగరిలో విశ్వకర్మ జయంతి జరిగింది. శిల్పి దుదుగడ్డ బాల వీరాచారి ఈ జయంతి ఉత్సవానికి అధ్వర్యం వహించాడు. విశ్వకర్మ భగవానునికి పూజలు చేశారు.

* * *

అళ్ళగడ్డ తాలూకా ఆర్. క్రిష్ణాపురం గ్రామాలలోని 49 మంది షెడ్యూల్డు కులస్థులకు తహసిల్దారు శ్రీ ఎం. శివప్రసాద్ యిళ్ల స్థలాల పట్టాలు పంచారు. అరు నెలల్లోగా యిళ్ళు కట్టుకోకపోతే ఉచితంగా ఇచ్చిన స్థలాలు తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోగలవని తహసిల్దారు చెప్పారు.

* * *

బద్వేలు బస్‌స్టాండు తపాలా కార్యాలయంలో ఈ నెల తొమ్మిది నది తేదీలలో తపాలా బిళ్ళలకు కొరత ఏర్పడింది. బ్రాంచి పోస్టుడు యింటెంటు పంపలేదని, ప్రధాన కార్యాలయం వారు యింటెంటు పంపినా తపాలా బిళ్ళలు సరవరా చేయలేదని ఉపకోగారాలు విలపించాయి. ఏదేమయిన కార్యాలయంలో తపాలా బిళ్ళల కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

* * *

బద్వేలు తాలూకా సిపిఐ సమావేశంలో తాలూకాలో ఏర్పడిన కరువు పరిస్థితులను సమీక్షించారు. కరువు పనులు చేపట్టాలని పశువుల మేత సరవరా చేయాలని, రైతుల రుణాల వసూళ్ళను నిలుపుదల చేయాలని మంచినీటి కోసం అవసరంగా బోరింగు బావులు తవ్వాలని సమావేశంలో అమోదించిన తీర్మానాలను సంబంధిత అధికారులకు పంపారు.

* * *

రాజంపేట గ్రామ పంచాయతీకి రక్షిత మంచినీటి సరవరా పథకం అంచనాలు సిద్ధం చేశారు. ఈ పథకం అంచనా బడ్జెటు. 60 లక్షలు ఈ పథకాన్ని ఆ తర్వాత ఎరిగినర గ్రామాలకు కూడా విస్తరించే అవకాశం వుంది.

* * *

రాజంపేట డివిజనులోని రాజంపేట, కోడూరు, శిద్దవటం, బద్వేలు తాలూకాలలో గ్రామీణ కూలీల ఉపాధి గ్యారంటీ పథకం క్రింద 107 పాఠశాల భవనాలు మంజూరయ్యాయి. ఈ భవనాలకు రు. 48 లక్షల 80 వేల రూపాయలు ఖర్చుచేస్తారని డివిజనల్ ఇంజనీరు శ్రీ మద్దూరావు తెలిపాడు.

* * *

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, శ్రీకృష్ణదేవరాయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ డెవలప్‌మెంటు రాష్ట్ర సంక్షేమశాఖ అధ్వర్యంలో బి.ఇ. ఎల్.బి.బి.ఎస్. ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే షెడ్యూల్డు కులాల విద్యార్థులకోసం ఏర్పాటు చేసిన శిక్షణ గరగతులు ఈ నెల 16 నుంచి ప్రారంభమై వచ్చేనెల 6వ తేదీ దాకా జరుగుతాయి.

* * *

అనంతపురం పట్టణం సుభాష్‌రోడ్డులో ఆర్యవైశ్య సంఘం వారు బలిపేంద్రం ప్రారంభించారు. పట్టణ మున్సిపాలిటీ వారుకూడా కొన్ని వీధులలో బలిపేంద్రాలు ఏర్పాటు చేశారు.

* * *

పేదల కార్యదర్శులు తమ నిరాహార దీక్షలలో భాగంగా ఎనిమిదో తేదీన తమ కుటుంబ సభ్యులతో సహా అనంతపురం పట్టణంలో జిల్లా సహకారకేంద్ర బ్యాంకు వద్ద పికెటింగు జరిపారు. వారి పికెటింగువల్ల బ్యాంకు పనులు గంటసేపు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా కొందరు పేదల కార్యదర్శులను అరెస్టు చేసి అతర్వాత విడుదల చేశారు.

* * *

అనంతపురంజిల్లా కూడేరు పంచాయితీ అనియర విద్యా ఉపాధ్యాయులకు వ్యవసాయం, ఆరోగ్యంవంటి అనేక అంశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాగులతో మాల్టంయూరీ విధానాన్ని ప్రదర్శించి, పదస్సులకు పంచారు. రైతు శిక్షణకేంద్రం అధికారి శ్రీ హెచ్. అబ్దుల్ గఫూర్. సూక్ష్మ డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ హెచ్, శ్రీనివాసరావు ప్రసంగించారు. శ్రీ కె. అంజినప్పలు కృతజ్ఞతలు తెలిపారు.

టి. ఆర్. టి. సి. యాజమాన్యం – కార్మికుల మధ్య ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు నెం. 3/CCE (E)/85

తేది, 3-4-1985

ఈ దిగువ పనులు చేయుటకై ఎపిఎస్ ఆర్ టిసి నందు మాత్రమే రిజిష్టరైవున్న కాంట్రాక్టర్లనుండి లంప్‌సమ్ కాంట్రాక్టుపై విడివిడిగా సీలువేసిన టెండర్లు ఎపిఎస్ ఆర్ టిసి యొక్క ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లచే తమ కార్యాలయాలలో ఈ దిగువ తెల్పిన తేదీలలో మ. 2 గం.ల వరకు అందుకొనబడి మ. 2.30 గం.లకు తెరువబడును.

వ. నెం.	పని పేరు	పని విలువ రూపాయలు లక్షలలో	దరావతు సొమ్ము: టెండర్లలో పాటు శ్రేష్ఠం తున డి.డి.	అగ్రిమెంటు సమయంలో 1%	పని పూర్తి గడువు	టెండరు డాక్యుమెంట్ ధర	టెండరు అందుకొనే అధికారి	టెండరు షెడ్యూళ్ళను అమ్మే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం	టెండరు అందుకొనే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం	టెండరు తెరువబడే తేదీ
1	2	3	4	5	6	7	8	9	10	11
1)	గుంటూరు జిల్లా, గుంటూరు నందు బస్ స్టేషన్ కాంప్లెక్స్ తూర్పువిభాగం క్రింది అంతస్తు నిర్మాణం.	10-00	15,000	10,000	9 నెలలు	550-00 ఎస్ టి 35-75 585-75	ఇ. ఇ విజయవాడ	25-5-85	5-6-85 నుండి 7-6-85 వరకు	10-6-85
2)	గుంటూరు జిల్లా, గుంటూరు నందు బస్ స్టేషన్ కాంప్లెక్స్ ఉత్తరం విభాగం క్రింది అంతస్థు నిర్మాణం.	8-00	12,000	8,000	9 నెలలు	450-00 ఎస్ టి 29.25 479-25	–డిటో–	–డిటో–	–డిటో–	–డిటో–
3)	గుంటూరు జిల్లా, గుంటూరు బస్ స్టేషన్ కాంప్లెక్స్‌నకు అప్రోచ్ బ్రిడ్జి (ఆర్ సి సి) నిర్మించుట.	4-50	6,750	4,500	4 నెలలు	250-00 16-25 266-25	–డిటో–	–డిటో–	21-6-85 నుండి 22-6-85	24-6-85
4)	గుంటూడు జిల్లా, గుంటూరు నందు బస్ స్టేషన్ కాంప్లెక్స్‌నకు పాదచారుల బ్రిడ్జి (ఆర్ సి సి) నిర్మించుట.	3-00	4,500	3,000	4 నెలలు	200-00 13-00 213-00	–డిటో–	–డిటో–	21-6-85 నుండి 22-6-85 వరకు	24.6-85
5)	ఖమ్మం జిల్లా, జమలాపురం నందు బస్ స్టేషన్ బిల్డింగ్ నిర్మాణం, సివిల్, ఎలక్ట్రికల్ పిటి సప్లయి శానిటరీ ఏర్పాటు చేయుట.	1-00	1,500	1,000	6 నెలలు	100-00 6-50 106-50	–డిటో–	–డిటో–	5-6-85 నుండి 7-6-85 వరకు	10-6-85
6)	ప్రకాశం జిల్లా, ఒంగోలు నందలి బస్ స్టేషన్‌కు ఇరువైపుల మరియు ఎదుటి వైపు ప్రవహరిగోడ నిర్మించుట. (2 వ విలువు)	0.30	450	300	3 నెలలు	50-00 3-25 53-25	–డిటో–	30-4-85	13-5-85 నుండి 16-5-85 వరకు	20-5-85

గమనిక:– వివరమైన ఆంధ్రప్రదేశ్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్స్ తాలూకు "Direction to Parties tendering" అనుసరించవలెను. టెండరు పెట్టదలచు ప్రతి పనికి విడివిడిగా దరఖాస్తు దాఖలు పర్చవలెను. మరియు అట్టి దరఖాస్తుతోపాటు అనుభవం తాలూకు వివరాలు, రిజిస్ట్రేషన్, అనుభవం వివరాలు వగైరా, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు, సాల్వెన్సి వగైరా దాఖలుపరచవలెను.

(సం) టి. వి. వేణుగోపాలరావు
చీఫ్ సివిల్ ఇంజనీరు (సివిల్)

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

మైలారం ప్రాజక్టు సైటు వద్ద టెస్ట్ ట్రాక్ ఏరియానకు సర్వీసులుచేరి కొన్ని టెక్నికల్ మరియు దిన్న తరహా భవనాలను ఏర్పాటుచేయుటకై దరఖాస్తులు 22-4-85 వరకు చీఫ్ ఇంజనీర్ (ప్రాజక్టు) ఫ్యాక్టరీ, 6 వ అంతస్తు టంద్రలోక్ కాంప్లెక్స్ III. పరోజనీ దేవి రోడ్, సికిందరాబాద్-500003 వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 32 లక్షలు. ధరావత్తు సొమ్ము రు. 37,000 ఇతర వివరాలకై 17-4-85 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 613 (13) 85

భారత తంతి తపాల శాఖ

టెండర్లు కోరుతూ ప్రకటన

జీడిమెట్ల వద్ద పోస్టాఫీసు భవనం మరియు సిబ్బంది క్వార్టర్లమొక్క స్థలమును అభివృద్ధిపర్చు పనికై పి&టి సివిల్‌విభాగం, పి.డబ్ల్యు.డి, సి.పి.డబ్ల్యు.డి ఎం.ఇ.ఎన్. మరియు రైల్వేలకు చెందిన అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి & టి సివిల్ డివిజన్ నం. II, హైదరాబాద్ వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 86.812 ధరావత్తు సొమ్ము రు 2170 టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 26/- టెండరు వారీచేయుటకు ఆఖరు తేదీ 25-4-85నాడు మ. 3 గం.వరకు. టెండరు డాక్యుమెంట్ల వారీ కొరకై కాంట్రాక్టర్లు జాబితాలో నున్నట్లు విదర్శనం, ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, అనుభవం ఉదాహరణం క్రింద యింతవరకు నిర్వహించిన పనుల జాబితాతోపాటు ఇ ఇన్‌జినీర్ ఇన్‌చార్జి చేతి చేయబడిన సర్టిఫికేటును దాఖలు పర్చవలెను. టెండరు 26-4-85నాడు మ 3 గం.ల వరకు అందుకోబడి, అదే రోజు మ. 3-30 గం.లకు తెరవబడును.

కలువబాల

తప్పక చదవండి

డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జి

డెరెక్టరేట్ ఆఫ్ పర్చేజ్ & స్టోర్స్

పై పరాభాగీ రీజినల్ యూనిట్

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ఇసిఐఎల్ పి.ఓ. హైదరాబాద్-500 762 నుండి పనిచేయని యింకింది సామగ్రిని ఆ కాలక్రమేణా తొలగించుటకు రన్నింగ్ కాంట్రాక్టులో చేరు ఆఖరు 21-5-85నాటి వరకు సీలు వేసిన టెండర్లు డిప్యూటీ డైరెక్టర్, హైదరాబాద్ రీజినల్ యూనిట్, డైరెక్టరేట్ ఆఫ్ పర్చేజ్ & స్టోర్స్, హైదరాబాద్-500 762 వారిచే కోరబడుచున్నవి.

1) టి.నం. DPS/HRU/6/85/G-1 గ్రూపు-I బర్నింగులు బోరింగులు. ఎక్స్‌ట్రాక్షన్ డిస్కార్డ్స్ పగిలిన బిల్లెట్లు. పగిలిన/ఫ్రేక్చరైన ట్యూబులు, బిల్లెట్ కట్ ఎండ్స్. ఎక్స్‌ట్రూడెడ్/రిజెక్టెడ్ పైపు కట్ ఎండ్స్ (1 మీటర్ కంటే తక్కువ) వెల్డు చేసిన పైపులు/స్ట్రిక్చర్లు వంటివి మరియు మెరిక పెట్టిన దిన్న బోర్ పైపులు, ఫ్యాబ్రికేటెడ్ పార్టులవంటి ఎస్.ఎస్. స్క్రాప్.

2) టి.నం. DPS/HRU/6/85/G-II.1 గ్రూపు-II-బర్నింగ్స్ మరియు బోరింగ్స్, తిరస్కరించిన బిల్లెట్ కట్‌ఎండ్స్, ఎక్స్‌ట్రాక్షన్ డిస్కార్డ్సు, ఎక్స్‌ట్రూడెడ్ రిజెక్టెడ్/పగిలిన పైపు కట్‌ఎండ్స్ (1 మీటర్ కంటే తక్కువ) వంటి బార్‌బేరింగ్ స్క్రాప్.

3) టి.నం. DPS/HRU/6/85/G. III గ్రూపు-III ఎం.ఎస్ స్క్రాపు డైస్టీల్ స్క్రాప్, ఐ. టి. స్క్రాప్.

4) టి.నం. DPS/HRU/6/85/G IV గ్రూపు-IV కాపర్ స్క్రాప్. బ్రాస్ స్క్రాప్, అల్యూమినియం స్క్రాప్

5) టి.నం. DPS/HRU/6/85/G, V గ్రూప్-V ఉడ్ స్క్రాప్ పనికిరాని ఆఫీసు విడిభాగాలు, మెకానికల్ బ్యాటరీలు, పైప్లు, ట్యూబులు, ఖాళీ డ్రమ్ములు. ఖాళీ గాజు/పి.వి. బాటిల్ పాలిథిన్/పి.వి.సి. స్క్రాప్, ఎలక్ట్రికల్ స్క్రాప్. పనికిరాని ఎలక్ట్రికల్ కేబుల్స్ ఉపయోగించిన నూనెలు, ఉపయోగించిన గ్లాస్ పవర్. రబ్బర్ స్క్రాప్, పి.వి.సి కార్బాయిస్. ఖాళీ ఎం.ఎస్ కంటైనర్లు.

పైయను విభిందనాలతో గల టెండరు డాక్యుమెంట్లను ఒక్కొక్క గ్రూపునకు రు 25/-లను (తిరిగి యివ్వబడదు) అకౌంట్సు ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ వారి పేర్న ఇ.సి.ఐ.ఎల్. పోస్టు, హైదరాబాద్ వద్ద చెల్లింపబడినట్లు తీసికొన్న పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించి అకౌంట్సు ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ఇ.సి.ఐ.ఎల్. పి. వో, హైదరాబాద్-50 762 వారి నుండి 14-5-85 వరకు పొందవచ్చును. సమియార్థులు అంగీకరించబడవు.

davp 645 (2) 85

★ విజయవంతమైన 'వీర్యం బాంకు'

బాంకాక్, ఏప్రిల్ 14

థాయిలాండులో ఏర్పాటైన మొట్ట మొదటి "వీర్యంబాంకు" విజయవంతమైంది. ఈ వీర్యంతో ఇటీవల ఇద్దరు పిల్లలు జన్మించారు.

ఈ రెండు సందర్భాలలో ఒక దాంట్లో భార్యకు భర్తవీర్యాన్ని కృత్రిమంగా ఎక్కించి గర్భధారణ చేయించగా రెండవదాంట్లో ఆసుపత్రిలోని వీర్యం బాంకునుంచి తెచ్చిన వీర్యాన్ని ఇంజక్షన్ చేసి గర్భధారణ చేయడానికి రెండో ఆమె అంగీకరించింది. ఇద్దరు సుఖప్రసూతులై వండంటిబిడ్డల నెత్తుకున్నారు. ఆ పిల్లలు ఆరోగ్యంగా బాగా ఉన్నారు.

ఈ వీర్యం బాంకులో ఏడాదిపాటు పరిశోధన ప్రయోగాలు జరిగాక గత సంవత్సరం ఏప్రిల్‌లో వాణిజ్యం ప్రారంభించింది. బిడ్డలు కనలేని దంపతులలో భర్త తన వీర్యాన్ని ఈ బాంకుకు విరాళంగా ఇస్తే దాని ని మైనస్ 96 డిగ్రీల సెల్సియస్‌వద్ద ఘనీభవింపచేసి కొన్ని రసాయనాల సాయంతో ఏడాదికిపైగా నిల్వచేయవచ్చు. ఈ బాంకు ఉపయోగాల గురించి తెలుసుకోవాలన్న ఆసక్తితో ఈ ఆసుపత్రికి వచ్చే మహిళలసంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోందట.

★ ప్రాణం తీసిన ఫోన్

అనంతపురం, ఏప్రిల్ 14:

ఇది నమ్మశక్యం కాని నిజం ఫోన్ సంభాషణ ఈ జిల్లాలోని ఒక మహిళ ప్రాణం తీసినంత పనిచేసింది.

కిటోలీనగర్‌లో ఉన్న ఒక యువతి ఫోనులో అకోలాలోని తన బంధువుతో మాట్లాడుతూ ఉండగా విద్యుత్ తరంగాలు మంటలుగా మారి రీసీవర్ నుంచి వెలువడి షాక్ తగిలి స్పృహ తప్పి క్రిందపడిపోయింది. ఆమెముఖం కుడిభాగం అంతా కాలిపోయింది. చెవిటిపని చేయడింది, ఆమెను ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు

ఓవర్ హెడ్ టెలిఫోన్ కేబుల్స్ మీద హైటెన్షన్ విద్యుత్ తీగలు పడి ఈ మంటలు లేదాయని తంతి తపాల వాడు అన్నారు. ఈ ప్రమాదంలో ఆ ప్రాంతంలో గం రెండు జంక్షన్ బాక్సులు, టెలిఫోన్లు పూర్తిగా తగలబడిపోయాయని, టెలిఫోన్లన్నీ స్తబ్దమై పనిచేయడం మానేశాయని అన్నారు. ఇదంతా గురువారం నాడు జరిగింది. తంతి తపాలా, మహారాష్ట్ర ఎలక్ట్రిసిటీబోర్డు సిబ్బంది అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

★ ఇసుకతో ఇటుకలు

ఇండ్ల నిర్మాణానికి ఉపయోగపడగల కొన్నిరకం ఇటుకలను ఏశ్చిమ జర్మనీలో రూపొందించారు ఇందులో ఎడారి ఇసుకను ఉపయోగిస్తారు. దీనిని "యూనివెస్ట్" అనే రసాయనిక పదార్థంతో కలిపి ఇటుకలు తయారు చేస్తారు. కోకు, ఇంక సిమెంటు, నీరుతో పనిలేదు దానివలన రోడ్లు, ఇండ్ల నిర్మాణ ఖర్చులు సగం మేరకు తగ్గుతాయి. ఇసుకను యూనివెస్ట్‌ను కలిపి, కొయ్య అచ్చులలో వేసి ఆరపెడతారు. 36 గంటలలో ఇటుకలు తయారవుతాయి. ఈరకం ఇసుక ఇటుకలలో కైరోలో రెండు ఆకాశహర్మ్యాలను నిర్మించడం జరిగింది. (గ్లోబల్)

★ తాజ్‌మహల్ అందానికి అవరోధం

ఆగ్రాలో తాజ్‌మహల్ అందాన్ని చెడగొడుతూ 150మీటర్ల ఎత్తున టి.వి ట్రాన్స్‌మిషన్ టవర్ వెలిసింది.

తాజ్‌మహల్ చూసి ఆనందించే వారికి ఆ మహల్ వెనక ఎత్తుగా ప్రముఖంగా కనిపించేది ఈ టి.వి. టవరే.

అసలు ఈ విషయాన్ని ఢిల్లీలోని విదేశ దౌత్యకార్యాలయం బయట పెట్టింది. విదేశ యాత్రికుడొకరు ఈ అటంకాన్నిచూసి అసహ్యపడి ఫొటోలు కూడా తీశారట. ఆ ఫొటోలతో నివేదికను ఆ ఎంబసీ కేంద్ర ప్రభుత్వానికి సంపగానే ప్రభుత్వాధికారులు గుండెబాదుకున్నారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇరకాటంలోపడ్డది. 9నెలల క్రితమే ఈ టవర్ కట్టాడు. దానికి కోటిరూపాయలు ఖర్చయింది. పోనీ మథురారోడ్‌కు మార్చుదామనుకొంటే అక్కడ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌వాళ్ళు పెట్టారన్నాడు. ఇకపోతే ఆగ్రాకు 55కి మీ దూరంలో ఉన్నభరత్‌పూర్ కుమార్చుదామనుకంటె మార్చడానికే రు 20లక్షలు ఖర్చవుతుంది.

విద్యార్థులకు వక్తృత్వ వ్యాసరచన పోటీలు

అనంతపురం, ఏప్రిల్ 14

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు 63వ జన్మదినోత్సవం సందర్భంగా అనంతపురం పాంపూడులోని ఎఫ్.ఆర్ సాంస్కృతిక కేంద్రంవారు విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వపోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలు 17.18 తేదీలలో స్థానిక మహిళా గ్రంథాలయంలో జరుగుతాయి. విజేతలకు మే 28వతేదీన జరిగే సభలో బహుమతులు అందజేస్తారు. (ని)

కాఫీపల్లు రక్తంలో క్రొవ్వు

బ్రాంబో (బార్బే), ఏప్రిల్ 14: కాఫీ త్రాగడం మానితే రక్తంలో క్రొవ్వుప్రమాణాన్ని తగ్గించుకోవచ్చునని ఇక్కడ ఒక పరిశీలన తేలింది.

రక్తంలో కొవ్వుప్రమాణం ఎక్కువగా ఉండడం హృద్రోగాలకు, ధమని వ్యాధులకు ఒక ముఖ్య కారణం.

పదిహేనురోజులు జరిగిన ఈ పరిశీలనలో 11 మంది పురుషుల వంతున 8 బృందాలు పరిశీలింపబడ్డాయి. అందరికి రక్తంలో క్రొవ్వుప్రమాణం అధికంగానే ఉంది. ఇందులో ఒక బృందాన్ని కాఫీ పూర్తిగా దూరం ఉంచడం జరిగింది. మరియొక బృందాన్ని మొదటి 6 వారాలు దూరంగా ఉంచడం జరిగింది. మూడో బృందాన్ని మామూలుగా కాఫీ త్రాగనీయడం జరిగింది.

6 వారాల తర్వాత పరిశీలించగా కాఫీకి పూర్తిగా దూరంగా ఉన్నవారిలో రక్తంలో క్రొవ్వుప్రమాణం ఆరోగ్యంప్రద స్థాయిలో ఉంది. తిరిగి కాఫీత్రాగడం ఆరంభించిన వారిలో మళ్ళీ పెరిగింది. బ్రూకాఫీ త్రాగిన వారికన్నా కషాయం కాఫీ త్రాగిన వారిలో ఎక్కువ పెరిగింది.

పరిశీలనలో పాల్గొన్నవారు ఎంత తక్కువ, క్రీం, ఆల్కహాలు వాడారు, ఎంతగా దూమపానం చేశారు అనే ప్రస్తక్తిలేకుండా పరిశీలించడం జరిగింది.

బోదనేతర సిబ్బందికి విద్యామంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14:

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల బోధనేతర ఉద్యోగుల కోర్కెలను పరిష్కరించేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని విద్యాశాఖ మంత్రి శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు ఆసంఘ ప్రతినిధులకు తెలియజేశారు

పై సంఘానికి చెందిన అధ్యక్షులు శ్రీ దేవన్ అలీబేగ్, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు విజయకుమారి, జె. పురుషోత్తం, ఎస్. షాబుద్దిన్‌ల నాయకత్వంలో ఒక ప్రతినిధి వర్గం విద్యామంత్రిని కలసుకొని, తమ కోర్కెల గూర్చి చెప్పగా సమస్యల పరిష్కారానికి సంఘ ప్రతినిధులు సంబంధిత ప్రభుత్వ అధికారులతో ఒక సమావేశం జరపగలమని మంత్రి చెప్పారు.

అంతకు ముందు ఈ ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావును కలుసుకోగా, ఎల్.టిసి. మంజూరు ఉద్యోగుల పిల్లలకు విద్యారంగంలో రాయితీలు వేతనాల స్కేళ్ళలో ఉన్న వ్యత్యాసాల సవరింపువంటి సమస్యలు వీలయినంత త్వరలో పరిష్కరించడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ విజయకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

అటు విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రతినిధులు సర్వశ్రీ ఎ. రామవరాజు, జె. వసంతరావు, సి.హెచ్. సారంగపాణి, డి. కె. నారాయణరావు, సి. రాజే న్ద్రప్రసాద్, ప్రతాప్ సర్వే, షాజాహాన్ మొయినోద్దిన్ గూడా ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

"ఆరాక్షసులను క్షమించును"

మైలే (వియత్నాం) ఏప్రిల్ 10: "ఆ రాక్షసులను ఎన్నడూ క్షమించలేను" అంటుంది పామ్ తీత్రిన్. ఒకనాటి పరమ భయంకర మారణకాండలో బ్రతికి మిగిలిపోయిన ఐదుగురిలో ఆమె ఒకరు.

1968 మార్చి 16. వియత్‌నాంలోని మైలేకు గ్రామంలో మృత్యు తాండవం ఏకధాటిగా సాగింది. పోరాడుతున్న సోదరులు, బావమ్మ, అత్త, మేనమామ అందరూ అంతమైపోయారు. పదిరోజుల గడిలో మందుంక్రింద సక్కి తాను బ్రతికి బయటపడింది.

"మావాళ్ళ పొలో ఒక్కటికూడా లేదు. అన్నీ ఆ కిరాతకులు తగలపెట్టారు" అంటుంది. ఈ ఘోరకిరాతం జరిపించిందెవరు? అని అడగండి. క్రోధాగ్నితో ఆమె విగలకళ్ళుతుంది. "కెల్లి. అయిన క్రింది అమెరికా సైనికులు" అంటుంది బిగ్గరగా.

అనంతరం కెల్లికి జీవితఖైదు పడింది. కాని కేవలం మూడేళ్లు జార్జియాలో గృహ నిర్బంధం మాత్రమే అనుభవించాడు.

కెల్లి విడాకులలో ఒక సైనికుడు సాక్ష్యమిస్తూ "నాకు తారందరికి శవాలు కావాలి" అన్నాడని చెప్తారు.

కెల్లినకాక, అమెరికాను గాని నేనెన్నటికి క్షమించను అంటుంది పామ్‌తిత్రిన్ ఉద్రేకంతో.

గతాన్నిగురించి ప్రశ్నించండి ఆమెను, ధారాళంగా కన్నీరు కనిపిస్తుంది. భవిష్యత్తును గురించి ప్రశ్నించండి" కెల్లిని విప్పినకళ్ళు కనిపిస్తాయి.

"అప్పట్లో మా కుటుంబంలో హృదయ స్థానంలోఉన్న బుజ్జిపాపనేను. అంద మైన యువతిగా చిరకీర్తిస్తానని ఆశపడే దాన్ని. ఇప్పుడు నాకు ఏ స్వప్నాలూలేవు. ఉన్నదికేవలం ఒక పీడకల" అంటుందామె.

జాతీయ భాషగా హిందీ: మహేంద్రనాథ్ సమర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14:

భారత సమగ్రదేశంగా అభివృద్ధి చెందాలంటే హిందీని జాతీయ భాషగా అభివృద్ధి చేయవలసిన అవసరత ఎంతయినా వుందని రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ అన్నారు.

హిందీ ప్రేమ మండలిలో జరిగిన ఒక సమావేశంలో శ్రీ మహేంద్రనాథ్ మాట్లాడుతూ జాతీయ భావ లేకపోతే జాతీయ శీల నిర్మాణం కాదని చెప్పారు. రాష్ట్రంలో హిందీ భాష అభివృద్ధికై ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ఉన్నత పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం.వి1 వెంకటరెడ్డి మా ట్లాడుతూ కేంద్రప్రభుత్వంనుంచి గతమూడు సంవత్సరాలుగా హిందీకి రు. 1.60 కోట్లు మంజూరు కావలసివుందనీ, కాగా ఈఏడాది మార్చి చివరివరకు రు. 30 లక్షలు మాత్రమే మంజూరయిందనీ తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో 2,600 హిందీ పండితుల ఉద్యోగాలను మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు.

శ్రీయుతులు తవాకుల నరసింహమూర్తి చేమూరి అంజనేయశర్మ ఎం. శంకరరావు ప్రభృతులు ప్రసంగించారు.

దేశవ్యాప్తంగా రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన

అహ్మదాబాదు, ఏప్రిల్ 14

రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనను దేశ వ్యాప్తంగా జరపడానికి పన్నాలోలు జరుగుతున్నాయి.

ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహారు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల నుండి రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన నిర్వహణదారులు గుజరాత్‌కు చెందిన రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన నాయకులను ఈ నెల 15 న బొంబాయిలో కలుసుకుని భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తారు.

ఈ ఏడు 50 లక్షల టన్నుల చెరుకు క్రషింగ్‌కు నిర్ణయం

పాలకొల్లు, ఏప్రియల్ 14: రాష్ట్రంలోని అన్ని వందేళ్ల పరిశ్రమలలోను సీడ్ నర్సరీ ఎర్పాటు చేస్తామని. అధికారులు ఈ నర్సరీని పర్యవేక్షణలో అమలవుతున్న రైతులద్వారా అధిక దిగుబడినిచ్చే విత్తనాలు ఈ నర్సరీలో తయారుచేసి రైతులకు అందజేస్తారని ఈ పథకం వచ్చే మే, జూన్ మాసాలలో చేపడతామని, దీనికంటే జనవరి నెలలో ఈ చెరుకు విత్తనాలు రైతులకు అందించటం జరుగుతుందని రాష్ట్ర వందేళ్ల పరిశ్రమ. వచ్చే ఉద్యోగాకాడమీ శాఖామంత్రి శ్రీ యన్ యమ్.డి ఫరూక్ ఇక్కడి సహకార వందేళ్ల పరిశ్రమ సందర్శించిన సందర్భంలో తెలియజేశాడు.

రాష్ట్రంలోని 18 సహకార వందేళ్ల పరిశ్రమలలో 1985-86లో 50లక్షల టన్నుల చెరకు క్రషింగ్ చేయుటకు లక్ష్యంగా నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. రైతులకు ప్రోత్సాహకరంగా క్రింద 8.5 శాతం రికవరీ వచ్చే చెరకు సరఫరా చేసే రైతులకు టన్నుకు రు 10. ప్రస్తుతం ఉన్న చెరకు ధరకు టన్నుకు మరొక రు 15 అదనంగా ఇస్తారని ఇదిగాక ఎరువులు, పుడుగు మందులు సబ్సిడీ రూపంలో ఇస్తారని మంత్రి తెలియజేశారు.

పాలకొల్లు వందేళ్ల పరిశ్రమనష్టంతో నడుస్తున్న విషయాన్ని ప్రస్తావించగా మంత్రి సమాధానమిస్తూ అయినప్పటికి ఈ పరిశ్రమ మూసే ప్రసక్తి లేదని ఈ పరిశ్రమకు రు.96.76లక్షలు రికవరీచేసిన పథకం క్రింద గ్రాంటు మంజూరు చేశామని. దీనిలో రు 50 లక్షలు ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని మంత్రి శ్రీ ఫరూక్ చెప్పారు.

పాలకొల్లు వందేళ్ల పరిశ్రమ ఉద్యోగస్థులు, వర్కర్ల యూనియన్లు తరపున రైతు సంఘాల తరపున వినతి పత్రాలు సమర్పించారు. (ఆ)

పంజాబ్‌కు అణువిద్యుత్ కేంద్రం: దర్బారా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

పంజాబ్‌లో ఒక అణువిద్యుత్ కర్మాగారం ఏర్పాటుచేసే విషయం ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పరిశీలనలో ఉందని మాజీ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ దర్బారాసింగ్ అన్నారు.

రూపార్ జిల్లా చామకూర్‌లోగాని పాటియాలాలోగాని ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని శాస్త్రీయంగా నిర్ణయించినట్లు గతరాత్రి ఆయన విలేఖరులకు చెప్పారు పంజాబ్ సరిహద్దు రాష్ట్రం గనుక ఈ ప్రతిపాదనకు రక్షణశాఖ ఆమోదించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. పంజాబ్‌లో భారీ పెట్టుబడులకు ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

కొత్తకోట్లు జిల్లాలో సాంస్కృతిక కేంద్రం, ఒకటి పంజాబ్‌లో ఏర్పాటు కానుందన్నారు.

పొద్దుతిరుగుడు విస్తీర్ణం తగ్గుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14:

మన రాష్ట్రంలో ముఖ్యంగా కర్నూలు మెదక్ జిల్లాలలో పొద్దు తిరుగుడు గింజల ఉత్పత్తి ప్రస్తుత సంవత్సరం సుమారు 11,300 టన్నులు ఉంటుందని అంచనా. గత సంవత్సరం 9 300 టన్నులు పొద్దు తిరుగుడు గింజల ఉత్పత్తి జరిగింది. ఒక్క కర్నూలు జిల్లాలోనే ఈ సంవత్సరం మొత్తం పంట ఉత్పత్తిలో 96 శాతం మేరకు అవుతుందనుకుంటున్నారు.

రాష్ట్రంలో చిన్నతరహా పంటగా పరిగణింపబడుతున్న పొద్దుతిరుగుడు గింజల ఉత్పత్తి దాదాపు 90 శాతం కర్నూలు మెదక్ జిల్లాలలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో 1983-86 సంవత్సరంలో 24,400 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ పంట పండించారని అంచనా. గత సంవత్సరం 24,900 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ పంట వేశారు. అంటే సుమారు 2 శాతం మేరకు విస్తీర్ణంలో తగ్గుదల కన్పించింది.

ఎక్సయిజు సుంకాల ఎగవేత కేసుల తగ్గుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:

కేంద్ర ఎక్సయిజ్ సుంకాల ఎగవేత కేసులు తగ్గాయి. 1983-84 లో ఈ కేసులు 6 069 కాగా 1984-85 లో 5510గా వున్నాయి. అయితే ఎగవేసిన ఎక్సయిజు సుంకాల మొత్తం రూ. 7 103 68 లక్షల నుండి రూ. 7,629 62 లక్షలకు పెరిగిందని లోక్‌సభలో ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ జనార్దన్ పూజారి తెలియజేశారు.

అదాయపుపన్ను శాఖ జరిపిన దాడుల సంఖ్య 1983-84 లో 4 332 కాగా 1984-85 లో వాటి సంఖ్య 4345 కు పెరిగింది. అయితే అదాయపు పన్నూరు స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ ఐతే 27.99 కోట్ల నుండి రూ. 25.08 కోట్లకు తగ్గిందని ఆయన చెప్పాడు.

అంబేద్కర్ జయంతి: ముఖ్యమంత్రి సందేశం

హైదరాబాద్, ఏప్రిల్ 14:

1985 ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 94వ జయంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఈ దిగువ సందేశం జారీ చేశారు.

"గొప్ప సంఘ సంస్కర్త. భారతీయ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఈ శతాబ్దానికి చెందిన విశిష్ట వ్యక్తులలో ఒకడు. హరిజనులకు న్యాయం చేకూర్చడానికి ఆయన జీవితాంతం వరకు సలిపిన పోరాటం భారతీయ సమాజంలో వారికి గౌరవనీయమైన స్థితిని కల్పించేందుకు కొనసాగించిన ఉద్యమం మనదేశసంఘ సంస్కరణోద్యమ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలుస్తుంది. మన సమాజంలోని బలహీన వర్గాల అట్టడుగు బడుగువర్గాల సముద్ధరణ పట్ల ఆయన భావాలు ఈనాడుకూడా వర్తిస్తాయి. ఆయన అడుగుజాడల్లోనడిచి బలహీన వర్గాలకు చెందిన మన సోదరులకు కాయకష్టులా చేయూత నిచ్చినప్పుడే ఆయనకు మనం నిజమైన శ్రద్ధాంజలి ఘటించగల్గుతాం"

నమానత ఏది?

ప్రతి ప్రాణి పుట్టుట, గతించుట భగవంతుడు సమముగానే నిర్వహించుచున్నాడు. సజీవులై ఉన్నంతకాలం అవమానతలకు ఈ జీవులు లోనవుచున్నారు. అవి వారి స్వకర్మవల్ల కలుగు పరిణామములే. వాటిని సమానపర్చుట ఎవ్వరికి సాధ్యపడదు. భగవంతుడే దానికి సమర్థుడు. భగవంతుని కరుణవల్ల మంచి మార్పులు జీవులందరికి కల్గును. భగవంతుని కరుణకొరకు అంబికా దర్బార్ బత్తి వెలిగించి భక్తికలిగి పూజించుట చాలా మంచిది. భగవంతునికి కాలక్రమపరిణామ సాంప్రదాయమంతయూ అంబికా దర్బార్ బత్తిలో గలదు. ఎక్కడ అంబికా దర్బార్ బత్తి వెలుగుచుంటుందో అక్కడ పవిత్ర చేకూడుచుంటుంది. భగవంతునికి భక్తునికి అనుబంధమైనది.

అంబికా దర్బార్ బత్తి మాత్రమే!



అంబికా దర్బార్ బత్తి తయారు చేయువారు:

అంబికా కెమికల్ ప్రోడక్ట్స్ (రిజిష్టర్డు) ఏలూరు

కళామంగళ

అంధ్రప్రదేశ్ సంస్కృతి ఔన్నత్యాన్ని తెలియజేయు కార్యక్రమము

ప్రతి మంగళవారం రవీంద్ర భారతిలో

ఈ కార్యక్రమంలో సంగీత, జానపద కళలు, నృత్యం, నాటకం, సాహిత్య / వగైరా / రంగాలకు సంబంధించి వుంటాయి.

1985 ఏప్రిల్ 16 మంగళవారం సా॥ 6 గం.కు

రవీంద్ర భారతిలో

సురభి కళాకారులచే "మాయాబజార్" నాటక ప్రదర్శన

అంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ, అంధ్రప్రదేశ్ నాటక అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో.

అందరికి ఆహ్వానం

DIPR No. 1010/AdI/C2/85

రు.40000 విలువచేసే బహుమతులు గెలవండి

NATIONAL SALES announce this Sales Promotion Plan to popularise their products.

1వ బహుమతి యుక్తి మోటారు సైకిలు లేదా రు. 13,000 నగదు

రెండవ బహుమతులు కలర్ టివి తిప్ రు. 9,000 నగదు చొప్పున్నది.

మూడవ బహుమతులుగా తగ్గింపు ధర రు.800/-కు మూడు స్పీడులుగల మిక్సర్-గ్రైండర్లు./

• తగ్గింపుధర రు. 325/-కు రెండు స్పీడులుగల మిక్సర్-గ్రైండర్లు. OR TAPE RECORDER

• తగ్గింపుధర రు.225/-కు రెండు బ్యాండ్‌ల ట్రాన్సిస్టర్లు. OR TWO-IN-ONE AT REDUCED RATE RS. 800/-

ఈ క్రింది మూడు కైపులలో మీకు పరిచయమైన 19 పదాలు అంకెలు. ఎలుమంది కూడిన మొత్తం పదాలైతుంది వచ్చే పదంగా ఉపయోగించాలి.

పర్సెంటు పరిహారు పరహారు పందొమ్మిది పరిహారు పరకాలు పర్సాలుడు పరమారు పర్దనిమిరి

మూడు పదులపరిపరి 1. అదే పదంగా మూడు పర్సెంటు పంది పరపై పరకు అంకెలు మూడు కైపులలో ఎటు కైపు నుంచి కూడిన కొలి పంటై ఎవరిని వచ్చే పదంగా ఉపయోగించవచ్చును పరి అంకెలు ఒకసారి మాత్రమే ఉపయోగించారి



మా మంత్రంతో, పిల్లలాగానే పైకి, కేవలం పోస్టు కార్డు పైన వంద్రిమ కేవలం పంపితే మాత్రం ప్రతి 15 రోజులకొక పథకం పంపబడుతుంది. ఎక్కువ మంది పథకం పథకాలకోసం కూడా ఒక్కటి పథకాన్ని పర్చాలి. ఆ పథకంలో అందిన 1వ్వ ఎత్తిన అదాయం ప్రతి నెల తగ్గింపు ధరలకు అమ్మివేయబడుతుంది ఆర్డారు. పథకంలో పోస్టు ద్వారా కలిపుకుంటారు. ఆర్డరు పెట్టడం ఉంచి పెట్టడం. అన్ని పథకాలు పర్చి కార్డుద్వారా పథకం లోపల ఉంటాయి.



NATIONAL SALES CORPORATION (TL)

POST BAG NO. 2, SAROJANI NAGAR N. DELHI-110023

1984-85 వ సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే



అత్యధికమైన ఆదాయం.

రు. 546 కోట్లు ఆర్జించింది. ఆ క్రిందటి సంవత్సరం ఇది రు. 476కోట్లు

అదేవిధంగా, అత

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ క్రోధనామ సం చైత్ర బ ఏకాదశి : సోమవారం

1985వ సం. ఏప్రిల్ 15 : సోమవారం : బ. ఏకాదశి : రా. 1-20, తదిష్ట : ప. 10-37 వర్జ్యం : సా 7-32 మొదలు 8.18 వరకు.

1985వ సం. ఏప్రిల్ 16 : మంగళవారం. బ. ద్వాదశి : రా. 3.23. శతభిష : ప 1.00 వర్జ్యం : రా. 8 08 మొదలు 9.55 వరకు.

ఒదులేగాని యొనరింపగా నరవరి
శ్రుతియమా తినమనంబు నకిగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

[మహాభారతము]

ప్రజా ప్రతినిధులకు వయో పరిమితి

ఎన్నికల విధానంలో ప్రయోజనకరము ప్రయోగాత్మకము అయిన సంస్కరణలను ప్రవేశపెట్టాలన్న మాట బాలాకాలంగా వినబడుతూన్నది. ఎన్నికల సమయంలో మనకు కలుగుకున్న అనుభవాల దృష్ట్యా ఈ సంస్కరణల స్వరూప స్వభావాలనుగూర్చి ఆలోచించటము జరుగుతూన్నది ఎన్నికల చట్టాలలో తీవ్రమయిన మార్పులు రావాలని ఎన్నికల కమీషను అధికారులు కొందరు బహిరంగ వేదికలపై ఉపన్యసించటము మనకు తెలిసినదే. అధికారాలు ఒకే దగ్గర కేంద్రీకృతం కాకుండా అందరికీ సమానావకాశాలు కల్పించటం ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకర లక్షణం.

కర్ణాటక రాష్ట్రంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో జనతాపార్టీ ఘోర పరాజయం చెందిన దృష్ట్యా అక్కడి ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే అర్థంతరంగా శాసనసభను రద్దుచేసి క్రొత్తగా ఎన్నికలు జరుపమని కోరాడు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా పుండినప్పటికీ కూడా గవర్నరు పాలన జరగాలన్నాడు ఇది రాజకీయ దృష్టితో చేపట్టిన వినాదం కావచ్చు కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఆరోగ్యకరమయిన సాంప్రదాయం మాత్రం కాదు: పైపెచ్చు ప్రమాదకరమైనది కూడా గవర్నరు కేంద్రప్రభుత్వ ప్రతినిధి. కేంద్రంలో అధికారాన్ని సాగిస్తున్న రాజకీయ పార్టీకి అనుకూలముగా యిక్కడి రాష్ట్రంలో అధికారంలోనున్న పార్టీని తుంగలో తొక్కి తమ అభిప్రాయంగా తెలుస్తున్నది ఆ పార్టీకూడా యిక్కడి ఎన్నికలలో పాల్గొన్నప్పుడు సహజంగా వారికి అనుకూలంగా వాతావరణం యేర్పడి గెలవగలయినా కొందరిలో లేకపోతేదు అటు కేంద్రంలోగాని, ఇటు రాష్ట్రంలోగాని ఎన్నికల సమయంలో ఏదో ఒక పార్టీ అధికారంలోయుండి ఎన్నికలు నిర్వహించబడుతుండటం అందరికీ అమోదయోగ్యమయిన పద్ధతిలో స్వేచ్ఛయిన వాతావరణములో ఎన్నికలు నిర్వహింపబడినవి అని అభిప్రాయ పడేవారు లేకపోలేదు ఈ కారణాలవలన అటు కేంద్రంలోగాని, ఇటు రాష్ట్రంలోగాని అధికారంలో యున్న పార్టీల మంత్రివర్గాలు రాజీనామా చేసి ఆనాటికి అయానపథలలో వున్న పార్టీల బలాబలాల దామాషా ప్రకారం వారి తరిపు మేధావులను ఎంపిక చేయటం, వారిలో నుండి దామాషా ప్రకారం అటు కేంద్రంలోగాని, ఇటు రాష్ట్రంలోగాని, అటు గవర్నరుగాని, ఇటు రాష్ట్రపతిగాని లాట్లద్వారా మంత్రివర్గాన్ని, దాని నాయకుడిని ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని నిర్వహించటానికి ఏర్పాటు చేయాలి. వారు నిష్పాక్షికంగా వ్యవహరించి ఎన్నికలు సజావుగా నిర్వహించబడి క్రొత్త ప్రభుత్వాలు యేర్పడేవరకు తమ కార్యకలాపాలను నిర్వహించి ఆ తర్వాత తిరిగిపోవటము జరగాలి ఆపద్ధర్మ ప్రభుత్వ ఏర్పాటైన కాలములో వారు రాజ్యాంగబద్ధమయిన కొన్ని నియమనిబంధనలకు మౌలిక సూత్రాలకు కట్టుబడి వ్యవహరించాలని దేశంలో అనుభవజ్ఞులు అయిన రాజకీయ నాయకులు మేధావుల అభిప్రాయంగా తెలుస్తున్నది అంతేకానీ ఎలాంటి ప్రభుత్వం లేకుండా కేవలం గవర్నరు పరిపాలనవలన క్రమంగా నిరంకుశాధికార వ్యవస్థలు మన ప్రజాస్వామ్యంలో ఏదో అవకాశాలు కూడా లేకపోలేదని అభిప్రాయపడేవారు కూడా లేకపోలేదు.

అమెరికా దేశంలో అధ్యక్షపదవికి ఒక వ్యక్తి రెండు పర్యాయాలకన్నా ఎక్కువసార్లు అంటే మూడవసారి ఎన్నికకావటానికి అక్కడి రాజ్యాంగం అనుమతించదు. ఇది వారి సంప్రదాయం మన దేశంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ అందరూ అడుగునను అభిమానిస్తు యున్నా రాష్ట్రపతి పదవికి మూడవసారి నామినేట్ కావటానికి వీలు కలుగలేదు. ఈ సంప్రదాయం వలన ఎక్కువ వ్యక్తి పాలనకు స్వస్తిచెప్పి క్రొత్తవారికి అవకాశం కలిగించినట్లవుతుంది

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమయిన మన భారతదేశంలో క్రొత్తరక్తానికి, క్రొత్త ఆలోచనకు పరిపాలనారంగంలో ప్రజ్ఞాపాటవానికు స్థానంకల్పిస్తూ యువతరాన్ని ప్రోత్సాహపరిచే దృష్టితో ఒకవ్యక్తి అటు పార్టి మెంటుకుగాని, ఇటు శాసనసభకుగాని రెండు దఫాలు పూర్తికాలపరిమితికన్నా ఎక్కువసార్లు ఎన్నికకాకుండేటట్లు చట్టరీత్యా నిషేధించటం అవసరం

ఈనాడు ప్రభుత్వోద్యోగులకు విధిస్తున్న వయోపరిమితిలాగే ప్రజాప్రతినిధులకు కూడా విధించాల్సిన్నది ప్రజాభిప్రాయంగా తెలుస్తున్నది దేశానికి సరియైన ఆలోచనాశక్తితో పరిపాలన అందించగల యువశక్తికి అవకాశ మివ్వటానికి ప్రజాప్రతినిధులుగా ఎన్నికయి విధిత పదవులు నిర్వహించటానికి 65 సంవత్సరాలు మించకుండా వయోపరిమితి విధించాలి.

క్యాబెన్లు, పేపులు వీడియోలు పిక్చర్ షోలు వగైరా ప్రచార సాధనాలలో అశ్లీల, అసభ్యకర కథయాలు లేకుండా ఎన్నికల కమీషన్ పరిశీలించి ఆమోదం తెలిపిన తర్వాతనే వాటిని ఉపయోగించవలసి ఉంటుంది

— వేపకొమ్మ గోపాలరావు

(గత సంచిక తరువాయి)

34 "నువ్వు చాలా చాకచక్యంగా మాట్లాడుతావు. అయ్యా క్షేమంగా ఉన్నారా?" అన్నాడు,

"అ క్షేమంగానే వున్నాడు."

అని మగించి వెలవు తీసుకుని అక్కడనుండి బయలుదేరాడు సుబుద్ధి. నేడుగా నాటకం 'కర్టెన్లు' తయారుచేసే వద్దకు చేరుకున్నాడు. నాటకాలకి కావలసిన తెరలు సీనులు తయారు చేయించడానికి సుబుద్ధి పంచి చిత్రకారులను రప్పించింది. వారిచే అవన్నీ వెంట పూర్తి చేయించాలని చెప్పాడు. దానికొరకు ప్రత్యేకంగా పూరివెలవల ఒక పాక వేయించి పని ప్రారంభించాడు:

సుబుద్ధి వెళ్ళేసరికి శేషపాన్పు సీను తయారు చేస్తున్నాడు చిత్రకారుడు. వాడు చేసే ఎస్టిమేటు చూసి, ప్రధాన చిత్రకారునితో,

"స్వామి యెల్లుండి కూచిపూడి నుండి దర్శకులు వస్తున్నారు. ఇక రిహార్సల్స్ మొదలు పెడదాం. అప్పటికి మనకు కావలసిన సీనులన్నీ పూర్తవ్వాలి. వైకుంఠ ఏకాదశి దగ్గరపడుతోంది" అన్నాడు.

"శేషపాన్పు పూర్తయితే. మీరిచ్చిన పని పూర్తయినట్లే. రేపు సాయంత్రానికి మా పని పూర్తవుతుంది. సీనరీలన్నీ మీకప్పజెప్పి. మీవద్ద వెలవు తీసుకుని మావూరు వెళ్తాము." అన్నాడు ప్రధాన చిత్రకారుడు.

సుబుద్ధి సంతోషించి,

"మీకివ్వవలసిన డబ్బుకూడా సిద్ధంగా వుంది. రేపు పని పూర్తిచేసి. నాకప్పగించి. మీడబ్బు మీరు తీసుకోండి. అయితే మీరుమాత్రం తప్పకుండా వైకుంఠ ఏకాదశికి రావాలి. నాటకం క్రొత్త పద్ధతిలో ప్రదర్శిస్తున్నాము. ఈ నాటకాన్ని చూసిన వారు మెచ్చుకోక తప్పదు. అవకాశం దొరివినుకుంటే మళ్ళీ మేము చేసేదాకా చూసే అవకాశం రాదు. ఇంత కష్టపడి నాటకాలు ప్రకారం సీన్లురూపంలో తక్కగా మలచాము. మానాటకానికి సహాయపడిన మిమ్మల్ని డబ్బుతో వెలకట్టలేము. అని అక్కడ్నుంచి నేరుగా యింటికి వెళ్ళిపోయాడు.

అప్పటికే ఒంటిగంటవుతోంది. తక్కగా భోజనం చేసి విశ్రాంతి తీసుకున్నాడు.

భానుమతికి తన పోర్షను అప్పజెప్పి. సోమశేఖరం నేరుగా ఇంటికు వచ్చాడు. దానుగాడు సోమశేఖరాన్ని చూసి,

"నాయనా సోమశేఖరం; మీనాన్నగారికి ఉత్తరం వ్రాశావా, నీ పంచ చెడ్డర్ని తెలియ జేశావా?" అన్నాడు.

"మొన్ననే కదండీ వ్రాశాను."

'ఏరిపిల్లి వాకమ్మా! యీరోజా నీకేదో ఉత్తరం వచ్చింది మీనాన్నదగ్గర్నుండి. ఏమనో తెలుసా;

'దానుగారూ; మీ ద్వారా హరికథ చెప్పుకుని యేదో మావాడిపొట్ట వాడు పోషించుకునే శక్తి సంపాదించుకుంటాడు అని ఆశించి పంపితే. యేమిటో; నామటుకు నాకు క్రొత్త పనులూ వుంది. వాడికేలా అనుమతిస్తారండి! మొత్తానికి మావాడు 'రెండుకి చెడ్డ రేవడిలా' అవుతాడేమోనండీ! ఇటు హరికథలు చెప్పటం రాక అటు నాటకాలు వేస్తూ దాంట్లోనూ రాణించలేక. యేమౌతాడోపని ఏదినిరి విధాలుగా నామనసు సతమతమౌతోంది నాటకాలు నాకనవసరం, మావాడికి హరికథలు చెప్పటం చాలా ముఖ్యం, మీరు వాకిచ్చిన మాటప్రకారం. మా వాడికి హరికథలు నేర్పి హరికథలు చెప్పగల తర్ఫీదు యిచ్చి మీఅంతటవాడ్ని చేస్తారని ఆశిస్తాను'

అని వ్రాసేదోయ్ ఈ విద్య నువ్వు హరికథ పుస్తకం ముట్టలేదు అది వీతప్పకాదనుకో! ఎదో నాటకం అని సుబుద్ధిగాడు పోర్షను యిచ్చాడుగా; అతికట్టుకు చదువుతూ వున్నావు అయినప్పిన అనాలుగు మాటలు పుస్తకాన్ని నోటికి వచ్చేదాక ఎన్నాళ్ళు చదువుతావు!" అని దానుగాడు మందలించాడు.

"చాలామటుకు చదివేసింది పోర్షను. నేను రోజూ భానుమతి యింటికి వెళ్ళి అమెకు అప్పజెప్పుతున్నాను"

"నారిపిల్లవా! నేను సుబుద్ధితో అనాటకం అయ్యేదాకా తిరిగుతున్నానుగాని, అదేవతిరా భానుమతి అంటున్నావు

అది కాదుండా నువ్వు ప్రతిరోజూ దానింటికి వెళ్ళి పాఠాలప్పజెప్పుతుంటే వన్నమాట; మూడు నెలలు కలిసి తిరిగితే వాడు వీరౌతాడు; వీడు వారౌతాడు. అలాగే యిప్పుడ్డు చెప్తున్నాంటే దాంట్లోకి నాకొంచెం ముంచేసేలాగున్నావు సోమశేఖరం; సుబుద్ధికి రాసి అప్పంగా చెప్పాను నీకు నాటకంలో యేపాత్రా ఇయ్యవద్దని;

'మావాడికి వీలో త్రిప్పుకోమన్నాను గానీ. వీడికి తీసుకెళ్ళి భానుమతి— భానుమతిగ అమెవతో దానింటికి అప్పజెప్పి. దానింటికి తిరిగేలా చేస్తావా!

అని కలలోనే అడుగుతా పోయినట్టుగా; ఇదిగో ఇప్పుడు చెప్పాను విను! నువ్వు నాఅనుమతి లేకుండా యెక్కడికి వెళ్ళకూడని చెప్పేను సక్కగా హరికథలు నేర్చుకుని పంపాలి మీనాన్నగారు వ్రాసింది నీకు అయ్యా హరికథలు నేర్చుకుని పంపాలి'

అయినా, నామతిమండా! సుబుద్ధి అడిగితేమాగ్రం. నువ్వు నాటకంలో వేషం వేయడానికి వీలెందుకనుమతించాలి! మీనాన్నగారు వ్రాసింది నీకు అయ్యా హరికథలు నేర్చుకో పంపాలనే! నాటకాలు వేయడానికి కాదుండా!'

అని వూరుకున్నాడు దానుగాడు.

అయిన వన్న విన్నీ విని హరికథ పుస్తకం పుచ్చుకుని చదువుతూగాడు సోమశేఖరం.

సాయంత్రం అయిదు గంటలయ్యింది సుబుద్ధి దగ్గరనుండి లేచి ముఖం కడుక్కుని, బట్టలు వేసుకుని, దానుగారింటికొచ్చాడు కోపంలో వున్నారేమో దానుగాడు. సుబుద్ధిని కొంచెకొంచె చూశాడు. ఏమీ మాట్లాడలేదు సుబుద్ధి నేరుగా గదిలో కెళ్ళి దానుగారి ప్రక్కన వున్న కుర్చీలో కూర్చున్నాడు.

అప్పటికి దానుగాడు మౌనంగా వున్నాడు అనటం సుబుద్ధి యింటికి వచ్చినప్పటి తెలియదు సోమశేఖరానికి. ఓ మూల హరికథ పుస్తకం చదువుకుంటూ కూర్చున్నాడు.

సుబుద్ధి. "దానుగారూ! మీరు రోజూలా కనిపించటం లేదు చాలా కోపంగా కనిపిస్తున్నారు యీవేళ నన్ను చూసిన వెంటనే మాట్లాడేవారు.

ఈ రోజు యిలా మౌనంగా వుండటానికి కారణం చెబితే సంతోషిస్తాను. మీమీద కోపమా! లేక యింకేదైనా చిరాకులో వున్నారా!" అని అడిగాడు.

అందుకు దానుగాడు.

'నాయనా. సుబుద్ధీ! నాకప్పుడు సోమశేఖరాన్ని నీవు నాటకంలో వేషం వేయడానికి అడిగినప్పుడు వొప్పుకున్నా. అలాగే అన్నాను. వీలోచే త్రిప్పుకో అనికూడా చెప్పానుగదా! దానికి భిన్నంగా దాన్ని వేరొక స్త్రీకి అప్పజెప్పి. ప్రతిరోజూ అమె యింటికి వెళ్ళి పచ్చేలా చేశావు నీకిది తగిన పనికాదు

వాడిప్పటి పనికిమాలినవాడై. పూర్తో తిరుగుతున్నాడు. వాళ్ళనాన్న పంచ్రశేఖరగాడు నావద్ద హరికథలైనా నేర్చుకుని దారికి వస్తాడని పంపాడు. దానికి భిన్నంగా హరికథలుమానుకొని. వారకాంతల యింట్లకు అప్పజెప్పడం సుతరామూ యిష్టంలేదు. సోమశేఖరం యేనాటకంలోనూ యేవేషం వేయకూడదు. నేనే వాడికి సంగీతం నేర్పి హరికథలు చెప్పడం నేర్పిస్తాను. నా తరిలా కథ దాటు. నాటకం అంటే యేదో అనుకున్నాను. నాటకాలు' ప్రథమ పోషాసం వారకాంతల వెంబడి తిరిగి యిచ్చిన పోర్షను చదివి అప్పజెప్పకుమా! సిగ్గుచేటు! ఈ విషయం పంచ్రశేఖరగారికి తెలుస్తే నావలనువుంటుందా! మనవెళ్ళు నాయనా వెళ్ళు! సోమశేఖరం చదువుకుంటున్నాడు అన్నాడు.

(ఇంకా వుంది)

డాక్టర్ కబుర్లు

తలనెప్పి - 3

(గత సంచిక తరువాయి)

మైగ్రెన్ తలనెప్పి గురించి గతవారం కొంతవరకు తెలియజేశాను. ఈ వారం మిగతా వివరాలను పరిశీలిద్దాం.

నెప్పి ఒక తంటలోను, కణతలోను, మూడుమీద ఎక్కువగా వుంటుంది. మెడ మీది కండరాలు బిగుసుకుపోవటం కూడా ఒక రోగలక్షణమే వికారం, వాంతులు విరేచనాలు, దృష్టిలోపాలు, రుక్తపు పోటు, హృదయ స్పందన అధికంకావటం. చుట్టుకు దనం తగ్గటం. ఎవరీ చేయకపోయినా అలసట, నెలతురుపు శబ్దం మొదలయిన వాటి వల్ల వికారం కోపం మొదలయిన వన్నీ మైగ్రెన్ రోగులలో కనబడే ఇతర లక్షణాలు.

అడుగుగా తలనెప్పి లేకుండానే మైగ్రెన్ వచ్చే అవకాశం ఉంది. కడుపు నెప్పి విరేచనాలు. వాంతులు, తలతిరగటం. శరీరంలోని వివిధ భాగాలు వాయటం. జాతినెప్పి మొదలయిన లక్షణాలు ఇటువంటి వారిలో అధికంగా కనబడతాయి. పిల్లలలో పైలక్షణాలు సహజం అని వివుల అభిప్రాయం

మైగ్రెన్ మానవజీవితంలో ఏ సమయంలోనైనా ప్రారంభం కావచ్చును. యౌవ్వనదశలో అధిక సంఖ్యాకులలో ఈ రోగం ప్రారంభమవుతుంది స్త్రీలలో ఋతుక్రమం ఆగిపోయే సమయాలలో ఈరోగం తగ్గుముఖం పడుతుంది. ఋతుక్రమం మొదలయ్యేదాకా భారం ముందునుంచి ఈ తలనెప్పి మొదలవుతుంది. రోజులోఏ సమయంలోనైనా ఈ నెప్పి ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నా. రాత్రిపుట యీ నెప్పిరావటం తద్వారా నిద్రపాడటం హెచ్చుమందిలో కనబడుతుంది.

మైగ్రెన్ తలనెప్పి మొదలవటానికి దోహదం చేసే కారణాలు

మానసిక కారణాలు:- ఏ విధమైన మానసిక దీకాకు లేకున్న వారికి కూడా ఈ రోగం వచ్చే అవకాశం ఉంది. మానసిక ఆందోళన. చేతకానితనం తమ చేసిన పనికి ఇందులు మెప్పు పొందాలను కోవటం. ఏదో సాధించాలనే తపన మొదలయిన అతిశయాలు గలవారికి ఈ రోగం ఎక్కువగా వస్తూ ఉంటుంది.

ఆహార పదార్థాలు

నెన్న, చాకలెట్ ఉమ్మ, ఆరంజ, బత్తాయి మొదలయిన పండ్లు. బ్రాకోలీ మొదలయిన వాటివల్ల తలనెప్పి వచ్చే అవకాశం ఉన్న వారికి మైగ్రెన్ విటాక్ మొదలవుతుంది.

కాఫీ, టీ, బాదాలెట్ మొదలయిన పానీయాలను అధికంగా తీసుకొనే వారికి ఈ నెప్పి రావటం అధికం.

ఉపవాసాలు చేసే వారికి విడ్డిలు ఏమయంలో ఆహారం తీసుకొనే వారికి ఈ నెప్పి రావటం జరుగుతుంది

హార్మోనుల ప్రభావం :

స్త్రీలలో ఈ నెప్పి అధికంగా రావటానికి హార్మోనుల హెచ్చు తగ్గులే అని నిపుణుల అభిప్రాయం. ఈ స్త్రీలలో క్రమణం ఋతు క్రమానికి ముందు తగ్గటమే ఆ సమయంలో నెప్పి అధికం అవటానికి కారణం అని ప్రస్తుత అభిప్రాయం. కుటుంబ నియంత్రణకు గాను మాత్రలు వాడే వారికి కొన్ని సందర్భాలలో ఈ నెప్పి అధికం అయ్యే అవకాశం ఉంటుంది.

ఇతర కారణాలు :

రక్తనాళాలను వ్యాకోచించ జేసే మందులు. మత్తు పదార్థాలు. అలసట నిద్రలేమి మొదలయినవి ఈ నెప్పి ప్రారంభం కావటానికి ఇతర కారణాలు

మెదడుమీది రక్తనాళాల సంకోచ వ్యాకోచాలే ఈ నెప్పికి కారణం అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు

కాని ఈ మార్పులెలా జరుగుతాయో ఇదమిత్థంగా ఇంతవరకు తెలియదు

అయితే ఈ మార్పులన్నీ వంశపారంపర్యంగా వస్తున్నవి అని నిపుణుల అభిప్రాయం.

డా॥ కె. వెంకటేశ్వరరావు

టెక్కలిలో వయొలిన్ విద్వాంసునికి సన్మానం

టెక్కలి, ఏప్రిల్ 14. ఇక్కడి కీ॥శ॥ రామాంజనేయ నిమ్మ యువమిత్ర శ్రీ బడేటి రామారావు ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవం కడుపైభవంగా జరిగింది ఈ ఉత్సవ సందర్భంగా శ్రీ రామాంజనేయ యువజన పారమార్థిక సమితి శ్రీ బడేటి రామారావు పైలెన్ వయొలిన్ విద్వాంసులు శ్రీ యస్ కోటేశ్వరరావును సూనాన వస్త్రాలతో సత్కరించగా టెక్కలి సాహిత్య సాంస్కృతిక సమాజాధ్యక్షులు శ్రీ ఆర్ పద్మనాభరావు పైలెన్ పండిట్ విద్వాంసులు శ్రీ కోటేశ్వరరావును సత్కరించారు. (క)

స్వాతంత్ర్యానికి పూర్వస్థితిలో మున్సిపల్ ఆరోగ్య సిబ్బంది

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు ఏప్రిల్ 14 : మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఉద్యోగుల స్థితిగతులు 1941కు పూర్వపు పరిస్థితులనే ఉన్నాయని ఆంధ్ర మున్సిపల్ పబ్లిక్ హెల్త్ మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె రాధాకృష్ణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు 1918 నుండి ప్రభుత్వంలో ఎలామార్చు పర్చిస్తున్నప్పటికీ హామీలు తప్ప అమలు చేయడంలేదని అన్నారు

కాంటరీ ఇన్స్పెక్టర్లకు 1972 నుండి రావలసిన పెండింగ్ పే స్కేలును అమలు పరచడం లేదని ఆయన పేర్కొంటూ దాదాపుగా అందరి ఉద్యోగులవలే పోవడం గూడా జరిగిందని వారికి కంగ వారికు పేస్కేలు సవరణ చేయకపోవడంలో వారి కుటుంబాలు దారి బ్రతుకులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు

హెల్త్ అసిస్టెంట్లకు యూనిఫైడ్ సర్వీసు నిబంధనలను అమలుపరిచి అనేక సంవత్సరాలుగా ప్రమోషన్లు లేక అస్తవ్యస్తంగా ఉన్న సర్వీసులనిబంధనలను క్రమబద్ధం చేయాలని ఆయన కోరారు.

జీతాలతోపాటు పెరుగుతున్న పట్టణ ప్రజల అవసరాల మేరకు సిబ్బందికి పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ ఆఫీసులలో ఎన్నుల రూపంలో కొన్ని చేసినుండి కోట్ల రూపాయలకు పెరిగినప్పటికీ కాంటరీ సిబ్బంది పరిస్థితులు మాత్రం పెంచక పోవడంతో పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని ఆయన తెలిపారు.

కోట సచ్చిదానంద భారతాలో "మహాభారత కథ" కథాగానం పండితులకు పామరులకు రసజ్ఞులకు ముగ్ధుల గొలిపింది ఆ సందర్భంలో ప్రేక్షకులు పెక్కు ప్రత్యేక బహుమతులను శ్రీ సచ్చిదానంద భారతాలకి వారి అమృతగానాన్ని విని అర్పించారు. శ్రీ బడేటి రామారావు పైలెన్ విద్వాంసులు శ్రీ యస్ కోటేశ్వరరావును సూనాన వస్త్రాలలో సత్కరించగా పెక్కురి సాహిత్య సాంస్కృతిక సమాజాధ్యక్షులు శ్రీ ఆర్ పద్మనాభరావు పైలెన్ పండిట్ విద్వాంసులు శ్రీ కోటేశ్వరరావును సత్కరించారు. (క)

నెలూరు జిలా తుఫాను బాధిత మత్స్యకారులకు 18 లక్షల సహాయం

వెంకటగిరి, ఏప్రిల్ 14 : నెల్లూరు జిల్లాలో గత సంవత్సరం నవంబరునెలలో సంభవించిన తుఫానులో నష్టపోయిన మత్స్యకారులకు నైలాన్ వలలు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం రు 18 లక్షల మేరకు సహాయం అందచేశారని యిందువలన 28 వేలమందిమత్స్యకారులకు ప్రయోజనం చేకూరగలదని తెలియవచ్చింది. (పి)

టీచర్ల నిరసన

విజయవాడ ఏప్రిల్ 14 : పటమట అమరావతి నగర్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొద్దిరోజులుగా పరాహారదీక్షలు జరుగుతున్నా దాని పట్ల ఉదాసీనంగా ఉన్నారని ఆరోపిస్తూ ఆదివారం టీచర్ల సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది

స్వాతంత్రోద్యమ యోధులు రావు మర్రి వారి గోపాలకృష్ణమూర్తి, ఎం. రాజు మోహనరావు ఎ వి రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

సేవింగ్స్ సర్టిఫికేట్ల కొనుగోలులో ఇబ్బంది

పనిలో సేవింగ్స్ సర్టిఫికేట్లు కొనుగోలులో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నదని. కాలిన ప్రతి సర్టిఫికేట్లు కలవటం లేదని. కనీసం రసీదు పత్రి కూడా లేదని ఈ సమస్యలను పరిష్కరించాలని సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ వి. రెడ్డి ఒక ప్రకటనలో కోరారు

లేఖలు

కార్యక్రమాలు

అయ్యా 30-3-85 నాడు హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం వారు ప్రసారం చేసిన "భక్తరామదాసు" చిత్రంలో తమ ఇష్టం వచ్చినట్లు మార్పులు చేర్పులు చేశారు అసలికి హైదరాబాద్ కేంద్రం పనిచేసే అన్ని కార్యక్రమాలు ఇలాగే ఉంటున్నాయి. ప్రైలాగులు సరిగా చెప్పడం రాదు ముఖ కవళికలు అసలే చూపలేదు తెలుగు కార్యక్రమ వేళలు 17 కి తగ్గించినందుకు చాలా సంతోషం మన తెలుగు కార్యక్రమాలు అన్నీ రద్దు చేసి బొంబాయి/ఢిల్లీ కార్యక్రమాలు చూపిస్తే ఎంతో బాగుంటుంది. అవే చాలా బాగుంటాయి. కనీసం ఆ కార్యక్రమాలు చూసి అయినా మన కార్యక్రమాలు మీద శ్రద్ధ తీసుకోకపోవడం చాలా శోచనీయం వార్తలు ఎట్టిపట్టి చదువుతున్నాడు. మంచి కార్టూన్ చిత్రాలు. ప్రముఖులకు ఇంటర్వ్యూలు. యువకులు విద్యార్థులు మొదలైన వారితో "క్విడ్"లు పిల్లల విజ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలు మొదలైన మంచి మంచి కార్యక్రమాలు సమర్పిస్తే బాగుంటుంది.

యం. చంద్రశేఖరి 82 ఎస్.ఆర్.టి. మునిసిపల్ కాలనీ, మలక్ పేట, హైదరాబాద్-36

మీటరులని మార్చాలి

అయ్యా పెట్రోల్ ధర పెరిగిన కారణంగా యివుడు అనుకలలో వున్న ఆటో మీటర్లు రేటును పూర్తిగా తొలగించి, క్రొత్త పద్ధతి అంటే ఆటోలలో కిలోమీటరును చూపించే పరికరము అమర్చాలని. కిలోమీటరుకు ఒక నిర్ణీతరేటును అమలుచేసిన ప్రయాణీకులు ప్రయాణీకులకు యిబ్బందిఉండదు ప్రయాణీకులనుంచి అదనంగా 60 పైసలకు మించి 2.00 ల వరకు వసూలుచేసి అనేక యిబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వము వెంటనే తక్షణ చర్యలు గైకొనాలని మీటర్లను మార్చివేయాలని మనవి చేస్తున్నాను.

కె అంజిరెడ్డి కన్వీనర్ రాజీవ్ సేన (కాంగ్రెసు - ఐ) 6-4-81/బి. రామగిరి - నల్లగొండ - 2

24 కిలోవటం ఎలాగ ?

అయ్యా. విజయవాడకి వచ్చినప్పుడు ఒకచింత గమనించాను - పేపరిమితి 24 కి మీ. అన్నబోర్డులు ప్రదర్శన కాదు స్కూటరు వగయిరాల వాహనాల స్పీడో మీటరులు 20 25 కి మీ వేగాలు చూపగలవుకాని 24 ఎలాగ చూపిస్తాయి? 15 మైళ్లు సుమారుగా 24 కిలోమీటరులు అవుతాయి. ఇంతసూక్ష్మంగా లెక్కవేసేటరులు 25 కి. మీ పరిమితి పెట్టవచ్చుగదా ?

గంటి రామలింగం, 126 బజార్ రోడ్ మదరాసు-600001.

నిర్లక్ష్యం

అయ్యా నేను 1984 మార్చిలో పదవ తరగతి ఎగ్జిక్యూటివ్ నెంబరుతో వ్రాసితిని కాని నా పరిశ్రమను గుర్తించకుండా నిర్లక్ష్యం చేసారు. బోర్డువారి ఎన్నికలు చేపట్టను పట్టించుకొను లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా బంగారం లాంటి నా విద్యార్థి జీవితం పాడయింది. నేను మానసికంగా క్రుంగిపోతున్నాను. విద్య పరంగా నాకు కలిగిన నష్టానికి. బోర్డు వారే బాధ్యత వహించవలసి ఉంటుంది. ఈ విషయం ప్రచురించి. రెక్కలు విప్పుకొంటున్న నా మేధను దెబ్బకొట్టిన అధికారుల మూతుకుపోయిన కళ్ళు తెరిపించి నాకు నైతిక సహాయం చేస్తారని ఆశిస్తున్నాను

ఎండిరి రామచంద్రరావు శ్రీనివాస్ కుమారుడు. బండారులంక-533221.

సైగల్

అయ్యా మధుర గాయకుడు స్వర్గీయ శ్రీ కె ఎల్ సైగల్ జన్మదినము పండగరోజు ఢిల్లీ దూరదర్శన్ వారు ఈనెల 4-4 1985 స్వర్గీయ సైగల్ నటించి పాడిన "మైఖిస్టర్" హిందీ సినిమా ప్రసారం చేశారు. చాలాకాలం తర్వాత సైగల్ అభిమానుల కోరిక నెరవేరునూ ఢిల్లీ దూరదర్శన్ వారు సైగల్ సినిమాను ప్రసారంచేసినందుకు వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. తన మధుర గానాలతో అలరించిన సైగల్ ప్రతిరోజు ఉదయాలలో శ్రీ సైగల్‌ను పరోక్షంగా మనముందు జ్ఞాపకం చేసుకోవాలి. కనీసం నెలకొక సైగల్ సినిమా నైనా టి.వి.లో ప్రసారం చేయవచ్చిందిగా ఢిల్లీ దూరదర్శన్ వారికి విన్నవించుకుంటున్నాము

అబుల్ రిజాక్. పేక్. నూర్జహాన్ బేగం పేక్. లాల్. అంధ్రి శ్రీ అజిజర్ హాక్. కంతంరాజు కొండూరు. పిన్ 621 330.

పునరాలోచన అవసరం

అయ్యా ప్రజా సౌకర్యమునకు అనుగుణంగా ఎర్పరిచిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థవారు తిరిగి బస్సు ఛార్జీలను ఇంకా పెంచాలని ప్రతిపాదించడం ఇప్పటికే జీవన వ్యయ భారంతో ఎన్నో యిబ్బందులు పాలవుతున్న సామాన్య మధ్య తరగతి పేద ప్రజలకు "గోడచుట్టుపై రోకటి పోటు"గా అవుతుంది. ప్రభుత్వం దార్జీలను పెంచే విషయం పునరాలోచించడం అవసరం.

— పిల్లుల శివానందం. అన్నెట్టు పేపర్. (పశ్చిమగో॥) 534 197.

క్రొత్త పరపడి

అయ్యా ఇటీవల ఆంధ్రపత్రికలో "సినిమా కబుర్లు" తెలుగు పత్రిక సృష్టికర్తల పాఠకుల కొరకు సమస్త హాస్యం పదార్థాలు చేయుకులతో రంగరించిన వార్త వ్యాఖ్యానము క్రొత్త పరపడి దిద్ది నందుకు అభినందించుచున్నాను.

ఎ.వి.ఆర్. నిడదవోలు ఎలూరు వచ్చిన గోదావరి జిల్లా.

జి కోటిందర రామస్వామి కల్చరల్ అసోసియేషన్ కాకినాడ త్రి వారు రాష్ట్ర స్థాయిలో జరిపిన నాటిక పోటీలలో విద్యుత్ కళాభారతి (అనంతపురం) ప్రదర్శించిన 'నాగులు' అనే కోన నా

చలపతి-గణపతి — కళాభి



అటవీ భూముల పంపకంపై పశ్చిమగోదావరిలో ఆరోపణ

ఏలూరు ఏప్రిల్ 14 : 1410 ఎకరాల అటవీ భూమిపంపిణీపై చింతలపూడి సమితి అధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ శాసన సభ్యుడు శ్రీ కె. విద్యాధరరావు తెచ్చిన అరోపణల క్షుణ్ణంగా పర్యాప్తు చేస్తామని జిల్లా కలెక్టరు శ్రీ పి. అగర్వాల్ జిల్లా పరిషత్ సమావేశంలో చెప్పారు. సభ్యుల ప్రశ్నలకు ఇకముందు సమావేశాలలో సమాధానాలు చెపుతామన్నారు.

సమగ్రమైన వివరాలతో సమాచారం అందచేయవలసిందిగా కలెక్టరు అధికారులకు సలహా ఇచ్చారు.

ప్రగతిపథం. 20 సూత్రాల కార్యక్రమం అమలుపై సమీక్ష సరళను సభ్యులకు అందచేస్తామన్నారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికార్లు సమాధానం చెప్పాలా లేదా అనే వివాదం ఒక దశలో వచ్చింది.

దీనిని హక్కుల తీర్మానంగా శాసన సభలో ప్రస్తావిస్తానని ఒక దశలో శాసన సభ్యుడు శ్రీ గారపాటి సాంబశివరావు బెదిరించారు. పెక్కుమంది సభ్యులు ఆయనను బలపరచారు.

సరయిన సమాధానాలు చెప్పకపోతే అధికారులకు ప్రజా ప్రతినిధుల సహకారం లభించదని శ్రీ డి. శివరామరాజు ఎం, ఎల్ సి అన్నారు.

పరిషత్ అధ్యక్షులు శ్రీ మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి సమావేశానికి అధ్యక్షత వహించారు.

దర్శాదాయ శాఖమంత్రి శ్రీ ఎన్. యతిరాజారావు సమావేశానికి హాజరయ్యారు చింతలపూడిలో సబ్ స్టేషను ప్రారంభించి నట్లు విద్యుత్ శాఖవారు చెప్పారని అది తప్పు అని దానిపై విచారణ చేయాలని కలెక్టరును శాసనసభ్యుడు శ్రీ కె. విద్యాధరరావు, కోరారు.

గ్రామస్థులపై బరువు భారం మోపకుండా ప్రాథమిక పాఠశాలను అప్పర్ ప్రయిమరీ స్కూళ్ళుగా అప్ గ్రేడ్ చేయాలని శాసనసభ్యురాలు శ్రీమతి సి. మణెమ్మ కోరారు.

శ్రీయుతులు వి. వి. అర్, పార్థసారథి ఎం.ఎల్.సి., జి. కోటయ్య. వెంకట్రావు టి, ముసలయ్య యం. యల్, సి. ఎ. వి. సత్యనారాయణ యం. యల్. ఎ. ఎస్, కె. రామచంద్రరాజు యం, యల్. ఎ. ప్రసంగించారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలుకు జిల్లా పాలనా యంత్రాంగంతో సహకరించవలసిందిగా శ్రీ రవీంద్రనాథ్ చౌదరి సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ప్రతి పథకం ప్రజా ప్రతినిధులతో సంహాల ఏర్పాటు చేస్తామని కలెక్టరు చెప్పారు.

పోడూరుకు శ్రీల ఉమ్మడి మరుగుదొడ్ల నిమిత్తం రు 8 లక్షలు మంజూరు చేశారు.

వివిధ ప్రాంతాలలో శ్రీల మరుగుదొడ్ల నిమిత్తం గడులు మంజూరు చేశారు.

గ్రామీణ ప్రాంతాల రోడ్ల మరమత్తుకు 16.60 లక్షల రూపాయలు మంజూరు చేశారు

భీమడోలు సమితి ప్రాంతంలో అయిదు గ్రామీణ రోడ్ల నిర్మాణానికి పథకాలు చేబూనారు

ప్రగ సమితిలోను ఒక హైస్కూలు ఒక రింగులబోటి, వి యువ్వడానికి మంజూరు చేశారు. (వి)

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

105వ సర్గ

జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమోనమః
నమోనమ స్సహస్రాంశో ఆదిత్యాయ నమోనమః 17

జయశీలుడు. జయమును శుభమును ఇచ్చేవాడు అశుభపర్వని వన్నె గుర్రాలవాడు. వేయి వెలుగులవాడున్నూ అయిన అదిత్యునకు నమస్కారం

నమ ఉగ్రాయ వీరాయ సారంగాయ నమోనమః
నమః పద్మ ప్రబోధాయ మార్తండాయ నమోనమః 18

ఉపాసింపవివారికి లయంకరుడు. ప్రాణుల నిత్యక్రియలను జరిపించేవాడు, అతి వేగముగా ఆకసాన పయనించేవాడు, పద్మములను మేల్కొల్పేవాడు, విశ్వమంతా ప్రళయకాలమందు చైతన్యశూన్యమై పడిఉండగా అందుండి తేజోరూపాన ఉదయించిన వాడున్నూ అయిన అదిత్యదేవా! నీకు నమోవాకం.

బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్య వర్చసే
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయవపుషేనమః 19

సృష్టికీ సంహారానికీ స్థితికీ కారకులైన విరించి హరహరులకు ఈశ్వరుడు. అదిత్యరూపమైన తేజస్సు కలవాడు. నిత్యతేజస్వి కాలానుసారంగ సర్వసంహర్త. ఆ సమయములో రుద్ర శరీరుడు అయిన అదిత్యునకు నమస్కారం.

తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నాయ మితాత్మనే
కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయేనమః 20

లోపలి చీకటిని వెలుపలి చీకటి పారను మటుమాయం చేసేవాడు. అశ్రితుల శత్రువులను సంహరించేవాడు. హద్దులేని అర్థస్థితి కలవాడు. చేసిన మేలును మరిచే వీరులను నశింపచేసేవాడు. సర్వదేవ స్వరూపుడు, నక్షత్ర తారాగ్రహరాజు అయిన ఆదిత్యదేవా! నమస్కారం.

(సశేషం)

దినఫలం

15.4.1985 సోమవారం శక. సం 1907 - చైత్రం - 25

* మేషం : చేసే వ్యాపారంలో ఒకేదురుకులు ఉండకపోవు. అంతమాత్రాన విడుచ్చాహం అనవసరం. ముందుముందు అభివృద్ధినందగల సన్నివేశాలుంటాయి. గమనించండి.
* వృషభం : వృత్తియందు పెంపు, నూతనోత్సాహం, నూతనోద్యోగావకాశం, పదుల వ్యవహారాలు సర్దిపెట్టే అవకాశం. ప్రభుత్వమూలంగా కొన్ని చిక్కులు నివారణ కాగలవనే వార్త వింటారు
* మిథునం : మామూలుగా మీరు చేసే వ్యాపారంలో చిక్కులు రాగలవు. సాటివారి పోటీ అన్ని రంగాలలో ఎదుర్కోవలసిన అగత్యం ఏర్పడుతుంది. కొందరకు హటాత్తుగా ఆరోగ్య భంగం.
* కర్కాటకం : అన్నివిధాలా అనుకూలమైన సమయం. ధనలబ్ధికి, చేసేపనియందలి వృద్ధికి మేలైనదినం. కొందరకు ప్రయాణంవలన అప్పనిస్థితి ఏర్పడుతుంది.
* సింహం : బాలమందికి గ్రామాంతర ప్రయాణాలుండగలవు. ఆరోగ్యలోపం కొందరకు ఏర్పడటం కూడా చెప్పదగిన అంశం. వ్యవహారరీత్యా మేలే గమనించండి.
* కన్య : దూర బంధువులుగాని, పరిచయం గలవారుగాని యింటికి రాగలరు. అప్రయత్నంగా ధనంఅందుకోగలరు. స్థిరాస్తి అభివృద్ధిచేసే యత్నాలు చేయగలరు. కళాకారులకు సుభవం గలవారికి పెంపుల సమయం.
* తుల : ధనవంతులు లేక పెద్దల అభిమానం చూరగొనగలరు. ప్రజా సంబంధమైన కార్యాలలో మీకు చొరవ లభ్యం కానున్నది. అదాయం కూడా లేకపోలేదు.
* వృశ్చికం : ఉద్యోగ వృత్తులందు పెంపు కనిపించటమేకాక ఎంతోకాలంగా రావలసి రాని ద్రవ్యం హటాత్తుగా అందటం. అవసరాలు తీరటం సంభవిస్తుంది.
* ధనుస్సు : నటనయందుగాని, గానమందుగాని ప్రావీణ్యతగలవారికి యోగ్యమైన అవకాశాలు లభ్యం కాగలవు. ధనవసతి కూడా ఏర్పడనున్న దినం
* మకరం : ఉత్తమ ఫలదాయకదినం. స్థిర చరాస్తులు క్రమాభివృద్ధి నొందుతాయి. అందుకు తగిన అభ్యర్థనలు 'ఇవి' గ్రహం రేకెత్తించనున్నాడు. ఇతర కార్యానుకూలతకు అవకాశంగల దినమే
* కుంభం : ఒకానొక విషయంలో మీరే కొంత తగిపోవలసివస్తుంది. నష్టమైనా ఎలాగో సర్దుకోవాలి. ప్రయాణం తప్పనిసరిగా చేయవలసిన సన్నివేశం కొందరకున్నది
* మీనం : ఆశకు హద్దు ఏర్పరచుకోండి. వ్యాపారరీత్యా జాగ్రత్త, వద్దండి. అధిక ధనాన్ని వెచ్చించటం సమంజసం గాదు. స్థిరాస్తి వృద్ధికై చేసే యత్నాలు ప్రారంభం కానున్నవి గ్రహించండి.

— విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి

సంక్షేమ పథకాలను సక్రమ పంథాకు తెచ్చేందుకు కృష్ణాజిల్లాలో విస్తృత చర్యలు

జిల్లాలలో పేదల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అధికారి యంత్రాంగానికి ఒక ఎత్తు కాగా. అవి సక్రమంగా అమలు జరుగుతున్నయో లేదో ఎప్పటికప్పుడు పరిశీలించ చెప్తూ. లోపాలను సవరించడం. దెబ్బతిన్న వాటిని మెరుగు పర్చడం. తిరిగి అటువంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్త పడటం, చేపట్టిన పథకాల వలన ఆశించిన ఫలితాలు చేరాల్సిన వారికి చేరేట్లచూడటం మరొక ప్రధానమైన సమస్య.

ప్రధానమంత్రి, లేదా ముఖ్యమంత్రి లేదా మరొక మంత్రి వచ్చిన సందర్భాల్లో హడావిడిగా ఖర్చులు ఇతర సంస్థల అసరాతో అప్పటికప్పుడు పట్టాలు. రుణాలు లేదా వస్తువులు పెద్ద ఎత్తున పంపిణీ చేస్తూండటం పరిపాటిగా కన్పిస్తుంది. కొన్ని వాస్తవరూపం ధరిస్తాయి. మరి కొన్ని కాగితాల మీదే వుండిపోతూండటం మరో ప్రముఖుడెవరో వచ్చినప్పుడు మళ్ళీ హడావిడి పడ్తూండటం కూడా జరుగుతూ వుంటుంది.

ఐదారు సంవత్సరాలుగా కృష్ణాజిల్లాలో చేపట్టబడిన అనేక సంక్షేమ పథకాలను పరిశీలించి చూస్తే కొన్ని మంచి ఫలితాలు ఇచ్చినవీ వున్నాయి. కొన్ని దెబ్బతినిపోయి పని కూడా వున్నాయి. కొత్త పథకాలను చేపట్టడంలో పాటు దెబ్బతిన్నవాటిని పునరుద్ధరించడం. లోగడ చేపట్టబడినవి సక్రమంగా కొనసాగేట్లు చూడటం అనే బహుత్తర కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా అధికార యంత్రాంగం చేపట్టింది. ఉన్న వాటిని సక్రమంగా తీర్చి దిద్దటానికి మిందిన సంక్షేమం మరేదీ వుండలేదుకదా అని జిల్లా కలెక్టరు శ్రీ ఆర్.పి. అగర్వాల్ ఒక ఇంటర్వ్యూలో ఇటీవల వ్యాఖ్యానించి వుండటం ఇక్కడ గమనార్హం.

84-85 సంవత్సరంలో మొదటి 11 మాసాల పని తీరునిబట్టి ప్రగతి పథం, జరిగిపోతుందని అయిన ఇటీవల తెలియజేసారు. మిగులు భూమి పంపిణీలో వెనుకబడినతనం ఈ దెబ్బతో తొలగిపోయి నట్లే! ఎంతో వివాదాస్పదంగావున్న బందరు హీట్ సెట్టింగ్ ప్లాంట్ పునరుద్ధరణకు కూడా అయిన చర్యలు తీసుకొంటున్నారు.

ప్రభుత్వ నిర్మాణాలు, పేదల గృహ నిర్మాణం నుంటి వాటికి అవసరమయ్యే మెటల్ కోసం ఇంతవరకు ప్రయివేటు మార్కెట్ పైనే ఆధార పడుతూ వుండగా, జిల్లా అధికార్లు "కృషి" సంస అధ్వర్యాన 70 మంది పడ్డెం క్వారీ కార్మికులతో ఒక సహకార సంఘాన్ని ఏర్పాటుచేసి ఇబ్రహీంపట్నం వద్ద ఒక క్రషర్ ప్రారంభింపచేశారు. దీనివలన మెటల్ చౌకగా లభించేందుకు వీలు పడుతోంది. ఇతర జిల్లాల్లో ఎక్కడా ఇటువంటి పథకం చేపట్టబడలేదు జిల్లాలో ఇటువంటి క్రషర్‌లు మరి కొన్ని ఏర్పాటు చేస్తే అటు ప్రభుత్వ పరంగా జరిగే నిర్మాణాలకేగాక. ఇటు ప్రైవేటు భవనాల నిర్మాణాలకు కూడ చౌకగా మెటల్ అందేందుకు వీలు పడుతుంది. కృషి. డి.ఆర్.డి.ఎ. సంస్థలు, స్టేట్ బ్యాంకు సహకారంతో దాదాపు రు. 5 లక్షల వ్యయంతో ఇబ్రహీంపట్నం క్రషర్ ఏర్పాటు చేయబడింది.

ఇతర జిల్లాలతో పోలిస్తే ఇక్కడ ఇటుక రంగ విపరీతంగా వుంటోంది. పేదల పక్కా గృహ నిర్మాణానికి ఇటుక ధర పెద్ద సమస్యగా పరిణమించగా ఈ సమస్య పరిష్కరించడానికి కంచికచర్ల తాలూకా అత్కూరు గ్రామం వద్ద కృష్ణానది వడ్డున పెద్ద ఇటుకల తయారీ సముదాయాన్ని జిల్లా అధికార్లు ఏర్పాటు చేసారు ఒక్కొక్కటి రు 12 వేలు వ్యయంతో 38 ఇటుకల బట్టీలు ఇక్కడ ఏర్పాటు అయ్యాయి. ఇదివరకు వెనుకబడిన కులాలు వారు కాగా తక్కిన 36 మంది హరిజనులు, జన. గిరిజన. ఆర్థికంగా వెనుకబడిన గ్రామ్యయేజ్లు 20 మంది ఇక్కడ 9మాసాల శిక్షణ పొందుతున్నారు. మేనేజ్‌మెంట్ శిక్షణ కూడా ఇచ్చేందుకు ఈ కేంద్రాన్ని విస్తృత పరుస్తున్నారు.



ఇబ్రహీంపట్నం వద్ద "కృషి" సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటైన స్టోన్ క్రషర్

అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కొండపల్లి బొమ్మల తయారీని ప్రోత్సహించేందుకు చేతి వృత్తుల వారి సొసైటీని పటిష్టంగా పని చేయించేందుకు చర్యలు తీసుకొనబడుతున్నాయి. బొమ్మలు తయారు చేసేందుకు వాడే మెత్తటి కొయ్య కోసం మొక్కలను కొండపల్లి ప్రాంతంలో నరికి వేయడమే జరుగుతోంది, కాని వాటి పెంపకాన్ని గూర్చి పట్టించుకొన్నవారు లేరు. ఇప్పుడు ఆ మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా అధికార్లు నిర్ణయించుకొన్నారు.

(ఇంకా ఉంది)

(ఆంధ్రపత్రిక ప్రతినిధి- విజయవాడ)



పెడన సమీపానగల తొటమూల గ్రామంలో పునరుద్ధరింపబడిన కలంకారీ కేంద్రం

ఇరవై అంశాల పథకాల అమలులో రాష్ట్రంలో కృష్ణాజిల్లా అగ్రస్థానం వహించింది

20 అంశాల కార్యక్రమంలో ఒక్క మిగులు భూముల పంపిణీలో మాత్రం కృష్ణాజిల్లా వెనుకబడగా తక్కిన అన్ని అంశాలలోను ఉత్తమ ఫలితాలు సాధించింది.

ఎన్నో దశాబ్దాలుగా అపరిష్కృతంగా వున్న దళ్లపల్లి మిగులు భూములు పంపిణీ కార్యక్రమం శ్రీ అగర్వాల్ హయాంలో చేపట్టడం ఒక ప్రముఖ సంఘటనగా చెప్పవచ్చు. 600 ఎకరాలు 2400 మంది నిరుపేదలకు పంచిపెట్టబడింది తక్కిన 1600 ఎకరాల భూమి పంపిణీ త్వరలోనే పీఠికి కృషి సంస్థ రు. 2400 మార్జిను మనీగా ఇవ్వగా, డి ఆర్ డి ఎ సబ్సిడీగా రు 3 వేలు చొప్పునఇవ్వాడు రు 6600లు బ్యాంకులు రుణంగా సమకూర్చాయి ఒక్కొక్క దాంట్లో నెలకు 50 వేల ఇటుకలు తయారు చేయడానికి వీలు కలుగుతోంది వెయ్యి రు. 260లు చొప్పున గృహ నిర్మాణ సంస్థకు ఇటుకలు సరఫరా చేయబడుతున్నాయి. వీటి సంఖ్య పెరిగితే ప్రైవేటు గృహ నిర్మాణాలకి కూడా చౌకగా ఇటుకలు అందే వీలుంటుంది.

కృషి ఆధ్వర్యంలో విజయవాడలో రు. 2.20 లక్షల వ్యయంతో కంప్యూటర్ శిక్షణా కేంద్రం ఏర్పాటు అయింది హరిజనులకు శిక్షణ యివ్వడానికి నిరంతరమయిన కృషి జరుగుతోంది. తగిన అనంతరం సంపాదించడానికి రైల్వేబట్టు రాష్ట్రంలో జరిగే వివిధ పోటీలలో పాల్గొంటున్నారు. ఇతర రాష్ట్రాలతో సమానమయిన ప్రమాణాలను సాధించడం కోసం. ఈ జట్లను ఇతర రాష్ట్రాలకుకూడా పంపించడం జరుగుతోంది

1969-70 లో భారత్-సింహళం జట్ల మధ్య ఢాకా- ఫెంచి జట్లమధ్య జరిగిన వాలీబాల్ పోటీలలో ద. మ. రైల్వేకి చెందిన అబదుల్లా. హుస్సేయిన్, ఎ రమణారావు పాల్గొన్నారు ఈ రైల్వేకు చెందిన శ్రీ దతీరామ్ భారత జట్టు మేనేజరుగా మొదటిసారిగా వ్యవహరించి యశస్సు నార్జించాడు 1970 లో భారత్-ఫ్రాన్స్ మధ్య హైదరాబాద్ లో జరిగిన వాలీబాల్ పెట్టలో ద. మ రైల్వేకి చెందిన జి.పి. బలరామ్ రివరీగ పని చేశారు



కంచికచర్ల తాలూకా గనిఅత్కూరు గ్రామంలో ఏర్పాటైన ఇటుక బట్టీల సముదాయం

క్రీడారంగంలో ద. మ. రైల్వే ముందంజ

దక్షిణ మధ్య రైల్వే 1966 అక్టోబర్‌లో ఏర్పాటయింది. ఇందులో అధికభాగం ఇది వరకటి గుంటూరు రైల్వే అని చెప్పవచ్చు. దక్షిణ మధ్య రైల్వే ఆవతికాలంలోనే క్రీడారంగంలో ముందుకు చొచ్చుకొనిపోయి అఖిలభారత రైల్వే క్రీడా వ్యవస్థలో ప్రముఖస్థానాన్ని ఆక్రమించింది.

పలు అంతర్ రైల్వే ఆటల పోటీలలో దక్షిణమధ్యరైల్వే క్రీడాకారులు చురుకుగా పాల్గొంటున్నారు.

బాక్సింగ్. వాలీబాల్. బిలియర్డ్స్. సైక్లింగ్, బాల్ బ్యాడ్మింటన్. అథెలిటిక్స్ లలో ద. మ రైల్వే ఆటగాండ్లు ప్రతిభ చూపుతున్నారు

బాస్కెట్‌బాల్ ఫుట్‌బాల్. హాకీ. కబడీ. క్రికెట్ వంటి ఆటలలో స్థానిక పోటీలలో ద. మ. రైల్వే ఆటగాండ్రు ప్రమాణాలతో కూడిన ప్రతిభను ప్రదర్శిస్తున్నప్పటికీ. అంతర్ రైల్వే స్థాయిలో వారు ఇంకా సముచితమయిన స్థాయిని చేరుకోలేదు. ఇందుకు కారణం దక్షిణ మధ్య రైల్వే ప్రాంతాలకు కన్నా దేశంలో యితర ప్రాంతాలలో ఈ ఆటల ప్రమాణాలు ఎక్కువగావుండడమేకావచ్చు. ఇటీవలనే ద. మ. రైల్వే క్రికెట్ జట్టు అంతర్ రైల్వే పోటీలలో ఫైనల్స్‌వరకూ చేరుకున్నది ఫైనల్స్‌లో పశ్చిమ రైల్వే జట్టు చేతిలో ద. మ. రైల్వే జట్టు వోడిపోయింది.

ద. మ రైల్వే నిర్వహించిన ఆటలలో ప్రతిభను చూపించినవారిని ఎంపిక చేసి. వారికి శిక్షణ యివ్వడానికి నిరంతరమయిన కృషి జరుగుతోంది. తగిన అనంతరం సంపాదించడానికి రైల్వేజట్టు రాష్ట్రంలో జరిగే వివిధ పోటీలలో పాల్గొంటున్నారు. ఇతర రాష్ట్రాలతో సమానమయిన ప్రమాణాలను సాధించడం కోసం. ఈ జట్లను ఇతర రాష్ట్రాలకుకూడా పంపించడం జరుగుతోంది



ద. మ రైల్వే ఆటగాండ్రు పాల్గొన్న హార్డిల్స్ పందెం దృశ్యం.

చేశారు

1945 లో పెహరాన్‌లో జరిగిన ఆసియా క్రీడోత్సవాలలో ద మ రైల్వేకి చెందిన క్యామసుందర్‌రావు (అర్జున అవార్డు గ్రహీత)యులాంచర్స్ ఖాన్ పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రముఖ ఆటగాడయిన ఎల్.ఎ. ఇక్బర్‌కు 1975లో అర్జున్ అవార్డు లభించింది.

ఔజల్ పెన్సిల్‌లో నిష్ణాతురాలయిన సుమారు సైలజాపాలోథే ద. మ. రైల్వే ఉద్యోగిని. ఆమెకు 1976లో అర్జున్ అవార్డు లభించింది.

1978 79 సంవత్సరానికి భారతీయ రైల్వే ఉత్తమసమగ్ర క్రీడాకారిణి అవార్డు కూడా ఆమెకు లభించింది. 110 మీటర్ల హార్డిల్స్‌లో నిష్ణాతురాలయిన ఎస్.ఎ.నాయుడు యిప్పటికీ అప్రతిహతంగానే వున్నారు.

1981 టోక్యో పోటీలలోను. 1982 కువాయిట్ పోటీలలోను ఆయన పాల్గొన్నారు. నాయుడుకు మార్షల్ టిటో స్వర్ణ పతకం లభించింది

మరిద్యాలో షియర్‌సింగ్, అథెలిటిక్స్‌లో కుమారి కృష్ణాదేవి. కుమారి నళినీరాజ్ రత్నం. కుమారి కిన్నాలనాయర్ జాతీయ స్థాయి ఆటగాండ్రుగా పేరు సంపాదించారు.

సైక్లింగ్‌లో గ్లెన్ క్రైవర్ భారత్‌లో పైక్లింగ్ రాజుగా పేరు పొందాడు. 1979 లో కౌలాలంపూర్ పోటీలలోను, 1980 లో పాటియాలా పోటీలలోను ఆయన పాల్గొన్నారు. ఆయన సోదరుడు మాక్స్‌వెల్ క్రైవర్ ఇప్పుడు ముందుకు వస్తున్నారు 1000 మీటర్ల పోటీలో మాక్స్‌వెల్ జాతీయ రికార్డును సాధించారు.

ద. మ. రైల్వేలో ప్రతిభావంతులయిన శిక్షకులు, క్రీడల అధికారులు కూడా వున్నారు. అందులో ఎస్. వివేకానంద్ 1981 టోక్యో పోటీలకు లీడ్ అంపయర్‌గా వెళ్ళారు. కబడీ జాతీయ పోటీల శిక్షకుడు పుష్పకుమార్ లాహోర్ పోటీలలో పలు ఇతర అంతర్జాతీయ పోటీలలోను పాల్గొన్నారు

ద మ రైల్వేకి చెందిన వి. కె రామస్వామి భారత ఇంగ్లాండు క్రికెట్ టెస్టులలో అంపయర్‌గా ఎన్నికైనారు.

1982 అంతర్ రైల్వే అథెలిటిక్ పోటీలను ద మ. రైల్వే సికింద్రాబాద్‌లో నిర్వహించింది మామూలుగా అయితే ఈ పోటీలు ఢిల్లీలోనే జరుగుతాయి ఆసియా క్రీడోత్సవాల మూలంగా మొదటిసారిగా భారత రాజధాని వేదికల నిర్వహించారు

సికింద్రాబాద్‌లోని రైల్వే రిక్రియేషన్ క్లబ్ మైదానం విశిష్ట పోటీలను నిర్వహించడానికి శిక్షణ యివ్వడానికి ఎంతో అనువుగా వుంది. ఇటీవలనే ఒక ఇన్‌డోర్ స్టేడియం ఏర్పాటయింది. ద. మ. రైల్వే డివిజనల్ కేంద్రాలలోను వర్క్‌షాపు కేంద్రాలలోను కూడా మైదానాల సౌకర్యాలు ఏర్పాటవుతున్నాయి.

వున్నవాటిని అభివృద్ధి పరుస్తున్నారు అంతర్ రైల్వే పోటీలను. అంతర్ డివిజనల్ పోటీలను అయా కేంద్రాలలో కూడా నిర్వహించడం జరుగుతోంది.

ద. మ. రైల్వే కూడా వ్యవహారాల సంఘం రానున్న సంవత్సరాలలో మరిన్ని ఘనవిజయాలను సాధించడానికి నిర్విరామమయిన కృషిచేస్తోంది.

శ్రీ ఎ. జె. గురుశంభర్
(ద. మ రైల్వే క్రీడాసంఘం అధ్యక్షుడు)



కాను గెలుచుకున్న కప్పుతో కుమారి నళినీ రాజరత్నం.

కళ్యాణవేదిక

ప్రకటనదారులకు మంచి అవకాశం

రోజు రోజుకు సాంఘిక పద్ధతి, వివాహ తీరు తెన్నులు మారుతున్నవి. మారుతున్న ధోరణులకు అనుగుణంగా వివాహ సంబంధాల గాల్చి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, తికమక, భయం అధికమవుచున్నవి. పథకాలవారుల సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కొంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు ఈదృష్టితోనే ఆంధ్రపత్రిక (దినపత్రిక) లో వధువరులకు గాల్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురిస్తున్నాము. మామూలుగా అయ్యేఖర్చులపైదాదాపు 60% రాయితీతో, అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రు 8/-బు ఖర్చుకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున ఖర్చు వస్తుంది (లైనులోనుమారు 15-16 అక్షరములు ఇమడగలవు)

నాటగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి!

ఈ ప్రకటన విషయము + చెల్లింపులను మనీ ఆర్డరు/డ్రాఫ్టు ద్వారా జతపరచి (బాక్స్ నంబరు కోరు వారు అదనంగా రు 5/-బు చెల్లించాలి.)

ఆంధ్రపత్రిక

గాంధీనగరం, విజయవాడ-3

లేదా

బషీర్‌బాగ్. హైదరాబాదు-29కు పంపవచ్చును.

అజ్ఞాత వ్యక్తుల కాల్పులలో ముగ్గురి మృతి

అమృతసర్, ఏప్రిల్ 14

మధేవాల్ గ్రామంలో గతరాత్రి జరిగిన కాల్పులలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు కాల్పులలో దురుతేజ్‌బహదూర్ హాస్పిటల్లో మరణించారు. ఇందులో మృతుల సంఖ్య మూడుకు పెరిగింది. చనిపోయిన వారి పేర్లు జగదీశ్‌లాల్, సుభాష్‌చందర్, కిషన్‌లాల్.

కాల్పులు జరిపినవాడు ముఖాలకు ముసుగులుధరించాడు, చిరకణారహితంగా జరిపిన కాల్పులలోఒకరు అక్కడికక్కడ మరణించగా ఆడుగురు గాయపడ్డారు.

10 వేల పాఠశాలలకు కంప్యూటర్ కార్యక్రమాలవిస్తరణ

జమ్మూ, ఏప్రిల్ 14

ఏడవ ప్రణాళికాంతానికి పదివేల పాఠశాలలకు కంప్యూటర్ కార్యక్రమాలు విస్తరింపచేయాలని విద్యాశాఖ యోచిస్తోంది.

ప్రతి విద్యార్థి కంప్యూటర్‌ను ఒక పరికరముట్టుగా వాడేటట్టు చేయడమే తమ శాఖ దీర్ఘకాలిక లక్ష్యమని కెనడియన్ పెట్రోలియన్ కార్పొరేషన్‌కు ఇంధనర్యాలో విద్యామంత్రి శ్రీ కె. సి. పంత్ చెప్పారు. 250 పాఠశాలల్లో ఈ కంప్యూటర్ కార్యక్రమాలు ప్రారంభించామని తెలియచేశారు.

మహాత్ముని బోధనల ప్రచారం అవసరం

హైదరాబాదు, ఏప్రిల్ 14:

ప్రస్తుత రాజకీయ రంగాలు ఎంతో కలుషితమైన ఈ వాతావరణంలో మహాత్ముని బోధనలకు ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా వుందని రాష్ట్ర శాసన సభ సభాపతి శ్రీ జి. నారాయణరావు ఉద్ఘాటించారు.

మహాత్ముని జీవిత చరిత్ర "గాంధీ కథ" అనే తెలుగు పుస్తకాన్ని విడుదల చేస్తూ, ప్రస్తుత ప్రపంచంలో మహాత్ముని బోధనలు ఎంతో అవసరంగా వుంటాయని శ్రీ నారాయణరావు అన్నారు.

ఇంగ్లీషులోని మహాత్ముని జీవిత చరిత్రను శ్రీ ఎం. ఎల్. నరసింహారావు తెలుగులోకి అనువదించారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ వి.పి.రామారావు సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ శ్రీ కె.ఎస్.అదాద్యులు మాట్లాడుతూ గాంధీజీ జీవితాన్ని గురించి ఆయన చేసిన కార్యాలను గురించి ఆయన ఆలోచనలను గురించి యువతరానికి బోధించడం అవసరమన్నారు. శ్రీ కె.ఎస్.అదాద్యులు కూడా ప్రసంగించారు.తొలుత శ్రీ ఎం.ఎల్. నరసింహారావు స్వాగతం పలికారు.

సైఫాబాదులో రక్తదాన శిబిరం

హైదరాబాదు, ఏప్రిల్ 14:

అంబేద్కర్ జయంతి సందర్భంగా సైఫాబాదులోని వై. ఎమ్. సి. ఎ. లో రాష్ట్ర బలహీనవర్గాల సంక్షేమ సంఘం రక్తదాన శిబిరం నిర్వహించింది.

18 మంది ఈ శిబిరంలో దానంగా ఇచ్చిన రక్తాన్ని నారాయణగూడలోని సెంట్రల్ బ్లడ్‌బాంకు స్వీకరించింది. శిబిరాన్ని సనత్‌నగర్ నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ ఎస్. రాజేశ్వర్ ప్రారంభించారు. డా. ఎమ్. శంకర్, డా. ఎ. ఎస్. తులాజీ రక్తాన్ని స్వీకరించారు.

తీవ్రవాదుల అరెస్టు

వరంగల్, ఏప్రిల్ 14:

గత రెండు మూడు రోజులుగా వరంగల్ హన్మకొండలలో లొంగిపోగుడ రాడికల్స్‌ను అరెస్టుచేసినట్టు పట్టణ ఎస్. పి. శ్రీ సత్యనారాయణ ప్రకటించారు.

స్థానిక రీజనల్ ఇంజనీరింగు కాలేజీ హాస్టళ్ళమీద తమ బృందం దాడిచేయగా కరపత్రాలు యితర తీవ్రవాద సాహిత్యం ఉత్తరాలు చందా రసీదు పుస్తకాలు పెద్ద ఎత్తున దొరికాయని డి. ఎస్. పి. తన ప్రకటనలో వివరించారు. అక్కడ కె. రాజేశ్వర రెడ్డి, ఎం. శ్రీనివాస్, బి సత్యేశ్వర్. పి. దాలరాజులు పట్టుబడ్డారు వీరు నిలుగురు అందర్‌గ్రౌండు కేడెరుకు చెందినవారని ప్రకటనలో పేర్కొన్నారు. గతఏడాది మార్చిలో జరిగిన హత్యలో సంబంధమున్న ఏం. అనిల్ కుమార్ దాడులు వివిధ అనేక కేసులతో సంబంధమున్న కృష్ణాదారి అలియాస్ ప్రసాద్, జి. ఏకయ్యకు కూడా అరెస్టు చేసినట్టు డి. ఎస్. పి. పేర్కొన్నారు.

న్యూజిలాండ్ ప్రధాని రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

న్యూజిలాండ్ ప్రధానమంత్రి శ్రీ దేవిడ్ లాంగ్ ఈ నెల 15న ఇక్కడకు వస్తున్నారు. అధికార పర్యటనపై ఇక్కడకు వస్తున్న శ్రీ లాంగ్ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీతో సమావేశమవుతారు. అదే రోజున ఆయన సింగపూర్ బయల్దేరి వెళతారు.

తిరుమలలో తమిళ ఉగాది: మెట్టు మెట్టుకూ పూజలు

తిరుమల, ఏప్రిల్ 14:

తమిళ సంవత్సరాది సందర్భంగా తిరుమలలో 50 వేల మందికిపైగా భక్తులు శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు.

తమిళనాడు నుంచి వచ్చిన 70 పైగా భజన బృందాలు కాలినడకన ఏడుకొండలూ ఎక్కాయి, మెట్టు మెట్టుకూ కర్పూరం వెలిగించి పూజలు చేస్తూ ఈ బృందాలు ముందుకు సాగాయి.

ఈభజన బృందాలకు తిరుమలలో దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు.

కొత్తగా నిర్మించిన స్వామివారి కళ్యాణ కట్టలో శనివారంనాడు 16 వేల మందికి పైగా యాత్రికులు తల వీరాలు అర్పించారు.

కలకత్తా కాటికి కాళ్ళుజాచుకుంటే ఢిల్లీ ఒక జంగిల్ : జ్యోతిబసు ఎత్తిపొడుపు

కలకత్తా, ఏప్రిల్ 14

"కలకత్తా" మృత్యుముఖంలో వున్నదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ కోన్నాళ్ళ క్రితం అనడం తర్వాత దానిపై పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో వున్న సి.పి.ఎం. పార్టీ వాడు "గగ్గోలు" పెట్టడం అందరికీ తెలిసిందే. తాను ఆ మాట అనకుండా వుండాల్సి దని, కలకత్తా అంటే తనకు చాలా అభిమానమని ప్రధాని ఆ తర్వాత సర్దుకున్నారు.

అయితే ఈ వివాదం ఇప్పటికీ ముగిసేలా కన్పడటం లేదు. ప్రధాని కలకత్తాపై కొన్నాళ్ళ క్రితం చేసిన వ్యాఖ్య కలకత్తా విమానాశ్రయంగురించి పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు జవాబుగా చెప్పినది. వి దే శీ విమానసంస్థలు కలకత్తాలో తమ విమానాలను ఆపడం లేదని పృచ్ఛకుడు అన్నాడు. దీనికి మార్క్సిస్టులదే బాధ్యత అన్నట్టు ప్రధాని తమ జవాబును ఎత్తిపొడిచారు.

విదేశీ ఎయిర్‌లైన్స్‌పై సి.పి.ఎం. కార్యకర్తలు పనికట్టుకుని దాడులు జరపడం వల్లనే వారు కలకత్తాలో ఆగకుండా పోతున్నారని ప్రధాని శుక్రవారం ఇక్కడ వ్యాఖ్యానించారు.

దీనిపైరాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు శనివారం ఒక సమావేశ గోష్ఠి పెట్టి ఢిల్లీని ఆడవి అని తాను ఎందుకు అన్నది వివరించారు. ప్రధాని సి. పి. ఎం. పై నిరాధారమైన అరోపణలు చేస్తున్నారని ఈ అరోపణకు దజుపుగా ఒక్క సంఘటననైన ఆయన పేర్కొనాలని డిమాండ్ చేశారు.

సి.పి.ఎం. కార్యకర్తలు ఏ నన్నదూ విదేశీ ఎయిర్ లైన్స్‌పైగాని, వారిఉద్యోగులపైగాని దాడిచేయలేదని 1968 సం॥లో నక్సలైట్ ఉద్యమ సందర్భంగా సి.పి. ఐ. (యం.యల్)వాడు విదేశీ ఎయిర్ లైన్స్ ఉద్యోగులపై దాడి చేశారని. వాడు సి. పి.ఎం.కు పరమశత్రువులని శ్రీ బోసు శ్రీ జ్యోతిబసు చెప్పారు.

ప్రధానికి పశ్చిమబెంగాల్‌మీద నిజంగా అంత ప్రేమవుంటే ఇక్కడి వామపక్ష పరిశ్రమకు రైల్వే ఆర్డర్లు తగ్గించడాన్ని ఆపాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వమే ఒక రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టకపోతే ప్రైవేటు కంపెనీలు ఎలా ముందుకు వస్తాయని ఆయన ప్రశ్నించారు.

మానిపేశాయని అప్పుడు సి.పి.ఎం. సభ్యుడొకడు పార్లమెంటులో ఈవిషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చారని ఆయన గుర్తు చేశారు.

ఎర్రపశ్చిమబెంగాల్‌లో అడుగు పెట్టకుండా ఏదోఒక వంకతో విదేశీకంపెనీలను నిరుత్సాహ పరచడం జరుగుతున్నదని శ్రీ జ్యోతిబసు అరోపించారు.

శ్రీమతి గాంధీ హత్యజరిగిన తర్వాత కేవలం ఒకటిన్నర రోజుల్లో మూడువేల మంది సిక్కులను ఢిల్లీలో తంపారని పోలీసులు ఒక్కసారి కూడా కాల్పులు జరిపి హింసాకాండను అపేప్రయత్నించలేదని చివరికి సైన్యాన్ని పిలిపించవలసి వచ్చిందని ఈ దృష్ట్యా తాను ఢిల్లీని "అడవి"గా అసెంబ్లీలో వ్యాఖ్యానించానని శ్రీ జ్యోతిబసు చెప్పారు.

అరేళ్ళ క్రితం హైదరాబాద్‌లోని అంతర్జాతీయ తెలుగు సంస్థలో ఉపన్యాసాలు దిద్దుకొన్న రష్యాన్ మహిళ్ళతమారీకోవల్యోవా స్వంత దస్తూరిలో వెలువడిన కవిత్వం.

రాజీవ్ గాంధీకి దాచెర్ ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:

ఈ సంవత్సరం అక్టోబర్‌లో బ్రిటన్‌ను సందర్శించవలసిందిగా బ్రిటిష్ ప్రధాని మార్గరెట్ థాచర్ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీని ఆహ్వానించారు.

ఢిల్లీలోఒకరోజుపర్యటన ముగించుకొని సోదీ అరేబియా, జయలుదేరబోయే ముందు విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ శ్రీమతి థాచర్ ఈ విషయం వెల్లడించారు.

"వివిధ విషయాలపై బందోదుల అభిప్రాయాలను మరింతగా తెలియ చేసుకోవటానికి శ్రీ రాజీవ్ గాంధీ లండన్ వస్తే చాలా సంతోషిస్తాను" అని ఆమె అన్నారు.

లండన్‌లోని సిక్కు ఉగ్రవాదుల కార్యకలాపాలను తమ ప్రభుత్వం అణచివేయగలదని ఆమె అన్నారు. తమ దేశంలో సిక్కు తీవ్రవాదుల కార్యకలాపాలను గురించి భారత్‌తో పాటు తాము ఎంతగానో ఆందోళన చెందుతున్నామని అన్నారు.

భారత్‌లో దౌర్జన్య కాండను అధికం చేసేవనేదీ లండన్‌లో జరుగ నిర్వరానని తాము భారత్ ప్రధానితో జరిపిన చర్చల్లో విస్పష్టమైందని శ్రీమతి థాచర్ అన్నారు.

శ్రీ రాజీవ్‌గాంధీతో విమానాశ్రయానికి వచ్చిన తరువాత కూడ కొద్ది సేపు చర్చలు జరిపిన శ్రీమతి థాచర్ ఆ చర్చలను గురించి ప్రస్తావించగా "నిన్నటి చర్చలను యిక్కడి కొనసాగించాం" అన్నారు.

రెండురోజులక్రితం శ్రీలంకను సందర్శించిన శ్రీమతి థాచర్ శ్రీలంక తమిళుల సమస్యను గురించికూడా శ్రీ రాజీవ్ గాంధీతో మాట్లాడామని, ముఖ్యంగా లండన్‌లోని సిక్కు తీవ్రవాదుల కార్యకలాపాలను గురించి మాట్లాడుకున్నామని ఆమె అన్నారు.

విమానాశ్రయానికి రావటానికి ముందు శ్రీమతి థాచర్ స్వర్గీయ శ్రీమతి గాంధి సమాధినిసందర్శించివుష్పాంజలిఘటించారు.

వరంగల్‌పై కేంద్రం శీతకన్ను?

వరంగల్, ఏప్రిల్ 14

కేంద్ర రక్షణశాఖమంత్రి శ్రీ పి.వి. నరసింహారావును ఓడించిన వరంగల్ జిల్లా పట్ల కేంద్ర ప్రభుత్వ అధీనంలోని ఎరిక్రమలు రైల్వేలు పౌరవిమానశాఖలు నిర్లక్ష్యం కనబడుతూ జిల్లా అభివృద్ధికి సహకరించడంలేదనే అభిప్రాయం పలువురు జిల్లానాయకుల్లో ప్రజల్లోనూ ఏర్పడింది.

పార్లమెంటు ఎన్నికల ముందు విడిపించిన కాజీపేటలోకోచ్ ఫ్యాక్టరీ స్థాపన ప్రతిపాదన ఎన్నికల తర్వాత నీరుగారిపోయింది. అయితే హన్మకొండ పార్లమెంటుసభ్యుడు శ్రీజంగారెడ్డిందిరతెలుగు దేశం మిత్రపక్షాల సభ్యులు అడిగిన ప్రశ్నలకు నివుణుల సర్వే ప్రకారమే కోచ్‌ఫ్యాక్టరీ స్థాపన జరుగుతుందని ప్రధాని, రైల్వేమంత్రి శ్రీ బన్సీలాల్ సమాధానమిచ్చారు. కాని శ్రీ బన్సీలాల్ రైల్వేమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కోచ్‌ఫాక్టరీని హర్యానాలో స్థాపిస్తామని ప్రకటించారు. అది రద్దయిందని ప్రకటన అని ప్రధాని అంటోంది, గతనెలలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ కోచ్‌ఫాక్టరీని పంజాబ్‌కు తరలించమన్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత రెండేళ్ళలో ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయాలని దానికి అవసరమైన నిధులను వెంటనే సమకూర్చ వలసిందిగా ఆదేశించినట్టు. ఆ ఆదేశాన్ని సత్వరమే అమలు చేయడానికి రైల్వే మంత్రి శ్రీ బన్సీలాల్ అధికారులతో సంప్రదిస్తున్నట్టు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ అంశం మందలనలు మాన వరంగల్ జిల్లా నిరుద్యోగులకు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ స్థాపన హామీక్కి అన్న నిర్ణయానికి వచ్చారు.

జిల్లా నాయకులు తమ విభేదాలను, పార్టీలను మరచి మూడు నెలలు నిర్విరామంగా ఆందోళన జరిపగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమైన ప్రాథమిక వనరులను ఉచితంగా కల్పించడానికి ముందుకు వచ్చింది. దీనికి తోడు కోచ్ ఫ్యాక్టరీ స్థాపనకు కాజీపేట అనువుగా వుందని భారత రైల్వే నిపుణుల బృందం ప్రభుత్వానికి నివేదించినట్టు విని కిడి. ఎన్నికల ప్రచార వర్యటనకు వచ్చిన శ్రీ పి.వి. కాయకష్టులా కృషిచేసి కాజీపేటలోనే కోచ్ ఫ్యాక్టరీని పెట్టిస్తానని అయితే ఆయన విలేకరులతో హన్మకొండ ప్రజలు ఈసారి తనను ఓడించినందుకు కోపగించి కోచ్ ఫ్యాక్టరీ విషయంలో జోక్యం కలిగించుకోవడం లేదని స్థానికులు భావిస్తున్నారు.

రైల్వే శాఖ వరంగల్‌ను నిర్లక్ష్యం చేస్తోందనడానికి ప్రత్యక్ష నిదర్శనంకూడా వుంది. గత నవంబర్‌లో కొత్తగా ప్రారంభించిన హౌరా-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు వరంగల్‌లో హాల్టిస్తున్నారు. వరంగల్‌కన్నా చిన్న పట్టణాలైన విజయనగరం, శ్రీకాకుళం, ఖమ్మం, రాజమండ్రి, బుగ్గపూర్, బరహంపూర్, పలాస తదితర పోట్లు ఆపుతున్నారు. ప్రముఖ వ్యాపార, విద్యా కేంద్రమైన వరంగల్‌లో కూడా హౌరా ఎక్స్‌ప్రెస్‌ను ఆపాలని వరంగల్ ప్రజలు, వర్తక ప్రముఖులు, వివిధ రాజకీయ నాయకులు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా రైల్వే అధికారులు పెడచెవిన పెట్టారు.

పౌర విమానయాన శాఖవారు కూడా వరంగల్ పట్ల నిర్లక్ష్య భావంతోనే ఉన్నారు. రాష్ట్రంలో ముఖ్య పట్టణంగా విద్యా వ్యాపార కేంద్రంగా, అనువైన విమానాశ్రయం వున్న వరంగల్ నగరానికి హైదరాబాదు,విశాఖపట్టణం,మద్రాసు విమాన దాడులతో కలిపి విమాన సౌకర్యం కల్పించాలని గత పదేళ్ళుగా ప్రజాప్రతినిధులు ప్రజలు విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. దేశంలోని ఐదుపట్టణాలతోపాటు వరంగల్ పట్టణానికి కూడా వాయుదూత్ సర్వీసులను నడపాలని కేంద్ర విమాన శాఖ 1980 లో నిర్ణయించింది. లాభసాటిగా ఉండేందుకుగాను ఈ సర్వీసులను కడప, రాజమండ్రి, తిరుపతి పట్టణాలకు విస్తరించాడు.

1984 పార్లమెంటు శీతకాల సమావేశాల్లో అప్పటి టూరిజం, పౌరవిమానయాన శాఖామంత్రి శ్రీ బుర్షీద్ ఆలం ఖాన్ వరంగల్, కడప, రాజమండ్రి పట్టణాలకు 1985 మొదలో వాయుదూత్ సర్వీసులను ప్రారంభిస్తామని ప్రకటించారు. కాని ఈ నెల అరో తేదీనుంచి రాజమండ్రి, కడపలకు, ఎనిమిది నుంచి తిరుపతి-బెంగుళూరులమధ్య వాయుదూత్ సర్వీసులను ప్రారంభించాడు వరంగల్-హైదరాబాద్‌లమధ్య వాయుదూత్ సర్వీసులను ప్రారంభించే మొదటి ప్రతిపాదనను, ఈ సర్వీసులు నడిచే ఇతర పట్టణాలతో వరంగల్‌కు కలిపే రెండవ ప్రతిపాదనను విమానయానశాఖ విడిచిపెట్టుకొంటూవట్ల వరంగల్ పౌరులు విస్మయంతోపాటు విచారం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌ను ఓడించినంత మాత్రాన జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు భావ్యమని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్‌నుంచి కాంగ్రెస్ నాయకులే ప్రాతినిధ్యం వహిస్తున్న కడుణంలో తీసుకొన్న నిర్ణయాలను ఒక్కొక్కటిగా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకుంటున్నది, తమ ప్రియతమ నాయకురాలు స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చివరిసారిగా వరంగల్ పర్యటనకువచ్చి జనగామ ప్రాంతంలో ఎత్తిపోతల పథకం చేపట్టామని యిచ్చిన హామీని యిప్పటి కేంద్రప్రభుత్వం నెరవేరుస్తుందోలేదోననిస్థానికులుఅనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వరంగల్‌జిల్లా అభివృద్ధికి కృషిచేస్తామని కొత్తగా లోక్‌సభకు ఎన్నికైన శ్రీమతి కల్పనాదేవి శ్రీ జంగారెడ్డి వరంగల్‌కు వచ్చినప్పుడల్లా ప్రకటనలు గుప్పిస్తూనేవున్నారు. వీరిదువుడు తాము ఎన్నికైన మూడు నెలల్లోనే వరంగల్‌కు అన్యాయం జరిగితే మాట్లాడకుండా వూరుకున్నారని ఇకనీవీ వరంగల్ అభివృద్ధికి కృషి చేసేదెప్పుడని వరంగల్ ఓటర్లు ప్రశ్నిస్తున్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని కడప, రాజమండ్రి పట్టణాలకు వాయుదూత్ సర్వీసులు ప్రారంభిస్తామని చేసిన ప్రకటనలో వరంగల్‌కు ఈ సర్వీసులు నడపకపోవలేదని పరోక్షంగా స్పష్టంచేసిన జిల్లాకు చెందిన యిద్దరు లోక్‌సభసభ్యులు రహస్యం దీనిగురించి ప్రస్తావించకపోవడం విచారకరం. అయితే ఈ విషయాన్ని పనిగట్టిన రాజ్యసభ సభ్యుడు శ్రీ పి. ఉపేంద్ర వరంగల్‌కుకూడా వాయుదూత్ సర్వీసులను విస్తరించాలని మార్చి 28న ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

సాగుబావులజాతీయకరణకు డిమాండ్

(అంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14:

ఇక్కడ ట్యాంక్ బండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహంవద్దకా॥ అంబేద్కర్ జయంతి సభ జరిగింది. ఈ అఖిల పక్ష సభకు శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

రాజధానిలో అంబేద్కర్ భవన సముదాయం నిర్మించి అందులో సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయాలని, స్వయం పరిరక్షణకు పేదలుగా దళితులకు ఆయుధాలు యివ్వాలని, ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహమున్న చోటు కు అంబేద్కర్‌చౌక్ అని, బషీర్‌బాగ్ నుండి అబిడ్స్ వరకుగల రోడ్డుకు అంబేద్కర్ రోడ్డుఅని నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ సభ తీర్మానించారు.

చిత్తూరు జిల్లా ముత్తుకూరులోనూ, కర్నూలు జిల్లా ఆలూరు లోనూ, రంగారెడ్డి జిల్లా అల్లంపల్లి, ఉస్కపల్లి హరిజనులపై జరిగిన అత్యాచారాలను సభ గర్హించాలని అనువదించారు.

భూసంస్కరణల అమలులో ప్రభుత్వం వివరమైన దృక్పథ్య వ్యవసాయ భూములను జాతీయం చేయాలని కోరుతూ సభ మరో తీర్మానం చేసింది. పెద్యూల్డుతెగలు, కులాల వాడు అగ్ర వర్గాలవారి స్థాయికి వచ్చే వరకు వారికి రిజర్వేషన్ కొనసాగించాలని కూడా తీర్మానించింది.

శ్రీయుతులు కె. రోశయ్య, టంకార్, ఈశ్వరీదాయ్, బంగారు లక్ష్మణ్, జి. వెంకటస్వామి ప్రభృతులు ప్రసంగించారు. తొలుత శ్రీ కె.ఎ. రాజు స్వాగతం పలికారు.

వర్గాతీత, వర్ణాతీత మానవీయుడు, భారత రాజ్యాంగ ప్రధాత డా॥ అంబేద్కర్ 94 వ జయంతి సందర్భంగా ప్రజాస్వామ్య తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో ఉత్సవ సభ జరిగినది సుమారు 500 మంది కార్యకర్తలు హాజరైన ఈ సభకు పార్టీ అధ్యక్షులు శ్రీ నాదెండ్ల భాస్కరరావు అధ్యక్షత వహించారు.

డా॥ అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలవేసి, నివాళులు అర్పిస్తూ శ్రీ నాదెండ్ల తన ప్రసంగంలో డా. అంబేద్కర్ ఒక ధళిత వర్గాల నాయకుడు లేక ఒక కులానికి సంబంధించిన నాయకుడు మాత్రమే కాదని దూరదృష్టితో సమైక్య భారతదేశ పరిపూర్ణతని గ్రహించి పాటుపడ్డ భారత నాయకుడని, కుల విభజనకి అతీతంగా ప్రజాస్వామ్య భారతదేశపు రూపరేఖలు దిద్దిన మహా శిల్పి డా॥ అంబేద్కర్ అని నివాళులు అర్పించారు.

ఇరాక్‌పై ఇరాన్ ఆరోపణ

టెహరాన్, ఏప్రిల్ 14:

ఇరాన్ దక్షిణ రంగంలో తన బలాలపై ఇరాక్ రసాయనిక అస్త్రాలు ఉపయోగించినది ఇరాన్ ఆరోపించింది.

అరసాయనిక అస్త్రాల దాడిలో అనేక మంది రాచియనులు గాయపడ్డారని ఇరాన్ సైనిక ప్రకటన తెలియ చేసింది. ఉభయ సేనలమధ్య జరిగిన పోరాటంలో అయిదుగురు ఇరాకీ సైనికులు మరణించారని, నాలుగు ఇరాకీ ఆర్టిలరీ పోస్టులు ధ్వంసమైనాయని పేర్కొన్నది.

దక్షిణ గల్ఫ్ రంగాలలోను, తూర్పు సైగ్రిస్ ప్రాంతాలలోను ఇరాకీ జెట్‌లు 128 సార్లు ఇరానియన్ సైనిక స్థావరాలపై దాడులు జరిపాయని ఇరాకీ సైనిక అధికారవర్గం బాగ్దాద్‌లో తెలియ చేసింది.

ఇదే ఇలావుండగా అక్టోబరులో జరుగనున్న అణ్యరాజ్య సమితి 40వ వార్షికోత్సవానికి రమ్మని ఇరాన్ నాయకులు అయుకుల్లా ఖొమానికి. ఇరాక్ అధ్యక్షుడు సద్దామ్ హుసేన్‌కు ఆహ్వానాలు అందినట్లు కువైట్‌వార్తాపత్రిక "వాల్ సెయిస్సా" తెలియజేసింది.

ఈ ఆహ్వానాన్ని అంగీకరించి ఖొమేనీ వెళ్ళేపక్షంలో ఆయన సమితి సమావేశంలో ప్రసంగించే అవకాశం లేకపోలేదన్నది. ఇరాక్-ఇరాన్ యుద్ధాన్ని అంతం చేయడానికి ఇటీవల సమితి ప్రధాన కార్యదర్శి డిక్విమెలార్ రెండు దేశాలను సందర్శించిన సందర్భంగా వారికి యీ ఆహ్వానాలు అందినట్లు తెలిపింది.

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర త్వరలో ప్రచురణ

బొంబాయి, ఏప్రిల్ 14:

భారత స్వాతంత్ర్య పోరాటం చరిత్రను భారతీయ చరిత్ర పరిశోధనామండలికొన్ని సంపుటాలుగా వెలువరించబోతోంది.

అధికారం బదలాయింపు పత్రంలో బ్రిటీష్‌వారి వ్యాఖ్యానాన్ని ఖండించేందుకే ఈపని జరుగుతోంది. "టువర్డ్స్ ఫ్రీడం" ప్రాజెక్టుచీఫ్ ఎడిటర్ వి.ఎన్. చోప్రా కొర్కెపై ఫోటోం రూపంలో కొన్ని దృష్ట్యాలను సేకరించామని, ఆ ఫోటోలు 5000దాకా ఉండవచ్చునని శ్రీ ఎన్. ఎస్. భాసా తెలియజేశారు. శ్రీభాసా పిటమ్స్ డివిజన్‌లో పూర్వం చీఫ్‌ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. ఆ ఫోటోలు స్వాతంత్ర్యోద్యమంపై తీయదలిచిన చిత్రాలకు కూడా ఉపయోగపడతాయని ఆయన చెప్పారు.

చరిత్రను లోతుగా అధ్యయనం చేయగోరేవారికి ఈ సంవత్సరాంతంలో వెలువడే 10,12 సంపుటాలు ఎంతైనా ఉపయోగపడగలవని ఆయన అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం చరిత్ర శాఖాధ్యక్షుడు డా. అంబాప్రసాద్ లాంటి పండితులు ఈ ప్రాజెక్టుకోసం పనిచేస్తున్నారని చెప్పారు.

చైనాలో అమెరికా విమానాల కూర్పుకు కాంట్రాక్టు

బీజింగ్, ఏప్రిల్ 14:

అమెరికాలో రూపకల్పన చేసిన విమానాలను చైనాలో కూర్చే కాంట్రాక్టుపై సంతకాలు చేసింది. మెక్‌డోనెల్ డగ్లస్ కార్పొరేషన్ అనే అమెరికన్ కంపెనీతో కలిసి ఈ పనిచేస్తుంది. చైనా వార్తాసంస్థ ఈ సంగతి తెలియచేసింది.

ఈ రెండుకంపెనీలూ కలిసి ఎమ్‌డి-82 అనే జెట్‌లైనర్లను తయారుచేస్తాయి. చైనా ప్రభుత్వ ఆమోదంతో ఈ ఒప్పందం 15వ తేదీ సోమవారంనుంచి అమలులోకి వస్తుంది.

చైనా పీపుల్సు రిపబ్లిక్ ఏర్పాటయ్యాక అమెరికా, చైనాలకి సమష్టిగా చేపట్టిన విమానాల ప్రాజెక్టు ఇదే. ఈ కాంట్రాక్టు క్రింద అమెరికా కంపెనీ చైనాకు విడిభాగాలు, ఇతర సామాగ్రులు, యంత్రాలు సాంకేతిక సహాయాన్ని సమకూడుస్తుంది.

భారత్-రష్యా ఒప్పందం

పానాజి, ఏప్రిల్ 14

భారత్-రష్యామధ్య నౌకల ద్వారా జరిగే సరుకుల రవాణా, సమ్మేలనంగా లభించే ఆదాయ సరినమానంగా పుచ్చేలు చూడటానికి ఉద్దేశింపబడిన ఒక అవగాహన పత్రంపై సంతకాలు జరిగాయి.

ఢాకాకు నేడే భండారీ ప్రయాణం

న్యూఢిల్లి, ఏప్రిల్ 14:

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ రమేష్ భండారీ సోమవారం ఢాకాకు బయలుదేరి వెడతారు. అక్కడ ఆయన బాంగ్లాదేశ్ నాయకులతో పరస్పర సమస్యల గురించి ఆ ప్రాంతం పరిస్థితిని గురించి చర్చలు జరుపుతారు.

పరిహద్దుల కంచవేసే విషయాన్ని గురించి శ్రీ భండారీ ప్రస్తావించవచ్చు.

సాగరగర్భంలో చరిత్ర అవశేషాల అన్వేషణ

బొంబాయి, ఏప్రిల్ 14

సాగర్ గర్భంనుంచీ చరిత్ర అవశేషాలను వెలికితీసే పనిలో గోవాలోని జాతీయసాగర్ శాస్త్ర సంస్థకు చెందిన రేవులు పురావస్తు పరిశోధనా బృందం తలమునకలై ఉన్నది. దక్షిణగుజరాత్ తీరంనుండి హరప్పా నాగరికత అవశేషాలను కనుగొన్న ఈ బృందం మహారాష్ట్ర, తమిళనాడులతోపాటు ఇక్కడికి సమీపంలోని ఎలిఫెంటా దీవిదగ్గర కూడా తన అధ్యయనాన్ని చేపట్టబోతున్నది.

ఇక్కడికి బది కి.మీ. ఈశాన్యంగా ఉన్న ఎలిఫెంటా దీవిలో క్రీ॥శే॥ ఒకటో శతాబ్దంనుండి ఎనిమిదో శతాబ్దందాకా ఒక రేవుపట్టణం విలసిల్లినట్లు భావిస్తున్నారు. ఆ పట్టణానికి రోమన్లతో కూడా వ్యాపార సంబంధమున్నట్లుగా కొన్ని ఆధారాలు బయటపడే అవకాశాలున్నాయి.

కళాత్మకమైన రాతి దేవాలయంలో ప్రసిద్ధినొందిన ఈ దీవిలో ఇటీవల దొరికిన కొన్ని మధుపాత్రలు, నాణాలమట్టి రోమన్‌లతో సంబంధాలుండవచ్చని భావిస్తున్నట్లు బృందం నాయకుడు డాక్టర్ ఎస్. ఆర్. రావు చెప్పారు.

ఈ దీవిచుట్టూవున్నసీళ్ళు చిక్కగా ఉండటంవల్ల, సాగర గర్భంలో అన్వేషణకూడుకొంతకష్ట అయినాసీళ్ళు ప్రశాంతంగా ఉండటం వల్ల పని సాపీగా సాగుతుంది. నీళ్ళల్లో కూడ ఫోటోలు తీయాలి కెమెరాలవంటి ఆధునాతన సామగ్రితో చేపడుతున్న పరిశోధన ఏడాది అఖరుకు పూర్తవుతుందని శ్రీ రావు తెలిపారు.

ఎలిఫెంటా దీవిలో పరిశోధనలు జయప్రదమయితే మహారాష్ట్రలోని బసీన్ తాలూకాకు చెందిన సోపరా గ్రామంద్గగరకూడా అన్వేషణ ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. ఇది ఫలప్రదమయితే భారతదేశ తీరప్రాంత చరిత్రకు సంబంధించి చాలా విషయాలు బయటపడవచ్చు.

16 వ శతాబ్దంలో గోవాతీరం దగ్గిర మునిగిపోయిన పోర్చుగీస్ నౌకలను, వాటి తాలూకు సంపదను కనుక్కోవడానికి కూడా ప్రయత్నిస్తున్నామని డాక్టర్ రావు చెప్పారు.

కాలక్రమంలో సముద్రపు తవ్వకడుపులో దాచుకున్న పోళ సామ్ర

అంజమ్మపై కోర్టులో హత్యారోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు ఏప్రిల్ 14: పోలీసుల అక్రమవిర్యంధంలో మానభంగం చిత్ర హింసలకు గురయిందన్న ఆరోపణలపై సుప్రీం కోర్టు విచారణకు ఆదేశించడంతో సంచల నాత్మకంగా రూపొందిన రాంబాబు అంజమ్మపై హత్యారోపణ. కుట్రదారుడి పేరాను ఆపాదిస్తూ పోలీసులు కోర్టులో చార్జిషీట్ను దాఖలు చేశారు.

వరోముగ్గురు నిందితులతో కలసి భర్త భద్రకాళిదాసును హత్య చేసినట్లు ఇటీవల సర్వారాయపేట లోని అదనపు మ్యూప్ మెజిస్ట్రేట్ ముందు దాఖలు చేసిన చార్జిషీట్లో పోలీసులు ఆరోపించారు. వారిపై కుట్ర (120 బి). హత్య (302) హత్యకు తప్పుడు సాక్ష్యం (201) వంటి నేరాలను ఆపాదించారు.

పోలీసుల కథనం ప్రకారం భర్త వేధింపులకు విరక్తి చెందిన అంజమ్మ (26) మోహనమురళి (30)తో అక్రమ సంబంధం ఏర్పరుచుకొన్నది. ముందుకి చెందిన మరో ఇద్దరు స్నేహితులు అంగిరేకుల సుబ్బారావు (22), చిలకల సాంబశివరావు (21)లతో కలసి పరిచయం కుట్ర పన్ని, గొంతుపిసికి కిరసనాయిలు పోసి, నిప్పుఅంటించి కాళిదాసును హత్య చేశారు.

సైన్యంలో పని చేసి, తరవాత ఆర్.టి.సి.లో డ్రైవరుగా పని చేస్తున్న భద్రకాళిదాస్కు అంజమ్మతో 12 సంవత్సరాల క్రింద వివాహమయింది. వారికి ఒక అబ్బాయి, అమ్మాయి కూడా ఉన్నారు.

కాళిదాసు త్రాగుడు అలవాటుకు లోనయి, ఇంటికి త్రాగి వచ్చి, భార్యను వేధిస్తుండేవాడు. ఆమె కేలాన్న కంగిస్తూ, కర్కశత్వం చేస్తూ వచ్చాడు.

ఒక వ్యాయామ గుంటూరులోని ఒక థియేటర్లో ఒక పురుగు మందుల కంపెనీలో రిప్రజెంటేటివ్గా పని చేస్తున్న మోహన మురళితో అంజమ్మకు మాధ్యాత్మికంగా స్నేహం కలిగింది. ఆమె ప్రోత్సహంతో మురళి సర్వారాయపేటకు వచ్చి అంజమ్మ ఇంట్లో ఒక గదిని అద్దెకు తీసుకొని ఉంటూ ఆమెతో అక్రమ సంబంధాన్ని ఏర్పరుచుకొన్నాడు.

భర్త త్రాగి, స్పృహ లేకుండా పడి ఉన్న సమయంలో అంజమ్మ మురళి గదిలోకి వెళ్ళి అతనితో శృంగార కలాపాలు సాగించేది. గత సంవత్సరం శివరాత్రి నాటి రాత్రి వారిద్దరూ కలసి ఉన్నప్పుడు కాళిదాసు చూడటం జరిగింది. వెంటనే మురళిని బాగా కొట్టి, బయటకు నెట్టి వేశారు.

అయితే వారిద్దరి సంబంధాలు బయటకొస్తూ సాగుతుండేవి. ఇంట్లో మురళి ప్రోద్బలముతో అతని మిత్రుడు పెరిపోనీ కాళిలో అవసరాలకు ఎనిచేస్తున్న సుబ్బారావు అంజమ్మ ఇంట్లో అడ్డాలు దిగాడు.

మురళితో అంజమ్మకుగల అక్రమ సంబంధ కాళిదాసు బంధువులలో దాదాపు మందికి తెలిసింది. కాళిదాసును తంపాలని మురళి ప్రోద్బలంతో వారంతా వచ్చిన కుట్రకు అంజమ్మ ఇంట్లోనే మరో గదిలో అదనపుగదులున్న నల్లగుడి కళాశాలవిద్యార్థులను పోలీసులు సాక్ష్యులుగా పేర్కొన్నారు.

గత సంవత్సరం సెప్టెంబరు 4వ తేదీ రాత్రి 10 గంటల ప్రాంతంలో కాళిదాసు బాగా త్రాగి ఇంటికి వచ్చాడు అతను అవస్థాపాత స్థితిలో రాగానే సుబ్బారావు, సాంబశివరావు ఇంట్లోకి ప్రవేశించగా, అంజమ్మ తలుపుకు లోపల గడియవేసింది.

అంజమ్మ కిరసనాయిలు తీసుకురాగా వారిద్దరూ కాళిదాసును గొంతు పిసికి తంపారు. ముగ్గురూ కలసి అతనిపై కిరసనాయిలు పోసి నిప్పు పెట్టారు.

ప్రత్యక్షంగా హత్య సమయంలో మురళి లేకపోయినప్పటికి ఈ కుట్ర అంతటికి పథకం వేసింది అతనేనని పోలీసులు పేర్కొన్నారు.

తరువాత ఇంటిలోనుంచి పొగ వస్తుందని కళాశాల విద్యార్థులను అంజమ్మ పిలిచింది. సుబ్బారావు కూడా ఏమీ తెలియనట్లు వచ్చాడు.

ఇంతలో ఈ విషయం తెలియగానే కాళిదాసు బంధువులు వచ్చి అంజమ్మయే తంపిందని అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అక్టోబరు 16న గుంటూరులో అంజమ్మను, అక్టోబరు 20న సుబ్బారావు సాంబశివరావులను సర్వారాయపేట రైల్వే స్టేషన్ వద్ద అరెస్టు చేసినట్లు చార్జిషీటులో పోలీసులు తెలిపారు. మురళి ఇంతవరకూ దొరకలేదన్నారు.

ఈ కేసులో సాక్షులుగా కాళిదాసు సోదరులు బంధువులు కూడుదు, కళాశాల విద్యార్థులతో సహా 26 మందిని సాక్షులుగా పోలీసులు పేర్కొన్నారు.

"అంజమ్మ ప్రవర్తన మంచిది కాదు"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 13: తన మరదలు అంజమ్మ ప్రవర్తన మంచిదికాదని జిల్లా మేజిస్ట్రేట్ ముందు రాగవరపు వెంకయ్య సాక్ష్యం చెప్పాడు. అంజమ్మ పోలీసుల అక్రమ నిర్బంధంలో మానభంగం, చిత్రహింసలకు గురయిందన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు ఆదేశం మేరకు విచారణ జరుపుతున్న జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. వెంగప్ప ముందు ఆమె భర్త తమ్ముడు వెంకయ్య నాల్గవ రోజున సాక్ష్యం చెప్పాడు.

అంజమ్మకు మోహనమురళితోనే కాకుండా మరి కొంతమందితో గూడా అక్రమసంబంధం ఉన్నట్లు అయన తెలిపాడు. గత ఏడాది శివరాత్రిరోజున మోహన మురళితో ఉన్న తన అన్నయ్య కాళిదాసు దండించాడనిగూడా వెంకయ్య పేర్కొన్నాడు.

అంజమ్మభర్త భద్రకాళిదాసు హత్య కేసులో సంబంధం ఉందన్న ఆరోపణపై తన కుమారుడు మోహనమురళిని సర్వారాయపేట పోలీసులు అరెస్టుచేసి 11 రోజుల పాటు అక్రమ నిర్బంధంలో ఉంచారని మురళి తండ్రి శ్రీ జి. హనుమంతరావు సాక్ష్యం చెప్పారు.

గుంటూరులో ఉన్న తన కుమారుడును గత సెప్టెంబరు 7వ తేదీన సర్వారాయపేట పోలీసులు అరెస్టుచేసినట్లు ఆయన చెప్పాడు. కోర్టుముందు హాజరుపరచమని పలు పర్యాయాలు కోరినప్పటికి పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించాడు.

మురళి తనతో చేతులుకలిపి భర్తను హత్యచేసినట్లు అంజమ్మ చెప్పినందుననే అతనిని అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్. జి. రామకోటేశ్వరరావు అన్నారని అయన పేర్కొన్నాడు.

పోలీసుల నిర్బంధంలో అంజమ్మ గూడా ఉన్నట్లు తనను తీసుకెళ్ళిన రోజు ననే మురళి గుర్తించినట్లు శ్రీ హనుమంతరావు తెలిపాడు.

తన కుమారుడిని అక్రమ నిర్బంధంలో ఉంచడాన్ని ఏ మాత్రం సహించనని పోలీసులను హెచ్చరించి, పోలీసు అధికారుల పై తత్తడి తెచ్చిన అనంతరం మురళిని విడుదల చేశారని అయన చెప్పాడు.

ఇంతవరకు 38 మంది సాక్షులను శ్రీ వెంగప్ప విచారించారు. విచారణను 15వ తేదీకి వాయిదా వేశారు.

జీవితభీమా సంస్థ సరికొత్త రికార్డు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14

జీవితభీమా సంస్థ ఎల్.ఐ.సి) హైదరాబాద్ డివిజన్ గత సంవత్సరం దక్షిణ మండలంలోని మిగిలిన డివిజన్లకంటే ఎక్కువ వ్యాపారం చేసి రికార్డు సృష్టించిందని సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్రీ వి.ఆర్. వేణుగోపాల్ వెల్లడించారు.

గత మార్చి 31 లో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఈడివిజన్ రు. 167 కోటు మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నప్పటికి రు. 202.21 కోట్లమేరకు వ్యాపారాన్ని చేయగలిగిందని ఆ యన విన్నవించారు.

దక్షిణ మండలంలో కిడుటివరకు హైదరాబాద్ మూడోస్థానంలో వుండేదనీ మొదటి రెండు స్థానాలు బెంగుళూరు, మద్రాస్కు దక్కేవనీ అయితే ఈసారి బెంగుళూర్ డివిజన్ కంటె రు. 18 కోట్లు ఎక్కువ వ్యాపారంచేసి ప్రథమస్థానాన్ని కైవశం చేసుకున్నామని అయన తెలిపారు.

ఈ డివిజన్లోని 30 బ్రాంచిల్లో 27 బ్రాంచీలు తమ లక్ష్యాలను అధిగమించాయని అయన అన్నారు. గ్రూప్ పథకాల్లో కూడా 106 పథకాలు అమలును పూర్తి చేసి ఈడివిజన్ కొత్త రికార్డును సృష్టించిందని అయన వెల్లడించారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా సరి కొత్త రికార్డులు సృష్టించాలని ఆశిస్తున్నట్లు మార్కెటింగ్ మేనేజరు శ్రీ ఎస్. సుబ్రమణ్యం చెప్పారు.

ఈఏడాది వికారాబాద్ జనగాం మహబూబాబాద్, సిరిసిల్ల, కోదాడ, భద్రాచలం నగరంలోని అమీర్ పేట బ్రాంచ్లో కొత్త బ్రాంచీలు ప్రారంభించనున్నట్టు అయన తెలిపారు.

సమితి అధికారులు, సర్పంచుల సవతి పోరు

జనగామ, ఏప్రిల్ 14

జనగామ సమితి సమావేశాలకు జిల్లా అధికారులు తరచు హాజరుకావడం లేదు. గతంలో అనేక పర్యాయాలు సర్పంచులు ఈ విషయంలో విరసన ప్రకటించారు. ఈనెల 9న జరిగిన సమావేశానికి కూడా పలువురు అధికారులు హాజరు కాకపోవడంతో సర్పంచులు ఆగిమీద గుగిలంలా భగుస మండిపడ్డారు. తమ ప్రశ్నలకు సరైన సమాధానాలు యిచ్చే అధికారులు రాకపోతే సమావేశాలు జరపడం నిరర్థకమని వారు భావించారు.

వరంగల్ జిల్లాలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం రూ. 14 లక్షల కేటాయించింది. ఈ నిధులోంచి జనగామ సమితికి గచ్చే కోటాలో అరు బోరింగులు వేయవచ్చునని, యిచ్చి ఏ మూలకూ సరిపోదని సమితి అధ్యక్షుడు శ్రీ జి. సర్వయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సమితి సత్యులమైన మనమంతా అవసరమైన నిధుల కోసం ముఖ్యమంత్రి వద్దకు వెళవలసిందేనని అయన ఆవేశం వెలిబుచ్చారు.

మేనెలాఖరు నాటికి అన్నిగ్రామాలలో కొత్త రేషన్ కార్డులు పంచుతానని డిప్యూటీ తహసీల్దారు శ్రీ ఖాన్ తెలిపారు. సమితిలో 11 గ్రామాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు జరపడంలేదు. అయా సర్పంచులు వినియోగ సరకుల వివరాలు సమర్పించకపోవడమే దీనికి కారణమని విద్యా విస్తరణాధికారి శ్రీ రాధాకిషన్రావు చెప్పారు. లింగాల ఘనపురం మంచినీటి సరఫరా పథకానికి రు. 3.7 లక్షలు, గచ్చెట పథకానికి ఏడులక్షలు మంజూరయ్యాయి. లింగాల ఘనపురంలో పని ప్రారంభమైంది. గచ్చెట పథకానికి పెండర్లు పెంచారని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ తిరుపతయ్య తెలిపారు.

వివిధ గ్రామాలకు అవసరమైన బోరింగు పైపుల వివరాలు అందజేస్తే జిల్లాకు చెందిన యితర శాసనసభ్యుల సహకారంతో ప్రభుత్వ నిధుల కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీ సరవింహారెడ్డి హామీ యిచ్చారు. గృహనిర్మాణం, మంచినీటి సరఫరా వంటి అనేక కార్యక్రమాలకు నిధులు లేవు. సర్పంచులు చేసిన తీర్మానాలకు అనుగుణంగా అధికార స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. ఇందువల్ల తాము ప్రజలనుంచి విమర్శలను ఎదుర్కోవలసి వస్తున్నదని పలువురు సర్పంచులు చేసిన వ్యాఖ్యలతో సమితి అధ్యక్షుడు (శ్రీ) సర్వయ్య ఏకీభవిస్తూ మన మంతా కలిసికట్టుగా నిరాహార దీక్షలు చేయడ మొక్కటే యిందుకు పరిష్కార మార్గంగా కనబడుతోందన్నాడు.

అంతకుముందు సర్పంచులు తమ గ్రామాల సమస్యలను ఏకరువు పెట్టారు. కంఠనవల్లి, కుందారం గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా కోసం సామగ్రి అంతా వచ్చినా పనిపూర్తి కానందుకు సర్పంచులు కటంకం కారెడ్డి అల్లం కానిరెడ్డి అంతోళన వ్యక్తం చేశారు. గత ఏడాది బోరింగు దాని మంజూరయితే ఈనాటికీ తవ్వలేదని అదవి శేఖరాపురం గిరిజన తండా సర్పంచు శ్రీ భీక్య విమర్శించారు. పాత బియ్యం బస్తాలో కిలో చొప్పున తక్కువగా వుంటున్నాయని నవాబుపేట సర్పంచు శ్రీ డి. రాంరెడ్డి ఆరోపించారు. మహిళా సహకార సంఘాలకు ద్యాంకులు దుకాణాలు యివ్వనందువల్ల నిత్యావసర వస్తువుల పంపిణీలో యిబ్బందులు ఎదురవుతున్నాయని సమితి కో ఆప్టెడ్ సభ్యురాలు శ్రీమతి కె. సుశీలాదేవీ బీటకోడూరు మహిళాసూపర్వైజరు అధ్యక్షురాలు శ్రీమతి పేమలతాదేవి ఫిర్యాదు చేశారు. (కం)

ఆర్. టి. సి. సూపర్వైజర్ల సంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 14:

ఎ. పి. ఆర్. టి. సి. సూపర్వైజర్స్ అసోషియేషన్ రంగారెడ్డి డివిజన్ మీటింగ్ టూరిస్టు హోటల్ జరిగింది.

శ్రీ వి. వి. దీక్షితులు అధ్యక్షత వహించారు. అసోషియేషన్ ప్రసిడెంట్ అయిన శ్రీ విద్యాసాగర్ సెంట్రల్ కమిటీ కాయింటు సెక్రటరీ శ్రీ కాయిబాబా సిటీ బస్స్టేషన్ అసోషియేషన్ సెక్రటరీ శ్రీ సి. రాజేశ్వరరావు ప్రసంగించారు.

కంట్రోలర్ల తక్షణ సమస్యలగురించి యింకా కొంతమంది మెంబర్లు కూడా ప్రసంగించారు.

శ్రీ పి. రాజేశ్వర్రావు వందన సమర్పణ చేశారు.

వెనుక లేదు. ముందు రాదు.

అందమైన కారినెట్లో అమర్చి, ఎంబసి, మాజిక్ లైట్, కండెన్సరు, ఆటోస్టాపు, ఆడనపుస్పీకరు యియర్ఫోన్సాకెట్లో ఎగుమతి నాణ్యతగల టూయిన్-వన్ ప్రతిగ్రామానికి, పట్టణానికి రు.180/- లకే (మా చెయిన్లింక్ పద్ధతిలో) సంపగలము. నడే మీ ఆర్డరు పంపుతూ మీ పేరు, అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయండి. అడ్వాన్సు అవసరంలేదు.

MASCOM ENTERPRISES [8]
12-G, Arjun Nagar, DELHI-110051.

CAREER PUBLICATIONS

		Rs. P.
1.	The Physiotherapist	—
2.	Careers in Commercial Secretarial Practice	1.50
3.	Careers in Air Transport	1.55
4.	Earn While You Learn	2.25
5.	Learn While You Earn	2.25
6.	Art for a Living	0.75
7.	Creating Your Own Job	1.95
8.	Careers in Banking Occupations	1.95
9.	Psychology for a Career	1.30
10.	History for a Career	1.50
11.	Admissions to M.B.B.S. at a Glance	2.00
12.	Careers for Agricultural Graduates & Allied Scientists (Revised)	2.05
13.	Careers in Communications	2.30
14.	U.P.S.C. Competitive Examinations	1.20
15.	Admission to Engineering (1st Degree Courses)	2.60
16.	Careers in Printing (Revised)	2.80
17.	Careers in Professional Management (Revised)	2.65
18.	Careers in Teaching (Revised)	2.25
19.	Careers in an Electric Supply Industry	1.90
20.	Craftsman as a Career 1	0.10
21.	Craftsman as a Career 2	0.10
22.	Craftsman as a Career 3	0.10
23.	Systems Analysts	—

Copies of the publications can be purchased from the
CONTROLLER OF PUBLICATIONS,
OLD SECRETARIAT, CIVIL LINES, DELHI-110054
Authorised Agents and various Employment Exchanges. Several of these are available in Hindi also.
Issued by:
Central Institute for Research & Training in Employment Service (DGE&T), Ministry of Labour, Government of India, Pusa, New Delhi-110012.
davp 84/398

వాతావరణం త్వరితంగా అంచనా

హైదరాబాద్, ఏప్రిల్ 14:

వాతావరణాన్ని అతి త్వరగా అంచనా వేసేందుకు "సిరటిక్ అపర్చర్రాడార్" (ఎస్.ఎ.ఆర్)ను అనంతపురం జిల్లాలో ప్రయోగించారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ (ఎన్.ఆర్.ఎస్.ఎ) ఈ ప్రయోగాన్ని గత సోమవారం నిర్వహించింది.

ఈ రాడార్ని శకటంలోవుంచి ప్రయోగించడం దేశంలో ఇదే ప్రథమం దీనిలో ఎరియల్ కెమెరాలను కూడ ఉపయోగించవచ్చు.

కెనడాలోని మెక్డోనాల్డ్ డేట్సెల్లర్ అసోసియేషన్ ఈ విధానాన్ని మరింత మెరుగు పరచింది. ఐ.ఎస్.ఆర్.ఒ ఎన్.జి.ఆర్.ఒ, ఒ.ఎన్.జి.సి ఐ మరియు రక్షణశాఖ విభాగాలకు ఈ రాడార్ ప్రయోగం ఉపయోగకరంగా వుంటుందని భావిస్తున్నారు.

బండితో లారీ ఢీ ఒకని మరణం

ఆళ్ళగడ్డ, ఏప్రిల్ 14

ఆళ్ళగడ్డ సమీపంలోని కడప-కర్నూలు రోడ్డులో వేగంగా వచ్చే లారీ ఎద్దులబండిని ఢీకొనడంతో బండిలోవున్న రామ్సింగ్, ఒకఎద్దు అక్కడికక్కడే మరణించాయి. బండి తునాతునకలైపోయింది. ఈ సంఘటన ఎనిమిదోతేదీ రాత్రి జరిగింది. ప్రమాదానికి కారణమైన లారీ ఆగకుండా వెళ్ళిపోయింది పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (కం)

మస్కులర్ డిస్ట్రోఫీ రోగులకు శుభవార్త

ప్రపంచమున అసాధ్య రోగమైన M.D. రోగమును అయుర్వేదంగా బాగు చేయుచున్న వైద్యవేత్త డా. కారంశెట్టి లక్ష్మీనారాయణ కడప చేరారు. ప్రారంభ స్థితిలోని M.D. రోగులను రెండునెలలో బాగుచేయుదురు. ఇతర దారుణ రోగులు కూడా వారిని చూడండి.

Dr K. L. NARAYANA,
ధన్వంతరి వైద్యశాల, అక్కాయపల్లి,
I.T.I. వద్ద, కడప-516 003.

రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

1984-85 సంవత్సరంలో దేశంలో రు. 74 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తయింది. ఇది ఒకరికార్డు 83.84 లో 13 కోట్ల 82 లక్షల బొగ్గు ఉత్పత్తయింది.

ఇందులో కోల్ ఇండియా లిమిటెడ్ ఉత్పత్తి 13 కోట్ల 8లక్షల టన్నులు. 83.84 సం॥లో కోల్ ఇండియా ఉత్పత్తి 12 కోట్ల 14 లక్షల టన్నులు బొగ్గుకు పంపబడింది కాగా వార్షిక నివేదికలో ఈ వివరాలు వెల్లడించారు.

1989-90 సంవత్సరంలో కోల్ ఇండియా ఉత్పత్తి 20 కోట్ల 60 లక్షల టన్నులకు చేరుకుంటుందని ఏడవ ప్రణాళికకు సంబంధించిన బొగ్గు, లిగ్నైట్ కార్యక్రమ బృందం అంచనా వేసింది. అలాగే సింగరేణి కాలరీలో రెండు కోట్ల 40 లక్షల బొగ్గు ఉత్పత్తి చేయగలనని అంచనా వేశారు.

ఎడవ ప్రణాళికలో బొగ్గు ఉత్పత్తి రంగానికి రు. 10,670 కోట్లు, లిగ్నైట్కు రు. 3740 కోట్ల కేటాయింపులు జరగవచ్చు.

1984-85 సంవత్సరంలో సైదేపల్లి లిగ్నైట్ కార్పొరేషన్ లిగ్నైట్ ఉత్పత్తిలో కొత్తరికార్డు సృష్టించింది. అలాగే విద్యుత్పాదనలో, యూరియా ఉత్పత్తిలో కూడా రికార్డు సాధించింది.

1985 సం॥లో ప్రభుత్వం 12 బొగ్గు గనుల ప్రాజెక్టులను ఆమోదించింది.

సోవియట్ రష్యా వ్యవస్థలో మార్పులు

మాస్కో, ఏప్రిల్ 14

సోవియట్ యూనియన్ కొత్త నాయకుడు శ్రీ మైఖేల్ గోర్బచెవ్ రంగ ప్రవేశంతో అదేశం పైభాగాలో పాలనావ్యవస్థలో మార్పులు వస్తాయని ఆశించిన పాశ్చాత్య పరిశీలకులు అశలు పరించేస్తే తన్నిస్తున్నది.

శ్రీ గోర్బచెవ్ మూడురోజులక్రితం పరిక్రమల మేనేజర్ల సమావేశంలో చేసిన ప్రసంగ పాఠాన్ని సోవియట్ పత్రికలు పూర్తిగా ప్రచురించాయి.

సోవియట్ వ్యవస్థలో లోపాలు గురించి శ్రీ గోర్బచెవ్ నిర్మొహమాటంగా ఈ ప్రసంగంలో పేర్కొనడం ఒక విశేషంగా చెప్పుకుంటున్నారు.

ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలో సాధిస్తున్న అభివృద్ధికి అసంతృప్తికరంగా లేదని శ్రీ గోర్బచెవ్ తన ప్రసంగంలో చెప్పారు. ప్రజలకు అత్యవసరమైన వస్తువులను, కాలం చెల్లిన, చౌకబారు వస్తువులను తయారు చేసే ఫాక్టరీలు లాభాలు ఎలా చేసుకోవడం ఎలా సాధ్యపడుతున్నదని అయన ప్రశ్నించారు. ఇది సోవియట్ ఆర్థిక వ్యవస్థలో వున్న లోపాల్లో ఒక సంప్రదాయక అని అయన అన్నారు.

"ఏమీ చేయని వాడికి తిండిలేదు" అనే పాత కమ్యూనిస్టు సూత్రానికి శ్రీ గోర్బచెవ్ కొత్త భాష్యం చెప్పారు ఆధునిక అవసరాలకు తగిన స్థాయిలో వస్తూత్పత్తి చేసేవారికి కొన్ని ప్రయోజనాలు పొందే హక్కు ఉన్నదని, ఏ ఫాక్టరీ అయినా ఇందుకు విరుద్ధంగా నడుస్తుంటే దాని పరిణామం కార్మికులు కూడా అనుభవించి తీరాలని అయన అన్నారు.

వేతన కార్యదర్శుల సమ్మెకు మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14:

వేతన కార్యదర్శులు కొనసాగిస్తున్న సమ్మెకు రాష్ట్ర బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్, రాష్ట్రబ్యాంకు ఉద్యోగుల యూనియన్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్ల యూనియన్, ఫ్యాప్టో మొదలయిన సంస్థలు మద్దతును ప్రకటించాయి.

గత ఏడు రోజులనుంచి విరాహారదీక్ష చేస్తున్న వేతన కార్యదర్శుల నాయకులు శ్రీ యు తులు ఎ జగన్మోహనరావు, పి. జనార్దనరావుల ఆరోగ్య పరిస్థితిని ఆయా యూనియన్ల నాయకులు పరామర్శించారు.

రాముని భూమిని నమ్మిన పోతన

కోవెలకుంట, ఏప్రిల్ 14:

భక్తపోతన రాముని, భూమిని నమ్మిన నిరాడంబరుడని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి సభ్యుడు శ్రీ అళావాది ప్రభాకరావు కళా కుసుమార్చన ద్వితీయ వార్షికోత్సవంలో పేర్కొన్నారు. పోతన దిగంబర్థ కామ మోక్షలకు పరస్వతినే నమ్మి కొలిచాడని అయన నిర్ధారించారు. "పోతన భాగవతాన్ని" అనే అంశంపై ప్రధానోపన్యాసం చేసిన శ్రీ అళావాదికి ముఖ్య అతిథిగా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కె రామచంద్రారెడ్డి జిల్లాకుముద్వతి పురస్కారం ప్రదానం చేశారు. 116లు యిచ్చి, దుర్భాలుపడకుండా పనిచేస్తున్నారు అనగానపల్లె జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. శ్రీ జి లక్ష్మీనరసయ్య కృతజ్ఞతలు తెలిపారు. (కం)

హెూడ్ జా మృతి

టిరన్, ఏప్రిల్ 14

అల్బేనియా నాయకుడు. స్టాలిన్వాది ఎన్వర్ హోడ్జా మరణించారు. అయిన వయస్సు 76 సంవత్సరాలు.

నివాసం కోసం జర్మన్ స్త్రీలతో ఉత్తుత్త పెళ్ళిళ్లు

ఎల్బిపు జర్మనీలో విరవధికంగా నివాసం ఉండేందుకుగాను, విదేశీయులు అంతకంతకు ఎక్కువమంది ఉత్తుత్తి పెళ్ళిళ్ళు చేసుకుంటున్నట్లు తెలియవస్తోంది.

ఆ మాదిరి కాంట్రాక్టు పెళ్ళిళ్ళకు 10, 12 వేల మార్కులవరకు వాడవల్లింద దాకి సిద్ధమవుతున్నారు.

ఆ పెళ్ళిళ్ళు చట్టబద్ధమేమీకాదు. పెళ్ళి అంతర్యం తెలియడానికి అవకాశం లేదు. అలాంటి పెళ్ళిళ్ళు ఎన్ని జరుగుతున్నాయో తెలియదు. ఒక్క హోంబర్గ్లోనే ఏటా 100 జరుగుతున్నాయని అధికారన్నారు. ఇక దేశమంతా అది పేలసంఖ్యలో ఉంటుంది.

నివాస నిబంధనలు కఠినం కావడంతో బయోపా వెదుపం కాజ్యాలవారు ఎక్కువగా తూమాదిరి పెళ్ళిళ్ళకు సిద్ధమవుతున్నారు.

మరి ఈ పెళ్ళిళ్ళను గుర్తించేదెట్లా? హోంబర్గ్ అధికారి ఒకరు ఇలా అంటారు:

కొత్తగా పెళ్ళయిన విదేశీయుని వీసా ఎప్పుడుండని అడుగుతాం. అతడు సరిగా చెప్పలేకపోయినా, దంపతులిద్దరు కలిసి ఉండడంలేదని తెలిసినా, డబ్బు లేకుండా మారిందని తెలిసినా అది ఉత్తుత్తి పెళ్ళి అనే అభిప్రాయానికి వస్తాం- అని అయన వివరించారు.

ఇక ఈ పెళ్ళిళ్ళ ఏర్పాటు దాదాపు నేరంలాగానే ఉంటుంది. పాలనగరాల్లో పదువుల తరువు ఎంతట్లు ఉంటారు. అంతకుముందు పెళ్ళిళ్ళు చేసుకున్న విదేశీయులు చిట్కాలు చెప్తారు ఈ పెళ్ళిళ్ళ వ్యవహారంలో సిద్ధహస్తులయిన లాయర్లు కూడా ఉన్నారు.

ఈ దేశంలో నిరుద్యోగం అధికంగా ఉన్నప్పటికి, విదేశీయులకు యీ విధంగా ఈ పెళ్ళిళ్ళ ద్వారా నివాసం ఉండే అవకాశం ఉంది.

పదువులకు చెల్లింపు 4.6 వేల డి.ఎం.లు. దళారీ 2 వేలు, పెళ్ళి సాక్షులకు 2 వేలు ఇలా ముడుపులుంటాయి.

పదువులకోసం వెదుకోవ్వనవసరం లేదు వీరుల్లోకే వచ్చి నిలుస్తారు. లేదా దళారీలు తగులుతారు అని హోంబర్గ్ పోలీసుశాఖకు చెందిన హర్బాల్డు పెస్కీ చెప్పారు.

ఈ పదువుల్లో చాలామందికి నిలకడ ఉండదు. సుదీర్ఘమైన వ్యసనం ఉంటుంది. అయితే రాజకీయ ఉద్దేశాలతో విదేశీయులను పెళ్ళికి సిద్ధపడే మహిళలు కూడా ఉంటారు. "భర్తతో ప్రసంగానికి మీరు దొరికితే సాయపడదామ్ తే ఒక విదేశీయుని పెళ్ళాడింది" అంటూ పత్రికల్లో చిన్న ప్రకటనలు కూడా కనిపిస్తుంటాయి.

దళారీలు తగినవసతులు కూడా చేస్తుంటారు. పదువులను ఎత్తుకుపోయే వారున్నారట.

ఇలా పెళ్ళిళ్ళకు సిద్ధపడే విదేశీయులకు చాలామందికి వారిదేశాల్లో పెళ్ళి అయిఉంటుంది. ఇక్కడ పెళ్ళి జరగాలంటే కామ అనివాహితులమని పట్టి పేటు రేవాలి. అందువల్ల ఈమాదిరివాళ్లు దెన్నాడ్కు పెళ్ళి పెళ్ళి చేసుకు వస్తారు. అక్కడ ఇంత ఇచ్చిరంగా వత్రాలు అడగడు.

ఇప్పుడు ఈ వ్యవహారం లండన్లో ఎక్కువయిందని హోంబర్గ్ అధికార్లంటున్నారు. అక్కడ దొంగ దస్కతులు చేసే నిపుణులు, ఈ దళారీలతో కలసి వ్యవహారాలు నడుపుతుంటారట.

ఈ పెళ్ళిళ్ళవల్ల నష్టమేమిటో జర్మన్ మహిళకు కొంత అవగాహనగా తెలిసి వస్తుంటుంది. పెళ్ళయిన తర్వాత ఏదాదయినా జరగనిదే విడాకులకు అవకాశంలేదు. ఈ లోపున ఆ విదేశీయులకు ఉద్యోగం దొరకకపోతే చట్టం ప్రకారం ఈ భార్యలు వారిని పోషించాలి.

ఈ భర్తలకూ ఇబ్బందే. భార్యల ఇష్టానికి విరుద్ధంగా వుంటే. వారు పోలీసులదగ్గిరకు పోయి, ఇతడి నివాసపు పర్మిటుకు ఎసరు తెస్తారు.

ఈ పెళ్ళి గుట్టురట్టయితే ఆ విదేశీయుని పని కాలేదు. పెళ్ళయినా కూడా ఆతణ్ణి దేశంనుంచి పంపివేయడానికి అధికారం ఉంది. ఇక ఆతడిపని అవ్వటం ఖాయమే!

మన రైల్వే ప్రగతియే మన దేశ ఆర్థిక ప్రగతి



భారతీయ రైల్వేల తలమానికము పూర్వపు అన్ని రికార్డులను అతిక్రమించింది.

1984-85 ఆర్థిక సంవత్సరములో ఆగ్నేయ రైల్వే ఉత్పత్తి సరుకులందు కొత్త అధ్యాయాన్ని అర్థించే వస్తు రవాణా రేట్లయం 79.5 మిలియన్ల టన్నులకంటే కూడుకే గా, మొత్తానికి 84 మిలియన్ టన్నుల వస్తు రవాణా జరిగింది. భారతీయ రైల్వేలు జరిగిన 2 కోట్ల మిలియన్ల టన్నుల అదనపు సరుకు రవాణాలో ఆగ్నేయ రైల్వే వాటా 33.68%—అనగా ఇతర రైల్వేలన్నీ కలిసి జరిపిన పనంత.

కొలత పంగ్రహములకు కొలత రైల్వే

S.E. RAILWAY

ఆగ్నేయ రైల్వే

Advtnr/SER/185

త్యాగశీలవమ్మా, మహిళా...

డామస్కస్, ఏప్రిల్ 14:

తన ప్రజలు నానా అగచాట్లు అనుభవిస్తున్నారు. శత్రువుల రక్షణ దాహాన్ని సాటి స్త్రీలకాదు, అబంధులు ఎడుగని పసి బిడ్డలు. కాటికి కాళ్ళు చాచుకున్న ముదుసళ్ళు తీర్చుతున్నారు. ఇ కొక్కక్షణం కూడా వారి అక్కరు దినలుకనే ఓపిక నాకులేదు

మతం పట్ల మార్క్స్ భావాలు: చైనాలో వైముఖ్యం

బీజింగ్, ఏప్రిల్ 14: మతం మత్తు మందేమీ కాదు చైనా ప్రగతికి అది అవసరం, వివక్షారహితంగా మత విలువలను నిందించడం అనవసరం. ప్రమాదకరం కూడా — అని చైనా ప్రముఖుడు జావ్ పూసన్ బాహాటంగా ప్రకటించాడని చైనా వార్తాసంస్థ వెల్లడించింది.

అయన ఒక సీనియరు చైనా ప్రముఖుడు మతవిషయాలలో నిపుణుడు. చైనా సాంఘిక శాస్త్రాల అకాడెమి మాజీ డిప్యూటీ కార్యదర్శి. ఆ అకాడెమి మత పరిశోధనా విభాగ డిప్యూటీ నాయకుడు. చైనా ప్రజల రాజకీయ సంప్రదింపుల సభ సభ్యుడు. గత బోధివారం ముగిసిన సభ సర్వసభ్య సమావేశంలో అయన ఈ విషయం స్పష్టం చేశాడు.

ప్రతి జాతి అధ్యాత్మిక నాగరికతలోను మతం ఒక భాగం, దానిని గురించి మనకు వైజ్ఞానికమైన అవగాహన పెరగాలి అని అయన అన్నాడు.

ఏ జాతి సాహిత్యము, కళలు, శిల్పము, తత్వము, నైతికత, సంప్రదాయాలు, జీవన విధానములందయినా మతం యొక్క ప్రభావం ఎంతో కొంత ఉంటుంది. మతం జాత్యాతీతంగా కేవలం మత్తు మందనే భావం వైజ్ఞానికమూ కాదు సమగ్రమూ కాదు అని అయన వివరించాడు.

అయన చేసిన ఈ ప్రకటన అధునిక కమ్యూనిజానికి మూల పురుషుడైన కారల్ మార్క్స్ 1843లో వ్రాసిన భావాలకు వ్యతిరేకం. "మతం అనేది పీడిత ప్రజల నిట్టూర్పు హృదయం లేని ప్రపంచపు మనోభావం. ఆత్మసూన్య పరిస్థితుల ఆత్మ. ప్రజల పాలిట మత్తు మందు" అని మార్క్స్ వ్రాశాడు.

చైనా కమ్యూనిస్టులు మార్క్సిజం తమకు ప్రధాన మార్గదర్శియే గాని, మార్క్స్ భావాలన్నవి చైనాకు అంగీకరించ కావు అంటాడు.

"సోషలిస్టు నిర్మాణం కోసం చైనాలోని మతవిశ్వాసులందరిని సమైక్య పరచడం సాధ్యము అవసరమునకు రెండవదాన్ని కమ్యూనిస్టు పాలన బలపరుచేసింది" అని జావ్ అన్నాడు.

మత విశ్వాసపరులను కించిత్తైనా వారు సోషలిస్టుమార్గాన్ని మనస్ఫూర్తిగా అనుసరించరు అని కూడా అయన అన్నాడు.

కమ్యూనిస్టులు దుర్భరాదనలను అనుమతిస్తారు అయితే మతం మార్పిడీలను నిషేధిస్తారు. మత కార్యకలాపాలను తనిఖీ చూస్తారు.

103 కోట్ల ప్రజలు గల చైనాలో బౌద్ధం. టావ్ ఇజం. ఇస్లాం, కాథలిక్కు మతం గదిలను క్రైస్తవ మతాలను అవలంబించే 2 కోట్ల మంది ఉన్నారని ప్రభుత్వ మత వ్యవహారాల శాఖ అంటుంది.

1966-76 సాంస్కృతిక విప్లవంలో ప్రభుత్వం అన్ని మత విధానాలను నిషేధించింది.

కార్డినల్ డైమెనిస్ (విలిప్పైన్స్) మదర్ తెరిస్సా (కలకత్తా) వంటి కాథలిక్ ప్రముఖులను చైనా అతిథ్య మిచ్చినప్పటికి, తన దేశంలోని కాథలిక్కులు వాటికన్ పట్ల వినయ విధేయతలను అనుమతించడు అని రాయిటర్ తెలుపుతోంది.

రోమ్‌లో అనుబంధంలో ఉన్నందుకు కాథలిక్ ప్రిస్టులబృందం జైలులో పెట్టబడింది.

5 ఉపఎన్నికల్లో ఇం.కాం. ఓటమి భాయం: ఉపేంద్ర

గుడివాడ, ఏప్రిల్ 14: ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వం విభక్షణ కొనసాగించినట్లయితే అటు పార్లమెంటులోనూ వెలుపల ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం సాగించక తప్పదని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు శ్రీ సర్వారాయుడు ఉపేంద్ర కేంద్రాన్ని హెచ్చరించారు.

గుడివాడ అసెంబ్లీ ఉపఎన్నికల సందర్భంగా ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఎర్పాటైన సభలో ప్రసంగిస్తూ గత ఏడాది విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి 450 కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం 250 కోట్లు మాత్రమే కేటాయించడంపట్ల ఆందోళన జరిగిందని, ప్రాజెక్టు రైల్వే లైనుల నిర్మాణాలకి నామమాత్రపు కేటాయింపులు జరిగాయని కేంద్ర ప్రభుత్వ సంస్థలను రాష్ట్రం నుంచి తరలించేందుకు ప్రయత్నాలు చేయడం, వీటినన్నిటిని ప్రజలు సహించబోరని కూడా అయన అన్నాడు.

తమంతే తెలుగుదేశం పార్టీ విజయాలపై జాలు చెప్పిన జోస్యం వలించినట్లుగానే రాష్ట్రంలో జరగనున్న అయిదు ఉప ఎన్నికలలో కూడా కాంగ్రెస్ (ఐ) పరాజయం కాయమన్నారు.

ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ ఆర్. టి. కోటయ్య ప్రసంగిస్తూ రాజకీయ వైతన్యానికి కలయపైన ఈ నియోజకవర్గ ప్రజలు రానున్న అసెంబ్లీ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ కోటగిరి చౌదరికి ఓటు చేయాలని చెప్పారు.

రాష్ట్ర హోంమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు సామాన్య మానవునికి తూచు, గుర్తు, నీడ కల్పించడమే తెలుగుదేశ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సమగ్రతకోసం ప్రభుత్వం నిరంతర కృషి జరుపుతుందని అన్నారు.

అనంతరం శ్రీ ముద్రగడ పద్మనాభం ప్రసంగించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సుందర సత్యనారాయణ ప్రసంగిస్తూ శ్రీ రాని కోట రుద్రి చౌదరిని గెలిపించి శ్రీ ఎన్.టి.ఆర్. పట్ల, తెలుగుదేశం ప్రభుత్వంపట్ల గల తమ ఆదరణను ప్రపంచానికి మరోసారి ఋజువు చేయాలన్నారు.

కానసమందలి సభ్యులు శ్రీ కమ్మిలి నికల్, ముదినేపల్లి కానసనసభ్యురాలు శ్రీమతి ఎర్నేని సీతాదేవి, ఇందుకు కానసనసభ్యులు శ్రీ వడ్డి రంగారావు అవనిగడ్డ కానసనభ్యులు శ్రీ సింహాద్రి సత్యనారాయణ, ఉయ్యూరు కానసనభ్యులు శ్రీ అన్నె బాబూరావు, తదితరులు కానసనభ్యులు శ్రీ దేవినేని రాజశేఖర్, గన్నవరం కానసనభ్యులు శ్రీ మూల్పూరి బాలకృష్ణ, సి. పి. ఐ. నాయకులు శ్రీ కె. నాగేశ్వరరావు, సి. పి. ఎం. నాయకులు శ్రీ పుట్టగుంట మల్యారావు, టి. డి. పి. నాయకులు శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు జనతానాయకులు శ్రీ ఎం. మోహనరావు ప్రభృతులు ప్రసంగించారు.

అభ్యర్థి శ్రీ కోటగిరి చౌదరి మాట్లాడుతూ 30 సంవత్సరాలనుండి ఇతరుల కోసం కాసు పట్లు అడిగానని ఈసారి అన్న కోరిన మేరకు నేను పోటీ చేస్తున్నానని తనకి ఓటుపేసి గెలిపించవలసిందిగా అయన ఓటర్లను అభ్యర్థించారు.

తొలుత నియోజకవర్గ అధ్యక్షులు శ్రీ వీరభద్రరావు స్వాగతం పలకగా, గుడివాడ పట్టణ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ అలి వందన సమర్పణ చేశారు. (క)

పద్మశ్రీ ఎం. ఎస్. గోపాలకృష్ణన్ వయొలిన్ కచేరీ, ప్రపంచం సీతారాం వేణుగాన కచేరి దృశ్యాలు.

వరంగల్‌లో సద్గురు త్యాగరాజ ఆరాధనోత్సవాలు

వరంగల్, ఏప్రిల్ 14: జనప్రియ గాన సభవారే కాకతీయ మెడికల్ కాలేజి ఆడిటోరియంలో యిటీవల మూడు రోజులపాటు నిర్వహించిన సద్గురు త్యాగిరాజ ఆరాధనోత్సవాలు సంగీత ప్రియులను పారవశ్యంలో ముంచెత్తి తన్మయులని చేశాయి.

జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ ఐ. పాండురంగారావు ఉత్సవాలను ప్రారంభిస్తూ మన కళావారసత్వాన్ని, ముఖ్యంగా కాత్రీయ సంగీత సంప్రదాయ రీతులను పరిక్షించుకోవాల్సిన అవశ్యకతను ఉగ్గడించారు. అ తర్వాత ఢిల్లీ ప్రఖ్యాత కర్నాటక సంగీత విద్వాంసుడు ప్రొఫెసర్ టి.ఆర్. సుబ్రమణ్యం కచేరీ జరిగింది. అయన దాదాపుగా అన్ని రాగాలను రసజ్ఞ హృదయ రంజకంగా అలాపించి ప్రేక్షకుల మన్ననలకు పాత్రులయ్యారు. మృదంగ వాయిద్యకారుడు శ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు ఒక దశలో పదిహేను నిమిషాలపాటు తన్మయత్వంతో చేసిన మృదంగం మీద అద్భుత లయ విన్యాసం ప్రదర్శించాడు.

వయొలిన్ వాద్య సామ్రాట్ పద్మశ్రీ ఎం.ఎస్. గోపాల కృష్ణన్ వయొలిన్ సోలో కచేరీ సంగీత ప్రియులను రసనందాన్లో ముంచెత్తించింది. డాక్టర్ ప్రపంచ సీతారాం వేణుగాన కచేరీలో హంసధ్వని, హిందోళ రాగాలు ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశాయి. శ్రీ అన్నవరపు రామస్వామి శ్రీ వి. కమలాకరరావు వయొలిన్, మృదంగ వాయిద్యాలతో సహకరించారు.

ముగింపు సమావేశంలో కళాప్రపూర్ణ బాలాంత్రపు రజనీ కాంతరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయన త్యాగరాజ కృతులు, ముత్తుస్వామిదీక్షితులు వంటి వాగ్గేయకారుల కీర్తనల గురించి, త్యాగరాజ ఆరాధనోత్సవాల ప్రాధాన్యం గురించి సోదాహరణంగా వివరించారు. గానసభ కార్యదర్శి శ్రీ వి. ఎల్. నరసింహారావు శ్రీ రజనీ కాంతరావును నూతన సస్త్రాలతో సత్కరించారు. అధ్యక్షులు శ్రీ వి. హరహరరావు అధ్యక్షత వహించగా శ్రీ ఎస్.ఎస్.వి. శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

అమెరికా వైఖరిపట్ల రష్యా దిగ్భ్రాంతి

మాస్కో, ఏప్రిల్, 14: యూరప్‌లో మిసైలను కీలక ప్రాంతాలలో ఏర్పాటు చేయరాదన్న సోవియట్ నిర్ణయంపట్ల అమెరికా యూరప్‌లో ఏర్పాటు చేస్తున్న చర్యలను ప్రతీకార చర్య తీసుకోరాదన్న తన నిర్ణయంపట్ల అమెరికా ప్రదర్శిస్తున్న వ్యతిరేక వైఖరిక రష్యా పాలిట్‌బ్యూరో తన దిగ్భ్రాంతి ప్రకటించింది.

అమెరికా మిసైల్ ఏర్పాటుపై మారటోరియం ప్రకటించడం కేవలం ప్రచారం కోసమేనని అందువల్ల శాంతి జరోపాలో క్రుయిస్. పెరిషింగ్ మిసైల్స్ ఏర్పాటు చేసే అమెరికా కార్యక్రమం మారబోదని వైట్‌హౌస్ చేసిన వ్యాఖ్యాన్ని పాలిట్ బ్యూరో విమర్శించింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి గార్బచేవ్ చేసింది, సుహృద్భావ నూతన అనీ అది నిర్మాణాత్మకమైనదనియనేక దేశాలు క్లాసిం దాయనీ గుర్తు చేసింది,

అయితే పాలిట్ బ్యూరో చేసిన ఈ ప్రకటన ప్రధానంగా సద్దుబాటు ధోరణిలోనే ఉందిగాని అందులో కరకుదనం కనిపించదని, దీనికంటే రష్యా సందర్శించిన అమెరికన్ కాంగ్రెస్ వారితో శ్రీ గార్బచేవ్ అన్న మాటలే కరకుగా ఉన్నట్లు అనిపిస్తోంది, తమ మారటోరియంకు అమెరికా ఇచ్చిన సమాధానం జెనీవాలో అంతరిక్ష ఆయుధాలు అణ్వాయుధాల అదుపు పరిమితులపై జరిగే చర్చలపట్ల అదేగా పేర్కొన్నది,

మహబూబ్‌నగర్ జిల్లాలో పోస్టల్ సౌకర్యాల ప్రగతి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14

మహబూబ్‌నగర్ జిల్లాలో పోస్టల్ సౌకర్యాలను మెరుగుపరచడానికి అనేక చర్యలను తీసుకోవటం జరుగుతున్నదని ఆంధ్రప్రదేశ్ విభాగం అదనపు పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ వి. సైదులు నేడిక్కడ తెలియచేశారు. గద్వాల్, మహబూబ్ నగర్‌లలో ఉన్న తపాలా కార్యాలయాలు ప్రజల సౌకర్యార్థమై రాత్రి 8 గంటలవరకూ తెరచి ఉంచుతారని చెప్పారు. హైదరాబాదునుండి మహబూబ్ నగర్‌కు రెండవ డెలివరీ ఎర్పాటు చేయడానికి తగిన ఆదేశాలు త్వరలో జారీ అవుతాయని శ్రీ సైదులు అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఉదయాన్నే లెటర్ బాక్సులను క్లియర్ చేసే సదుపాయం కూడా ప్రవేశపెట్టబడుతుంది, మహబూబ్ నగర్‌లో పోస్టు చేసిన లెటర్లు అదేరోజున హైదరాబాదులో బట్వాడాఅయ్యేలాగా చూడడానికికూడా తగిన ఏర్పాటు చేస్తున్నాడు, మహబూబ్‌నగర్‌లోని ప్రధాన తపాలా కార్యాలయం భవనాన్ని త్వరలోనే విస్తరింప చేస్తారని కూడా శ్రీ సైదులు వివరించారు

"అతి రహస్యం"

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:

ఒకానొక విషయాన్ని అధ్యయనం చేయడానికి అమెరికా కాంగ్రెస్ ఒక సంఘాన్ని వేసింది. అయితే ఆ అధ్యయన సారాంశం అతి కీలకమైంది కావడంతో దానిని కాంగ్రెస్ సభ్యులకే తెలియకుండా చేశారు.

అత్యంత ఉన్నతస్థాయిలో అతి రహస్యంగా అమెరికా "స్ట్రాటజిక్ కమాండ్ అండ్ కంట్రోల్ యంత్రాంగం"పై జరిపిన ఈ అధ్యయనంలో ఏమి తేలిందన్నది "తెలుసుకోదగ్గవారికే" తెలియచేయాలని, అలాంటివా క్రిందికి కాంగ్రెస్ సభ్యులేకాదు, పెంటగన్ ఉన్నతాధికారులు కూడా చాలామంది రారు, అమెరికా భద్రతకు సంబంధించిన విషయాలు అంత రహస్యమైనవి.

ఆఫీస్ ఆఫ్ టెక్నాలజీ అసెస్‌మెంట్ (ఓ. టి. ఏ) ఈ అధ్యయనం జరిపింది. దీనివల్లను ఏమి చేయాలన్నది పెద్ద ప్రశ్నగా తయారయింది. అంత కీలకం కాని సమాచారాన్ని అనవసరంగా వెల్లడించడమో, లేక గట్టు నిర్ణయ చదవడానికి కాంగ్రెస్ సభ్యుల్ని అనుమతించడమో ఆ సంస్థ చేయాల్సి ఉంటుంది.

అమెరికా స్ట్రాటజిక్ కమాండ్ అండ్ కంట్రోల్ యంత్రాంగం సామర్థ్యాలు, లోపాలుగురించి బ్రూస్‌బ్లెయిర్ జరిపాడు. వాటిగురించి ఒక జాబితా తయారుచేశాడు, ఈ జాబితాను మరొకడు పరిశీలిస్తాడు, అప్పుడు ముందుకు ఏ అనుసరించవలసిన పైకిదులు, తీసుకోదగు చర్యలు అప్పుడు వెల్లడి కాగలవు.

కావలి మునిసిపాలిటీని రద్దు చేస్తారా?

కావలి, ఏప్రిల్ 14: నెల్లూరు మున్సిపాలిటీ తర్వాత- ఇక కావలి మునిసిపాలిటీ "అనేవార్త కావలిలో వినవస్తోంది. సాధారణ బడ్జెట్ సమావేశం జరిగిన అనంతరం అయిదుగురు మునిసిపల్ కౌన్సిలర్లు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారని, అందులో ప్రస్తుత మున్సిపల్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కూడా ఉన్నారని తెలుస్తోంది. పారిశుద్ధ్య విషయంలోనూ, నామినేషన్ల పనిలోనూ, ఎలెక్ట్రికల్ సామాన్ల కొనుగోలు విషయంలోనూ ప్రభుత్వం, విచారణ జరిపించాలని, కావలి మున్సిపాలిటి సరియైన పంథాలో పోవడంలేదు అని ఐ. ఎ. ఎస్ శే, కావలి మునిసిపాలిటీని రద్దుచేయవలెనని యీ కౌన్సిలర్లు ప్రభుత్వాన్ని అభ్యర్థించారని తెలుస్తోంది. ఇంకా మరి కొంతమంది కౌన్సిలర్లు తమను సమర్థిస్తారని ఒక కౌన్సిలర్ చెబుతున్నాడు.

ఈసారి ఎలక్ట్రిక్ సామగ్రి కొనుగోలుకు, రెండు లక్షల రూపాయలు కేటాయించినట్లు తెలిపాడు, పోయిన సంవత్సరం కూడా బ్యూటీ బైట్ల కొనుగోలుకు ఎంతో డబ్బు ఖర్చు చూపించాడు. కాని ఒక కౌన్సిల్ సమావేశంలో లైట్లు ఎక్కడెక్కడ వేశారో చూపించండి అని శ్రీయుతులు పేరూరి నటరాజయ్య, శ్రీ బలువాది సత్యనారాయణలు ప్రశ్నించగా, లైట్లకు సంబంధించిన అధికారులు నుంచి సమాధానం రాలేదు.

ఈ సారి సమావేశంలో, ప్రాధాన్యత విషయం కూడా చిమ్మకు వచ్చిందని తెలిసింది. అయుర్వేద ఆసుపత్రికి సంబంధించిన వైద్య సిబ్బందికి జీతం, కడుపు భత్యం కలిసి దాదాపు అరవై మూడువేల రూపాయలు సంవత్సరానికి కాగా, ముందులు మాత్రం నాలుకు అరువేల రూపాయలకు కొనబడతాయి అనే విషయం కొందరు సభ్యుల ఆగ్రహాలకు గురి అయిందని తెలుస్తోంది, ముందులకు ఇంత కొద్ది మొత్తాన్ని కేటాయిస్తే, ఇక పేదలకు వైద్య సదుపాయం ఎలా అందుతుందో అర్థంకావడంలేదని ఒక సభ్యుడు వ్యాఖ్యానించాడు.

పోయినసారి రెండు లక్షల దాకా, విద్యుత్ సామగ్రికి బిల్లు పెట్టామన్నారు. పోయినసారి ఏమేమి కొనుగోలు చేశారు అంటే సంతాయిక యివ్వలేదు, ఇక మనకి వివరాలు తెలియచేయవలసి ఉంటుంది. మనం సభ్యులుగా కొనసాగడం ఎందుకు? అని కొందరు కౌన్సిలర్లు సమావేశం మంచి బయటకు వెళ్ళిపోయారని తెలుస్తోంది.

ప్రజలలో కూడా కొంత అసంతృప్తి యీమధ్య దాగాకలిగింది, స్ట్రీట్ లైట్ వద్దకు కింద ఎంతో డబ్బును మున్సిపాలిటి ఇచ్చి పెడుతోంది, కాని దానికి, ఒకటి లేదా రెండు అడుగుల దూరంలోనే పెట్టిన లేదు దగ్గర నిర్మాణం ప్రస్తుతం సాగుతోందని, కొందరు ఫిర్యాదులు చేస్తున్నారు.

పారిశుద్ధ్యం సంగతి అధ్వాన్నంగావుంది, మురికి కాలువలలో మురికి ఎప్పుడూ పేరుకుపోయి వుంటుంది, ప్రజలే చందాలు వేసుకొని వీధివారి ద్వారా, ఆ మురికిని తీసివేయిస్తూ వుండటం కావలిలో సర్వసాధారణంగా కనిపించే విషయమే.

ఈమధ్య మరొక సమావేశంలో, కావలిలో కూరగాయల మార్కెట్టు వేలం పాట విషయం వచ్చిందట. పోయిన సంవత్సరం తన్నా యిసారి దాదాపు రెండింతలు యీ వేలంపాటలో వచ్చిందట. ఈ విధంగా మున్సిపాలిటికి లాభంవచ్చిందా, ఈ వేలంపాట విషయాన్ని అమోదించే విషయంలో కొందరు సభ్యులు తటపటాయించడం ఎందుకు జరిగింది అని కొందరు వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

అంతకుముందు ఒకమాట మున్సిపాలిటి వాడు ఉపయోగిస్తున్న ట్రాక్టర్, హిప్పో హల్లర్ విషయంకూడా కొందరు సభ్యులు సుదీర్ఘమైన ప్రకటన చేశారు.

ఉన్న ట్రాక్టర్‌కు ఎందుకు రిపేరు చేయించరు? అని, దానుగికు వేరే ట్రాక్టరును తీసుకోవలసిన అవసరం ఎమివచ్చిందని కూడా ప్రజలు తమలో తాము ప్రశ్నించుకోవడం జరిగింది. అదుదాదు క్లాత్ మార్కెట్, అన్నహార్డ్ క్లాత్‌మార్కెట్ కాంట్రాక్ట్స్ విషయం కూడ మున్సిపల్ కౌన్సిలర్‌లలో కొందరి వర్గానికి ఒకరంగా నిబంధనకు గురి అయినది కూడా వాస్తవమే.

దోమలను పెట్టింది వేరు కావలి. కాని దోమల నిర్మూలనానికి ఫాగింగ్ లాంటి యంత్రాన్ని తీసుకువచ్చే ప్రయత్నమే చేయలేదు పురపాలకులు.

దీనికితోడు ఎక్కువలు బజార్లలో స్వైర విహారాలు చేస్తున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నాయి. అందెలధ్వని సంగతి మున్సిపాలిటి ఆలోచన చేసినట్లేలేదు.

ఎక్కువమంది కౌన్సిలర్లలో కూడా మున్సిపల్ సమావేశాలలో చివరకవరకూ కూర్చొని విషయాలు తెలుసుకుందాం అనే ధ్యాస కనబడటంలేదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు. పాత్రికేయులకు ఎవరికి మున్సిపల్ సమావేశాల ఆహ్వానం రాకుండా వున్నందువల్లకూడా విషయాలు వెలుపటికి రావడంలేదేమో? (వి)

వేరుశనగ విస్తీర్ణం పెంగుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14:

ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రధానమైన వంటనూనెగా పరిణమించబడే వేరుశెనగ ముఖ్యంగా ఖరీఫ్ పంట కాలంలో వర్షాధారపు పంటగా వేస్తున్నారు రాయలసీమ ప్రాంతంలోని అన్ని జిల్లాల్లోనూ, తెలంగాణా ప్రాంతంలోని మహబూబ్ నగర్ జిల్లాలోనూ రాష్ట్రంలో 70 శాతం మేరకు ఈ పంట పండిస్తున్నారు. 1984-85 ఖరీఫ్ కాలంలో 13.50.000 హెక్టార్ల విస్తీర్ణంలో వేరు శెనగపంట వేస్తున్నట్లు అంచనా, గత సంవత్సరం ఇదే కాలంలో సుమారు కేవలం 13 లక్షల 31 వేల హెక్టార్ల విస్తీర్ణంలో ఈ పంట వేశారు. అంటే సుమారు 1శాతం పంట విస్తీర్ణంలో పెరుగుదల నమోదయింది.

ఖరీఫ్ కాలంలో మొత్తంమీద 8,44,600 టన్నుల వేరుశెనగపంట ఉత్పత్తి అవుతుందని అంచనా. గత సంవత్సరం 12 12,100 టన్నులు ఉత్పత్తి అయింది. అంటే 30 శాతం తడుగుదల అగుపిస్తున్నది. పంట ఎదిగి వచ్చే తడుగులో వర్షాభావ పరిస్థితులవల్ల దాదాపు అన్ని జిల్లాల్లోనూ పంట దిగుబడి తగ్గుతున్నట్లు భావిస్తున్నారు.

ఎదురు కాల్పుల్లో తీవ్రవాదుల మృత

హైదరాబాద్, ఏప్రిల్ 14:

కరీంనగర్ జిల్లాలోని కొండాపూర్ గ్రామానికి ప్రక్కన ఉన్న అడవుల్లో నిన్న ఉదయం పోలీసులతో జరిగిన ఎదురు కాల్పుల్లో దంబ్రపుల్లారెడ్డి వర్గానికి చెందిన ఐదుగురు తీవ్రవాదులు చనిపోయారు.

ఈ తీవ్రవాదులు తలదాచుకున్న స్థలం అచూకీ తెలిసిన పోలీసులు అర్ధరాత్రి దాటిన తర్వాత వెళ్ళి దాడిచేశారు. ఈలోగా వాళ్ళు బాంబులు విసురుతూ కాల్పులు జరిపారు.

ఇదుపక్కలు కాల్పులు జరిపాయి. తెల్లవారితర్వాత తమకు ఐదు శవాలు దొరికినట్లు పోలీసులు చెప్పారు కాల్పులు జరిపిన ప్రదేశంనుండి పోలీసులు తుపాకులు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

పంచాయతీరాజ్ చాంబర్‌కి కొత్త సభ్యుడు ఖరారు

హైదరాబాదు, ఏప్రిల్ 14:

వరకాల శేషావతారం పంచాయతి స్టేట్ చాంబరికు మిరియాలగూడా నుండి శ్రీ మహ్మద్ జానీని కార్యవర్గ సభ్యుడుగా ప్రభుత్వం నియమించింది. లోగడ ఈ స్థానంలో మాజీ ఎం.ఎల్.ఎ మహ్మద్ ఇస్మాయిల్ ఉండేవారు.

ఎస్.టి.సి. ప్రగతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:

ప్రభుత్వ వాణిజ్య సంస్థ (ఎస్.టి.సి.) విక్రయాల లావాదేవీలు మునుపెన్నడూ లేనంత ఎక్కువ స్థాయికి పెరిగాయి. 1983.84 లో దు. 2215 కోట్లు మేరకు జరిగిన వ్యాపారం 1984.85 లో దు. 2798 కోట్లకు పెరిగిందని సంస్థ అధ్యక్షుడు శ్రీ పి.సి. లూథర్ విలేకరులకు చెప్పారు. అయితే ఎగుమతుల విక్రయం 15 శాతం పడిపోయిందని ఆయన తెలిపారు.

చెన్నై, ఏప్రిల్ 14:

వచ్చే కొద్దిరోజులలో ఇరాన్ ఇరాక్ పై కొత్తరకం మిసైళ్ళని ప్రయోగించవచ్చునని సీనియర్ రాజకీయ పక్ష నేత ఒకరు తెల్పారు.

ఉస్మానియా విద్యార్థుల అలంపురక్షేత్ర శిబిర నిర్వహణ

హైదరాబాదు, ఏప్రిల్ 14:

మహబూబ్‌నగర్ జిల్లా అలంపుర్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం. ఎ. సైనల్ అర్కియాలజి విద్యార్థులు 4రోజుల పాటు శిక్షణ పొందారు. అలంపురం చరిత్ర బాదామి చాళుక్య, దేవాలయ శిల్పం, సంస్కృతి మొదలయిన వాటిని ప్రొఫెసర్ ఎం. రాధాకృష్ణశర్మ విద్యార్థులకు బోధించారు. అలంపురం నవబ్రహ్మేశ్వర దేవాలయం 7 వ శతాబ్దం నుండి 16 వ శతాబ్దంవరకు నూటికిపైగా శాసనాలున్నాయి. శాసనాల ఒక్కొక్కటి విద్యార్థులు తీశారు, ఒక ప్రదర్శనను ఏర్పాటుచేయాలని యూనివర్శిటీ అర్కియాలజీశాఖ తలపెట్టింది.

ఈ శిబిర నిర్వహణ ప్రాచీనేతిహాస సంస్కృతి పురావస్తుశాఖ ప్రొఫెసర్ ఎం. రాధాకృష్ణశర్మ, డా. ఎస్. రాజేశ్వరి పర్యవేక్షణలో జరిగింది. అలంపురి క్షేత్ర నివాసులు ప్రముఖ శాసనలిపి విమర్శకులు గడియారం రామకృష్ణశర్మ శిబిర నిర్వహణలో బాలా తోడ్పడ్డారు.

కొట్సీన్‌పై చైనీస్ సినిమా త్వరలో భారత్‌లో విడుదల

పానాజి, ఏప్రిల్ 14

స్వర్గీయ డాక్టర్ ద్వారకానాథ్ కొట్నీస్‌పై చైనాభాషలో తీయబడిన హిందీ సినిమా కథాచిత్రం త్వరలో భారతదేశంలో విడుదల చేయబడుతుంది.

డాక్టర్ కొట్నీస్ భార్య శ్రీమతి సుహో లింగ్‌లాన్ ఈ విషయాన్ని తెలియజేశారు. తన భర్త తరపు బంధువులను చూడటానికి అమె ఇక్కడికి వచ్చారు.

ఈ సినిమా హిందీ, తదితర భారతీయ భాషలలోకి డబ్ చేయబడుతుంది.

తీవ్రవాదుల కాల్పులు: ఒకని మృతి

అమృతసర్, ఏప్రిల్ 14

కటునంగల్ ప్రాంతంలోని మాతేవాల్ గ్రామంలో కొందరు కాల్పులు జరపగా ఒకవ్యక్తి మరణించాడు. మరో అరుగురు గాయపడ్డారని పోలీసులు తెల్పారు. కాల్పులు జరిపిన వారు తీవ్రవాదులని భావించబడుతున్నది.

రష్యాతో వ్యాపారాభివృద్ధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:

1984 సంవత్సరానికి నిర్ణయించిన వ్యాపార లక్ష్యాలను భారత రష్యాలు 99 శాతం నెరవేర్చడంవల్ల భారత వాణిజ్య మంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు. రష్యా విదేశ వాణిజ్య వ్యవహారాల ఉప మంత్రి శ్రీ ఐ. టి. గ్రిషిన్‌తో శ్రీ సింగ్ విన్న సమావేశమయ్యారు.

సినిమా కబుర్లు

ఓంగారు

బిజీ నిర్మాత

● అమర్యాద పరి... ఒక ఆంధ్రప్రదేశ్ హీరో డి. రామానాయుడుగారికి కబురు చేశాడు... మీరు లొగడ అడిగినప్పుడు బిజీగా వున్నాను! ఇప్పుడు రెడ్! మీకు ఎప్పుడో రోజుదాకావాలి...ఎమిటీ... అటు...అప్పటికి-హిందీలో రెండు... తమిళంలో ఒకటి... తెలుగులో రెండు చిత్రాలు తీస్తున్నాడు నాయుడు! — అయ్యో...ఇప్పుడు అనుకున్న సినిమాలన్నీ పూర్తికావాలంటే... మార్చి 86 వరకూ నా బిజీగా వుంటాను! ఎలా... ఆ... అతిగాడు అయన! రోజుకి 20 గంటలు బిజీగా వుండే నిర్మాత డి. రామానాయుడు— పైగా 'బిజీ'గా వుండే దర్శకుల జోలికి వెళ్ళకుండా ... కారా చండీ ఖర్చాల్యాలుగా ... కొత్తవారికి అవకాశం ఇస్తున్నాడు. తెలుగులో సంఘర్షణ కథానాయకుడు రెండుహిట్ చిత్రాలు తీసిన ముదుకని హిందీ దర్శకుడిగా పరిచయం చేస్తున్నాడు. అలాగే...సురేష్‌లో గోపాల్ అనే మరో యువదర్శకుడికి అవకాశంఇస్తున్నాడు. ఎంత బిజీగా వున్నా ... మంచి కథ దొరికితే మాత్రం వదిలిపెట్టరట! మీ దగ్గర ఎవయినా మంచికథ వుంటే చెప్పండి! కాకపోతే అయన ఉదయం హైదరాబాద్‌లో — సాయంత్రం మద్రాసులో రాత్రికి బొంబాయిలో వుంటున్నాడు!

వేలంవెర్రి!!

● త్రీడీ యుగం ... అంటా ప్ర... మయం అన్నాడు — కానీ ... సినిమాలు తీసేవాళ్ళే తప్ప ... విడుదల చేసేవాళ్ళు కరువయ్యారట! త్రీడీ లో ఇంత సంబరం రావడానికి 'బట్టి కేసు' విపరీతంగా ప్రచారం చేయటం... ఆంధ్రప్రదేశ్ కోటి లక్షలకు మనవారుగా అమ్ముడు కావడం కారణం! అయితే ... తెలుగు సినిమా ఎక్కువ మొత్తానికి కొన్న బిల్లు వారందరికీ బోలెడంత సన్మానం చేస్తుంది! సంగతి అతి రహస్యం! ఎమయినా త్రీడీ సినిమాలు తిరిగి డిమాండ్ రావాలంటే— క్రాంతికుమార్ — వారి 3 డి హిట్ కావాలి! అవుతుందో రూడి వాళ్ళకు అందుతున్నాయి!!

అందమైన కాబినెట్‌లో బిగించబడివున్న మ్యాజిక్ లైట్, ట్విన్ టైమర్ కండెన్సర్, ఆటోస్టాప్, నాలుగు స్పీకర్లు, ఇయర్ ఫోన్ సాకెట్ వగైరాలు గల ఎక్స్‌పోర్టు క్వాలిటీ సోనీ-టు-ఇన్-వన్ మా టైగర్ లింక్ స్పీకర్లు క్రింద రూ. 1[illegible] లకు ప్రతి గ్రామానికి, పట్టణానికి పంపబడునట్లు మొదటి 101 ఎంట్రీలకు జపాన్ మోడల్ రేడియో ఉచితంగా బహుమతిగా ఇవ్వబడుతుంది.

EAGLE TRADERS (A.P.)
Darya Ganj, Post Box No. 7028, New Delhi-2

DUNLOP